మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

విలేకరులు కావలెను
Ph:9440032006

రాజన్న సిరిసిల్ల | సోమవారం | 23.03.2026 | సంపుటి : 01 | సంచిక : 76 | పేజీలు : 08 | వెల : 2/-
RAJANNA SIRICILLA | MONDAY | 23.03.2026 | Volume : 01 | Issue : 76 | Pages : 08 | Cost : 2/-

## తొలివిడత రైతుభరోసా రూ.3446.94 కోట్లు

- నేడు రైతు ఖాతాల్లో జమ
- మొదట విడతలో ఎకరా వరకు అందరికీ వర్తింపు
- 68.90 లక్షల మంది రైతులకు లబ్ధి
- ఏప్రిల్ రెండో వారంలో రెండో విడత రూ.2,650 కోట్లు




## కాంగ్రెస్‌లో కొనసాగే పరిస్థితి లేదు

25న పార్టీ సభ్యత్వానికి రాజీనామా : మాజీ మంత్రి జీవన్‌రెడ్డి




## నేడు అసెంబ్లీలో వీవీపీ బిల్లు

- బేవరేజెస్ కార్పొరేషన్ వార్షిక నివేదిక
ప్రతిపాదన
అపాయింట్‌మెంట్లు, సిబ్బంది హేతుబద్ధీకరణ బిల్లు




## కేంద్రమంత్రులతో మోడీ కీలక భేటీ

పశ్చిమాసియా ఉద్రిక్తతల నడుమ సమావేశం
పెట్రోలియం, విద్యుత్, ఎరువులపై చర్చ
సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం
హాజరైన రాజ్‌నాథ్, అమిత్ షా, నడ్డా, పలువురు మంత్రులు



**న్యూఢిల్లీ మార్చి 22:** పశ్చిమాసియా యుద్ధం తీవ్రతతో దేశంలో నెలకొన్న గ్యాస్ సంక్షోభం, ముడి చమురు కొరత వంటి అంశాలపై ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. యుద్ధం కారణంగా మిగతా2లో...

# మళ్ళీ మాదే అధికారం

● సిద్దిపేటలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే మంత్రి పదవి ● రూ.3500 కోట్ల రైతు భరోసా విడుదల ● ఎగుమతులు చేసే స్థాయికి రైతులు ఎదగాలి ● వ్యవసాయమూ తెలుసు.. చీడపీడలకు ఏ మందు వేయాలో తెలుసు ● అన్ని నియోజకవర్గాల్లో సమానంగా అభివృద్ధి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ● నర్మెట్టలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం, రైతు ఉత్సవాల సభ ● వంట నూనె రిఫైనరీ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన





**సిద్దిపేట,మార్చి 22:** రైతులు ఒకే విధంగా పంటలు వేయకుండా పంటల మార్పిడి చేసుకోవాలి.. దానివల్ల పంటలు పుష్కలంగా పండి ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటారు. వాణిజ్య పంటల సాగువైపు మళ్లాలి. రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్నాం.. రాష్ట్రంలోని 73 లక్షల మంది రైతులకు ఈ పెట్టుబడి సాయం అందనుంది. రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో నర్మెట్ట గ్రామంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్‌పామ్ పరిశ్రమను ఆదివారం మంత్రులతో కలిసి ప్రారంభించారు. అక్కడే నిర్మించతలపెట్టిన వంటనూనె రిఫైనరీ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు ఉత్సవాల బహిరంగ సభలో రైతు భరోసా నిధులను సీఎం విడుదల చేశారు. ఇవాళ బ్యాంకులకు సెలవు దినం కావడంతో రైతుల ఖాతాల్లో రేపు డబ్బులు జమ కానున్నాయి. తొలి విడతగా ఎకరంలోపు ఉన్న రైతులకు రూ.3,600 కోట్లు ఖాతాల్లో జమకానున్నాయని, ఆ తర్వాత రెండో విడతలో రూ.2,650 కోట్లు, మిగతా2లో...

## ఖమ్మం, ప్రజల జీవితాలను మెరుగుపరిచే.. పీపుల్స్ బడ్జెట్..!

● నేటి నుండి రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతు భరోసా నిధులు ● రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ జీవిత బీమా పథకం అమలు
● రాష్ట్ర జీడీపీని పెంపొందించేలా బడ్జెట్ ప్రవేశపెట్టాం : ఉపముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి మల్లు భట్టివిక్రమార్క




## హైదరాబాద్‌ను మించి.. అమరావతి!

- అన్ని విధాలా రాజధాని అభివృద్ధి
- నాలెడ్జ్ ఎకానమీని ఊహించే ఐటీకి ప్రోత్సాహం
- తిరుమల దర్శనాలలో ఏఐ టెక్నాలజీ వినియోగం
- కల్తీ నెయ్యికి ఆస్కారం లేకుండా ప్రయోగశాలలు
- భవిష్యత్తులో ఏఐ, స్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకం
- రాష్ట్రాభివృద్ధికే స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్
- ప్రతి ఒక్కరూ 'గివ్ బ్యాక్ టు సొసైటీ'ని ఆచరించాలి
- ఐఎస్‌బీ లెర్నింగ్ సమ్మిట్-2026లో చంద్రబాబు



**హైదరాబాద్, మార్చి 22:** ఏపీ రాజధాని అమరావతిని హైదరాబాద్‌ను మించి అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని నిర్మాణం కోసం భూ సమీకరణ చేశామన్నారు. రాజధానిని అద్భుత నగరంగా తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు. వైసీపీ హయంలో నాటి పాలకులు అమరావతిని శ్మశానం అంటూ గేలి చేశారని, తర్వాత దాన్ని విధ్వంసం చేశారని మండిపడ్డారు. 2024లో తమ ప్రభుత్వం వచ్చాక రాజధానిని పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. అమరావతిని స్మార్ట్, బ్లూ-గ్రీన్ రాజధానిగా అభివృద్ధి చేయడంతో పాటు హైదరాబాద్‌ను మించి ఎదిగేలా లక్ష్యం నిర్దేశించు కున్నామని తెలిపారు. అమరావతిలో త్వరలో క్వాంటం కంప్యూ టింగ్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, భవిష్యత్‌లో క్వాం టం పరికరాల తయారీకి కూడా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో జరిగిన సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సాంకేతికత, ఆర్థిక సంస్కరణలు, భవిష్యత్ ప్రణాళికలపై ప్రసంగించారు. ఆయన ఏమన్నారంటే.. మిగతా2లో...

## రైతుబంధు పాలన పోయి.. రాబందుల పాలన వచ్చే...

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, మార్చి 22:** రైతుబంధు పాలన పోయి రాబందుల పాలన వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఎక్స్ ద్వారా స్పందించారు. పండించిన పంటను కాంగ్రెస్ సర్కారు కొనకపోవడంతో నానాకష్టాలు పడుతున్న రైతన్నల గోడు తెలుసుకునేందుకు నవంబర్ 18న తాను స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్‌కు వెళ్లానని గుర్తు చేశారు. అంతకు ముందురోజే ఆదిలాబాద్ జిల్లా ఆర్లీ(బీ)కి గ్రామానికి చెందిన తుడుం గణపతి మీడియాతో కష్టాలు చెప్పుకుంటూ కన్నీటి పర్యంతం అయ్యారని గుర్తు చేశారు.


మిగతా2లో...

## మూసీని శుద్ధి చేయండి... ఇండ్లు కూల్చొద్దు

కుల్చాల్సి వస్తే ముందుగా పేదలకు పునరావాసం కల్పించాలి
మూసీ పునరుజ్జీవంపై చర్చలో బీజేపీ అధ్యక్షులు రాంచందర్‌రావు



**హైదరాబాద్, మార్చి 22:** మూసీ ప్రక్షాళనలో భాగంగా శుద్ధి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు చెప్పారు. ఈ క్రమంలో పేదల ఇండ్లను కూల్చకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ కూల్చాల్సి వస్తే ముందుగా పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో 'మూసీ నది పునరుజ్జీవనం-వాస్తవాలు' మిగతా2లో...



## శత్రువుల నౌకలు తప్ప అన్నింటినీ అనుమతిస్తాం..

- హోర్ముజ్ సంధిపై ఇరాన్ ప్రకటన

**ఇరాన్ , మార్చి 22:** హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. శత్రువుల నౌకలు మినహా మిగిలిన దేశాల నౌకలు అన్నింటినీ హోర్ముజ్ జలసంధి నుంచి అనుమతిస్తామని ప్రకటించింది. 48 గంటల్లోగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవాలని, మిగతా2లో...

# మళ్ళీ మాదే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

చివరి విడత గా రూ.2,760 కోట్లు విడుదల చేయనున్నామని తెలిపారు. మొత్తం 45 రోజుల్లో రైతు భరోసా కింద 9వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతోపాటు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. గతంలో కేసీఆర్ హయాంలో రైతుల కోసం ప్రతినెలా రూ.2533 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం 28 నెలల్లో ప్రతి నెలా రూ.5500 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు చేస్తోందని చెప్పారు. తుఫాన్‌కి కామారెడ్డి ప్రాంతాల్లోని పొలాల్లో ఇసుక మేటలు వేశాయని, పంట నష్టం జరిగితే ఎకరానికి రూ.10 వేల పరిహారం ఇచ్చామని అన్నారు. ఈ 28 నెలల్లో రైతుల కోసం లక్షా 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు. **రైతులు వాణిజ్య పంటల వైపు వెళ్లాలి..** ఒకప్పుడు క్వింటాల్ పసుపు అమ్మితే తులం బంగారం వచ్చేది, కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయని సీఎం అన్నారు. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాలని సూచించారు. రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని, రంగారెడ్డి జిల్లా చుట్టూ ఒకప్పుడు పాడి పరిశ్రమ, పండ్ల తోటలు ఉండేవని, ఇప్పుడు రియల్ ఎస్టేట్‌తో అవన్నీ కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట మార్పిడి కోసం రైతులు పూనుకోవాలని, మిల్లెట్స్, ఆకు కూరలు లాంటి పంటలు పండించాలని సూచించారు. **ప్రయివేటు మోజు వద్దు** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్ద రైతు.. వ్యవసాయం గురించి ఆయనకు తెలిసినంతగా ఎవరికీ తెలియకపోవచ్చని, ఆయన వ్యవసాయశాఖ మంత్రిగా ఉండటం మన అదృష్టమని ముఖ్యమంత్రి అన్నారు. పంట మార్పిడి కోసం కృషి చేయాలని బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ప్రధానిని కలుస్తామన్నారు. మహిళల కోసం సోదరుడిగా నిలబడుతానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో అత్యుత్తమ శిక్షణ పొందిన టీచర్లు లక్ష మందికిపైగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రక్షాళన చేసే బాధ్యత తీసుకున్నామని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ప్రారంభిస్తున్నామని చెప్పారు.నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రారంభించడమే కాకుండా విద్యార్థులకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ప్రయివేట్ మోజులో పడొద్దు.. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఇంజినీరింగ్ పూర్తి చేస్తే ఉద్యోగం వస్తుందన్న గ్యారెంటీ లేదు కానీ ఏటీసీ (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు)లో చదువుకుంటే ఉద్యోగం కల్పించే బాధ్యత తనది అని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఏటీసీల్లో చదివే విద్యార్థులకు ప్రతినెలా రూ.2వేల చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తామని తెలిపారు. **సిద్దిపేటలో అవకాశం ఇవ్వాలి** 2029లోనూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి రాబోతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ గెలవాలని, ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యేను మంత్రిని చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటను 1984 నుంచి ఒకే కుటుంబం పాలిస్తోందని ఒక్కసారి ఇతరులకు కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రాజెక్టుల విషయంలో బీఆర్‌ఎస్‌లా తాము వ్యవహరించడం లేదని, నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు నిర్వాసితులను ఒప్పించాకే పనులు ప్రారంభించామని తెలిపారు."మూసీలో మీ మొసలి కన్నీరు ప్రజలు అర్థం చేసుకోవడం లేదనుకుంటున్నారా? అభివృద్ధి జరగకుండా అడ్డం పడుకుంటామంటే ఊరుకుంటామా? ముఖ్యమంత్రినై సిద్దిపేటకు రాలేదా? 2029లో మళ్లీ గెలిచి సిద్దిపేటకు వస్తామ"ని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో రాజకీయంగా తనకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. కానీ వారి నియోజకవర్గాల్లోనూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ నిజాయితీ నిరూపించుకుంటున్నామని చెప్పారు. నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పనులు తాను ముఖ్యమంత్రి అయ్యాకే ప్రారంభమయ్యాయని చెప్పారు. నిధుల విషయంలో తానేమీ వివక్ష చూపడం లేదని స్పష్టం చేశారు.కావాలంటే.. 2014 నుంచి 2023 వరకు కొడంగల్‌కు ఎన్ని నిధులు ఇచ్చారు? తామొచ్చాక ఈ ప్రాంతానికి ఎన్ని నిధులు ఇచ్చామో లెక్కలు తీద్దామని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. పేదల కోసం పని చేస్తాం తప్ప రాజకీయ నాయకుల కోసం తాము పని చేయబోమని చెప్పారు. తనకు వ్యవసాయం తెలుసని, చీడపురుగులకు ఏ మందు వేయాలో బాగా తెలుసునని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి, దామోదర రాజనర్సింహ, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు.

# హైదరాబాద్‌ను మించి.. అమరావతి!

(మొదటి పేజీ తరువాయి)

సంస్కరణలు అందిపుచ్చుకుని1991లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను అందిపుచ్చుకున్నాం. అదేదిశగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను వ్యవసాయ ఆధారిత రాష్ట్రం నుంచి పారిశ్రామిక, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అడుగులు వేశాం. ఐటీకి సూచికగా సైబర్ టవర్స్‌ను నిర్మించాం. 'నాలెడ్జ్ ఎకానమీ' భవిష్యత్తుని ముందుగానే అంచనా వేసి ఐటీ రంగాన్ని ప్రోత్సహించాం. దీంతో బెంగుళూరు, చెన్నైలాంటి నగరాలను వదలి అంతర్జాతీయ సంస్థలు ముఖ్యంగా మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో అడుగుపెట్టాయి. అప్పట్లో నేను సెల్‌ఫోన్ గురించి మాట్లాడితే పంపుసెట్ల గురించి మాట్లాడాలని విమర్శించారు. జీనోమ్ వ్యాలీ ఏర్పాటు, ఐఎ?సబీ స్థాపన, ఫార్మా రంగంలో రెండు తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో నిలవడం కూడా అప్పటి నిర్ణయాల ఫలితమే. కరోనా సమయంలో హైదరాబాద్ నుంచి ప్రపంచానికి వ్యాక్సిన్ సరఫరా జరగడం ఈ ఎకోసిస్టం విజయానికి నిదర్శనం. **వైసీపీ హయాంలో..** వైసీపీ హయాంలో ఏపీ బ్రాండ్ పూర్తిగా తుడిచి పెట్టుకుపోయింది. 2024లో తిరిగి అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రమంతా సర్వనాశనం అయింది. విభజన సమయం కంటే దారుణంగా రాష్ట్ర పరిస్థితి తయారైంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనపై వేగంగా నిర్ణయాలు తీసుకున్నాం. ప్రస్తుతం పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ ముందంజలో ఉంది. ఇప్పటి వరకు దాదాపు రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చాం. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి అత్యంత కీలకం. గోదావరిలో భారీ వరదలు వచ్చినా తట్టుకునేలా దీన్ని నిర్మిస్తున్నాం. 2019 నాటికి 72 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేశాం. తర్వాత కాలంలో వైసీపీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతింది. ఇప్పుడు మళ్లీ రూ.1000 కోట్ల వ్యయంతో పనులు చేపట్టాల్సి వస్తోంది. త్వరలో ఈ ప్రాజెక్టును పూర్తిచేసి ఇతర రాష్ట్రాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తాం. అలాగే రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేస్తూ, విశాఖలో గూగుల్, రిలయన్స్ సహా డేటా సెంటర్లు ఏర్పాటు చేయనున్నాం. **గ్రీన్ ఎనర్జీలో ఏపీ నెంబర్ 1** భవిష్యత్ సాంకేతికతలో కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటం, డ్రోన్స్, స్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకం. వీటికి అనుగుణంగా డ్రోన్ సిటీలు, స్పేస్, ఎలక్ట్రానిక్స్ హబ్‌లను అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి పునరుత్పాదక ఇంధనాలు విద్యు త్ రంగాన్ని ప్రభావితం చేస్తాయి. తక్కువ ఖర్చుతో విద్యుత్ అందించడమే లక్ష్యం. ప్రస్తుత పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ఇంధన కొరతలు, ముఖ్యంగా ఎల్పీజీ కొరత నేపథ్యంలో పీఎన్జీ ప్రాధాన్యం పెరిగింది. దక్షిణ భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ఏపీ అగ్రస్థానంలో నిలుస్తుంది. **తిరుమలలో ఏఐ సాంకేతికత** తిరుమలలో ఏఐ సాంతికేతికతను వినియోగించి దర్శనాల సామర్థ్యాన్ని 15--20 శాతం పెంచనున్నాం. ప్రసాదాల తయారీలో వినియోగించే పదార్థాలను ఆధునిక ప్రయోగశాలల ద్వారా నిరంతరం పరీక్షిస్తున్నాం. గతంలో ఉన్నట్లుగా కల్తీ నెయ్యి సమస్యలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నాం. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేలా 'డిజిటల్ హెల్త్ రికార్డులు' రూపొందిస్తున్నాం. భవిష్యత్తులో ఏఐ డాక్టర్ సవలు అందుబాటులోకి తీసుకురానున్నాం. రైతులకు ఏఐ ఆధారిత సేవలు అందించి వ్యవసాయాన్ని ఆధునికీకరించనున్నాం. ఉద్యాన, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఎగుమతులను పెంచాలని యువ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నాం. రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు.. 15 శాతం స్థిర వృద్ధి రేటు సాధించేలా చర్యలు తీసుకుంటున్నాం. భవిష్యత్తులో జనాభా అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని 'పాపులేషన్ మేనేజ్‌మెంట్'పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. **పీపీపీతోనే అభివృద్ధి** పీపీపీ మోడల్ ద్వారా మౌలిక వసతుల అభివృద్ధి సాధ్యమైందని సీఎం చంద్రబాబు తెలిపారు. "పీపీపీ విధానంలో చేపట్టిన జేగురుపాడు విద్యుత్ ప్రాజెక్టు వంటివి విజయవంతమయ్యాయి. గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రహదారులు, ఎయిర్‌పోర్టులు వంటివి దేశ అభివృద్ధికి దోహదపడ్డాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం అరకు కాఫీని ప్రపంచ మార్కెట్లో ప్రమోట్ చేయడానికి 'నాంది' ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశాం. ప్రస్తుతం దీనిని గ్లోబల్ స్థాయిలో ప్రోత్సహించేందుకు ఆనంద్ మహీంద్ర లాంటి ప్రముఖులు ముందుకు వస్తున్నారు. పేదల ఆర్థిక, సామాజిక పురోగతికి పీ4 కార్యక్రమం కీలకం. 'గివ్ బ్యాక్ టు సొసైటీ' భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలి." అని సీఎం పిలుపునిచ్చారు.

# ఖమ్మం, ప్రజల జీవితాలను మెరుగుపరిచే.. పీపుల్స్ బడ్జెట్..!

**ఖమ్మం,మార్చి 22:** రాష్ట్ర ప్రజల జీవనస్థితిగతులను మెరుగుపరిచే పీపుల్స్ బడ్జెట్ ను ప్రవేశపెట్టామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రి ఆర్థిక ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా బడ్జెట్ను రూపొందించినట్లు చెప్పారు. బడ్జెట్ కేటాయింపులు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలో పుట్టడం తమ అదృష్టం అన్న భరోసాను ప్రభుత్వం ప్రజలకు కల్పిస్తుందన్నారు.ఈ బడ్జెట్ సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదని, ప్రజల జీవనస్థితి గతులు మెరుగుపడేలా ప్రజల చుట్టూ తిరిగే అంకెలుగా ప్రస్తావించారు. కులం, మతం, ప్రాంతం భేదం లేకుండా రాష్ట్రంలో అందరికీ ఇందిరమ్మ జీవిత బీమా పథకం వర్తింప చేస్తామని, రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలకు జీవిత బీమా అందిస్తామని తెలిపారు. మన పిల్లలే రేపటి సంపద, వారి భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా భావించి వారంలో ఆరు రోజులు పౌష్టిక ఆహారం అందిస్తున్నామన్నారు. యుక్త వయసులో సరైన నిర్ణయాలు తీసుకునేందుకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టినట్లు తెలిపారు.వారం వారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తామని , ఈ సంవత్సరం కూడా నియోజకవర్గానికి 1000 ఇందిరమ్మ ఇండ్లు చొప్పున మంజూరు చేస్తున్నాం అన్నారు. పని లేని వారికి పని కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఉద్యోగస్తుల కుటుంబాలకు నగదు రహిత వైద్య చికిత్స కార్డులు. ప్రభుత్వ ఉద్యోగికి ప్రమాదం జరిగితే 1.02 కోట్ల రూపాయల ప్రమాద బీమా అమలు చేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రంలో 68,89,955 పట్టాదారులకు 3446.94 కోట్లు రైతు భరోసా కింద విడుదల చేశామని, రేపటినుండి 45 రోజుల్లో మూడు విడతల్లో రైతుల అందరి అకౌంట్లో రైతు భరోసా నిధులు జమ అవుతాయని పేర్కొన్నారు.ప్రపంచీకరణకు అనుగుణంగా మన బిడ్డలకు నైపుణ్యం నేర్పేందుకు స్కిల్ యూనివర్సిటీని స్థాపించాం, ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను నెలకొల్పుతున్నాం. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో చదువుకునే విద్యార్థులకు రూ.2000 స్కాలర్షిప్ అందించబోతున్నా మన్నారు. విదేశాల్లో మన బిడ్డలకు ఉపాధి కోసం సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్మెంట్ ప్రవేశపెట్టామన్నారు.ఈ సంవత్సరం కొత్తగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో 14 వేల బెడ్స్ అందుబాటులోకి వస్తాయని భట్టి విక్రమార్క వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి హామ్ మోడల్ ద్వారా రూ .13,500 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. జిడిపిలో దేశంలోనే రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచేందుకు క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని తీసుకువచ్చాం అన్నారు.గిరిజనుల భూములు సాగులోకి తీసుకువచ్చేందుకు 100% సబ్సిడీతో ఇందిరా సౌర గిరి జల వికాసం అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్‌లో కొనసాగే పరిస్థితి లేదు

**జగిత్యాల, మార్చి 22:** కాంగ్రెస్ పార్టీలో తాను ఇకపై కొనసాగే పరిస్థితి లేదని సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగే పరిస్థితులు లేవని, ఈ నెల 25న సభ్యత్వానికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. 20నెలలుగా జగిత్యాలలో జరుగుతున్న పరిణామాలు తనను ఈ నిర్ణయానికి తీసుకొచ్చాయని, మానసిక క్షోభను అనుభవించానని తెలిపారు. నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని తెంచుకోవడం బాధాకరమని, అయినప్పటికీ తన సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో పార్టీ వీడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. శాసన మండలిలో ఒంటరి పోరాటం చేశానని, ప్రస్తుతం అధికారంలో ఉన్నప్పటికీ ప్రజల పక్షాన నిలబడి పోరాడినట్టు గుర్తు చేశారు.పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం వల్ల పరిస్థితులు క్లిష్టంగా మారాయని తెలిపారు. పార్టీ కార్యకర్తల హక్కులను కాలరాస్తున్నారని, గౌరవం లేని చోట కొనసాగడం సాధ్యం కాదని తేల్చి చెప్పారు. ఈ నెల 25న బండారి గార్డెన్‌లో అభిమానులు, శ్రేయోభిలాషులతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. తనకు జరిగిన అన్యాయంలో ఎమ్మెల్యే పాత్ర కూడా ఉందని ఆరోపించారు. ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణంలో జాప్యం వల్ల ఉత్తర తెలంగాణకు కరువు ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న ఈ ప్రాజెక్టును విస్మరించడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో తన స్వేచ్ఛకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటున్నానని, ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. జగిత్యాలతో తన అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని తెలిపారు.

# కేంద్రమంత్రులతో మోడీ కీలక భేటీ

(మొదటి పేజీ తరువాయి)

భారత్‌లో గ్యాస్ నిల్వలు, విద్యుత్, ఎరువులు సరిపోను ఉన్నాయా? లేదా? అనే అంశంపై కేంద్ర మంత్రులతో ఆదివారం ప్రధాని ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అత్యవసరాలైన గ్యాస్, విద్యుత్, ఎరువుల పంపిణీలో అంతరాయం లేకుండా చూడాలని మోడీ సూచించారు.మూడు వారాలకు పైగా జరుగుతున్న పశ్చిమాసియా యుద్ధం ప్రభావంతో భారత్ ఇంధన కొరత, గ్యాస్ సరఫరాపై అనిశ్చితి నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. దేశ ప్రజల్లోని భయాలను తొలగించాలనే ఉద్దేశంతో ప్రధానంగా ఇంధన భద్రత, సరిపోను నిల్వలు ఉండేలా చూసుకోవడం, ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను గమనించడం వంటి వాటిపై దృష్టి సారించారు.

# మూసీని శుద్ధి చేయండి...ఇండ్లు కూల్చొద్దు

(మొదటి పేజీ తరువాయి)

అనే అంశంపై చర్చాగోష్టి నిర్వహించారు. నది పుట్టుక నుంచి చివరి వరకు సమగ్రంగా శుద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రైతులకు, ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనం అందించాలంటే ఇది తప్పనిసరి అని పేర్కొన్నారు. మూసీ నది అంటే కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాదన్నారు. ఇది వికారాబాద్ జిల్లా నుంచి ప్రారంభమై, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల మీదుగా ప్రవహించి చివరికి కృష్ణా నదిలో కలుస్తోందని తెలిపారు.దాదాపు 240 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ నది పక్కన వేలాది మంది రైతులు పంటలు పండిస్తున్నారని గుర్తు చేశారు. పెరుగుతున్న కాలుష్యం కారణంగా ఈ నది నీటితో పండుతున్న పంటలు కూడా విషపూరితంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇది రైతులు, వినియోగదారుల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు ఉందని తెలిపారు. అందుకే ఈ ప్రాజెక్టును శుద్ధి చేయడం కాకుండా మన భవిష్యత్తుకు పెట్టుబడి అని తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు మొదట రూ.5,000 కోట్లు అని చెప్పారనీ, కొన్ని రోజుల్లోనే రూ.7,000 కోట్లకు పెంచారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ ప్రాజెక్టుల వ్యయంపై స్పష్టత లేదని విమర్శించారు. 12 మీటర్ల నుంచి 50 మీటర్ల వరకు బఫర్ జోన్ పెంచాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందన్నారు.

# శతృవుల నౌకలు తప్ప అన్నింటినీ అనుమతిస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

లేకుంటే ఇరాన్‌లోని పవర్‌ప్లాంట్లపై దాడి చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన కొన్ని గంటల్లోపే ఇరాన్ ఈ ప్రకటన చేసింది.ఐక్యరాజ్యసమితి ప్రతినిధితో ఇరాన్ ఈ విషయాన్ని వెల్లడించింది. దీంతో ఇంతకాలం హోర్ముజ్ జలసంధి విషయంలో అనుసరించిన వైఖరిలో ఇరాన్ కాస్త మెత్తబడ్డట్లు కనిపిస్తోంది. ఈ ప్రకటన ప్రకారం ఇరాన్ శతృదేశాలతో సంబంధం లేని నౌకల్ని ఇకపై హోర్ముజ్ నుంచి అనుమతిస్తారు. దీనికోసం భద్రత, రక్షణ కోసం ఇరాన్ సహకారం పొందాల్సి ఉంటుందని ఇంటర్నేషనల్ మ్యారిటైమ్ ఆర్గనైజేషన్‌లో ఇరాన్ ప్రతినిధి అలీ మౌసావి తెలిపారు. అవసరమైతే ఈ విషయంలో నౌకల రక్షణ కోసం ఐక్యరాజ్యసమితితో కలిసి పని చేస్తామని వెల్లడించారు. గల్ఫ్ తీరంలో నౌకాయన సిబ్బంది రక్షణ కోసం సహకరిస్తామని, దీనంతటికీ ఇరాన్ మీద శతృదేశాలు దాడులు చేయడమే కారణమని అన్నారు.దౌత్యమార్గం తమ మొదటి ప్రాధాన్యమని, అయితే, ఉద్రిక్తతలు తగ్గాలంటే పరస్పర విశ్వాసం, నమ్మకం అవసరమని ఆయన అలీ మౌసావి వ్యాఖ్యానించారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా దాడులు చేసిన తర్వాత నుంచి హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. ఒక్క చుక్క ఆయిల్ కూడా ఈ మార్గంలో అమెరికా, ఇజ్రాయెల్‌లకు వెళ్లనిచ్చేది లేదని తెలిపింది.

# రైతుబంధు పాలన పోయి.. రాబందుల పాలన వచ్చే...

(మొదటి పేజీ తరువాయి)

నాలుగు రోజులుగా మార్కెట్ యార్డులో ఉంటున్నా ఆయన సోయాబీన్ పంటను కొనడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు ఇట్లాగే పంటను కొనకుండా వేధిస్తే, ఆయనకు మరణం తప్ప మరోమార్గం లేదని రోదించారని వివరించారు.రుణమాఫీ కాక, రైతుభరోసా రాక, అప్పుల బాధ తీవ్రమై మూడు రోజుల క్రితం గణపతి ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదనీ, ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యనే అని తెలిపారు.

# తొలివిడత రైతుభరోసా రూ.3446.94 కోట్లు

**హైదరాబాద్, మార్చి 22:** రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పథకంలో భాగంగా తొలి విడతలో రాష్ట్ర ప్రభుత్వం రూ.3,446.94 కోట్లను విడుదల చేసింది. ఆదివారం సెలవు దినం కావడంతో సోమవారం రైతుల ఖాతాల్లో ఆ డబ్బులు జమ కానున్నాయి. అయితే, తొలి విడతలో భూమి ఉన్న ప్రతి రైతుకూ ఒక ఎకరా వరకు(మొత్తం 57,44,907.19 ఎకరాలు) మాత్రమే ఇది వర్తించనున్నది. దీంతో 68,89,955 మంది రైతులకు లబ్దిచేకూరనున్నది.ఏప్రిల్ రెండో వారంలో రూ.2,650 కోట్లు, మూడో విడతలో రూ.2,760 కోట్లను విడుదల చేయనున్నది. రెండో విడత పూర్తయ్యే సరికి 70 నుంచి 80 శాతం రైతులకు రైతు భరోసా పూర్తికానున్నది. అత్యధికంగా నల్లగొండ జిల్లాలోని 5,22,313 మంది రైతులకు 268.57 కోట్ల రూపాయల లబ్ది చేకూరనున్నది. అత్యల్పంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 24,935 మంది రైతులకు 10.43 కోట్లు విడుదల కానున్నాయి.

# నేడు అసెంబ్లీలో వీవీపీ బిల్లు



**హైదరాబాద్, మార్చి 22:** రెండు రోజుల విరామానంతరం రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం తిరిగి ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు ఆరంభమయ్యే సభలో స్పీకర్ తొలుత ప్రశ్నోత్తరాలను చేపట్టనున్నారు. అత్యంత కీలకమైన తెలంగాణ వైద్య విధాన పరిషత్ (వీవీపీ) బిల్లు సభ ముందుకు రానుంది. ప్రశ్నోత్తరాల్లో పురపాలక, పట్టణాభివృద్ధి, రవాణా, రోడ్లు, భవనాలు, ఎస్సీల అభివృద్ధి, మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమం, విద్య, పరిశ్రమలు, వాణిజ్యం, హోం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు చెందిన వివిధ అంశాలపై సభ్యులు ప్రశ్నలు వేయనున్నారు.అనంతరం రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు చెందిన వార్షిక నివేదిక (2018-19)ను మంత్రి జూపల్లి కృష్ణారావు సభలో ప్రవేశపెట్టనున్నారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను సెకండరీ హెల్త్‌కేర్ సర్వీసెస్‌గా మార్చిన నేపథ్యంలో సంబంధిత బిల్లును వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెడతారు. ప్రభుత్వ ఉద్యోగుల అపాయింట్‌మెం ట్లు, సిబ్బంది హేతుబద్దీకరణ బిల్లును ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెడతారు. ఆ తర్వాత 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై చర్చను స్పీకర్ ప్రారంభిస్తారు.

# మల్లాపూర్‌లో ఘనంగా జల మహోత్సవం

## ● నీటి సంరక్షణపై ప్రజల్లో చైతన్యం





**తంగళ్లపెల్లి /ప్రజావాణి :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం మల్లాపూర్ గ్రామంలో జల మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవం కోసం మల్లాపూర్ గ్రామాన్ని ఎంపిక చేయడం పట్ల గ్రామ సర్పంచ్ విన్నమనేని లావణ్య, ఉప సర్పంచ్ తాటిపల్లి దివ్యతో పాటు పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. నీటి సంరక్షణ, వనరుల పరిరక్షణ వంటి కీలక అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష్యంగా జల మహోత్సవాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది. మల్లాపూర్ గ్రామం ఎంపిక కావడం గర్వకారణమని గ్రామస్తులు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నీటి ప్రాముఖ్యతను వివరించారు. మిషన్ భగీరథ ద్వారా అందుతున్న త్రాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని, నీటి వనరులను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితమైన నీటిని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని వారు స్పష్టం చేశారు. జల మహోత్సవం ద్వారా గ్రామంలో నీటి వినియోగంపై బాధ్యత పెరిగి, పర్యావరణ పరిరక్షణకు బలమైన పునాది పడుతుందని గ్రామ పెద్దలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం మల్లాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలబెట్టే దిశగా కీలక అడుగుగా మారింది.

# షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న మరబోయిన రవి యాదవ్





**శేరిలింగంపల్లి,మార్చి22(మన సమగ్ర ప్రజావాణి):-** మహానేత,స్వాతంత్ర్య సమరయోధుడు షహీద్ భగత్ సింగ్ గారి వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరబోయిన రవి యాదవ్ పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఎం.స్టీఫెన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూదేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ గారి త్యాగం మనందరికీ స్ఫూర్తి. రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయి. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ముందుకు రావాలి,అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు.

# తెదేపా నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు ముత్యాల సిద్ధార్ధ మృతి తీరనిలోటు సిద్ధార్ధ పార్థివ దేహంపై పుష్ప మాల వేసి నివాళులు అర్పించిన.ఎమ్మెల్యే శిరీషాదేవి,









**ప్రజావాణి ప్రతినిధి విఆర్ పురం మండలం మార్చి. 22. :** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం వి ఆర్ పురం మండలం తెలుగుదేశం పార్టీ ప్రముఖులు ముత్యాల సిద్ధార్థ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటాం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు ముత్యాల సిద్ధార్ధ అకాలమరణం పార్టీకి తీరని లోటని రంప చోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. వర రామ చంద్రపురం మాజీ జడ్పీటీసీ సీనియర్ నాయకులు ముత్యాల రామారావు గారి కుమారుడు నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు ముత్యాల సిద్ధార్ధ శనివారం మరణించారు. ఈ సందర్భంగా ఆమె ఆదివారం ఆయన భౌతిక కాయంపై మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ సౌజన్యం లో పుష్పమాల ఉంచి సంతాపం వ్యక్తం చేశారు. వారి కితాబిచ్చారు సభ్యులను ఓదార్చారు. కుటుంబ సభ్యులు, సన్నిహితులు దుఃఖాన్ని చూసిన ఆమె కన్నీరు పెట్టుకున్నారు. సిద్ధార్ధ మృతి కేవలం కుటుంబానికే కాకుండా తెదేపా పార్టీకి చాలా తీరనిలోటన్నారు. సిద్ధార్ధ గతంలో కూడా మండల స్థాయిలో కో ఆర్డినేటర్ గా పనిచేసినట్లు , ఆయన సేవలను పార్టీ పట్ల ఆయనకి ఉన్న నిబద్ధతను గుర్తించి నియోజవర్గ బీసీ విభాగం అధ్యక్షులుగా చేసినట్లు పేర్కొన్నారు. ఇంతలో ఇలా అకాల మరణం కలచివేసినట్లు పేర్కొన్నారు. ఆయన కుటుంబాన్ని పార్టీ పరంగా అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆమె వెంట మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, చింతూరు మండల పార్టీ అధ్యక్షులు జమాల్ ఖాన్, కూనవరం మండల ప్రధాన కార్యదర్శి పొడియం అప్పారావు మండల ఉపాధ్యక్షులు చెలికాని ఉమా మహేశ్వరరావు, మండల కోశాధికారి సోమక సత్యనారాయణ మండల బీసీ సెల్ అధ్యక్షులు ముప్పనబోయిన నాగరాజు .రంజిత్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు , జిల్లా రైతు విభాగం నాయకులు ఇంటి భాస్కరరావు, కో క్లస్టర్ రసూల్, మండల కార్యదర్శి బట్టు భాస్కర రావు, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మడకం చిన్ని, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి రామరాజుకు గోటి తలంబ్రాలు అందజేసిన బాలాజీ దేవాలయం..

● భద్రాచలానికి దుబ్బాక నుండి కదిలిన గోటి తలంబ్రాలు..



**సిద్దిపేట జిల్లా, మార్చి 22, ప్రజావాణి:** భద్రాచల రామయ్య కళ్యానానికి దుబ్బాక బాలాజీ దేవాలయం నుండి కదిలిన గోటి తలంబ్రాలు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు, ఈ సంవత్సరం 3క్వింటాల్ల గోటి తలంబ్రాలు అందించాలన్న సంకల్ప దీక్షతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రామనామ స్మరణ చేయించి గోటి తలంబ్రాలు సిద్ధం చేపిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం నాడు దుబ్బాక వివిధ గ్రామాల నుండి వచ్చిన గోటి తలంబ్రాలకు ప్రత్యేక పూజలు జరిపి బాలాజీ దేవాలయం ప్రతినిధులు రామకోటి రామరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు, మాట్లాడుతూ. భక్తితో ప్రతి భక్తుడు కూడా మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము ఓలిచిన తలంబ్రాలు రామయ్య కళ్యాణనికి చేరడం ఎన్నో జన్మల పుణ్యమో అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అచ్చి లక్షి నర్సింహా ఆచార్య, చైర్మన్ వడ్లకొండ శ్రీధర్, చింత నాగేందర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాముల కల్యాణానికి కోటి గోటి తలంబ్రాలు సమర్పిస్తున్నారు

● ఆరామయ్యసేవలోశ్రీరామదాసు భక్త మండలి









**జమ్మికుంట మార్చి 22 (ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం గ్రామం లో అపర భద్రాదిగా పేరుగాంచిన ఇల్లంతకుంట శ్రీసీతా రామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామదాసు భక్త మండలి చెల్పూర్ వారు ఈనెల 27 3 2026 శ్రీరామనవమి నాడు ఇల్లంతకుంట దేవాలయంలో జరగబోయే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం కొరకుకోటిగోట తలంబ్రాలు సమర్పించారు శ్రీరామదాసు భక్త మండలి చెల్పూర్ జయశంకర్ భూపాలపల్లి వారు అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి సేంద్రియ పద్ధతిలో పలుమార్లు పూజలు జరిపి పండించిన వరి ధాన్యాన్ని భక్తులతో అత్యంత నియమ నిష్ఠలతో గోటితో ఒలిపించి గత పది సంవత్సరాలుగా భద్రాచలం ఇల్లంతకుంట సీతారాముల కల్యాణానికి గోటి తలంబ్రాలు సమర్పిస్తున్నారుఆ రామయ్య సేవలో ఈసారి కూడా ఇల్లంతకుంట ఆలయ చైర్మన్ సమక్షంలో ఆలయ వేద పండితులకు తలంబ్రాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలోరామదాసు భక్త మండలి సభ్యులు తిరుపతి రేగూరి కిరణ్ రెడ్డి అంకిరెడ్డి రవి బైరగాని జైపాల్ వేణు సింగ్ రంగాచారి పద్మజ జ్యోతి పద్మ సువర్ణ పాల్గొన్నారు

# శ్రీ సీతారామచంద్రమూర్తి ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



**తెలంగాణ స్టేట్ బ్యూరో/మన ప్రజావాణి (మార్చి 22):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని శ్రీ భద్రాద్రి రామయ్య ఆలయ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం రోజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, బలరాం నాయక్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శేషాద్రి, శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఆలయ ఈవో, పూజారులు, అధికారులు. ఇప్పటి వరకు పూర్తయిన భూసేకరణ అనుగుణంగా ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించిన సీఎం. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ సహజత్వానికి భంగం కలగకుండా, పూర్తిగా ఆగమశాస్త్రానుసారం అభివృద్ధి పనులు నిర్వహించాలని సూచించిన సీఎం, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, మూడు దశల్లో ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా ప్రణాళికలుండాలని తెలిపిన ముఖ్యమంత్రి, వచ్చే గోదావరి పుష్కరాల నాటికి చేయగలిగిన పనులను ముందుగా గుర్తించి, అంచనాలతో తొలి దశ అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించిన సీఎం. గోదావరి పుష్కరాల ప్రణాళికలకు అనుగుణంగా ఆలయ సమీపంలోని ఘాట్స్ నిర్మాణం, అభివృద్ధి ఉండాలన్న సీఎం, 2027 మార్చి 31 నాటికి తొలిదశ అభివృద్ధి పనులు పూర్తిచేసేందుకు లక్ష్యంగా పనిచేయాలని సూచించిన సీఎం, పుష్కరాలు ముగిసిన అనంతరం. మిగతా పనులు పూర్తి చేసేందుకు ఇప్పుడే ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించిన సీఎం.

# ఇందిరమ్మ బీమా పథకం ప్రజలందరికీ వరం

## ● అనంత చంద్రశేఖర్ గౌడ్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి) మునుగోడు నియోజకవరం చండూరు మార్చి 22:** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం శాన నసభ బడ్జెట్ సమావేశంలో శాసనసభ సాక్షిగా డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క 2026 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవే శపెట్టిన బడ్జెట్ లో రాష్ట్రంలోని ప్రజలందరికీ ఇంటింటికి ఇందిరమ్మ ఐదు లక్షల రూపాయల భీమా సౌకర్యాన్ని కల్పించడం పట్ల ప్రజల్లో ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం అవుతుందని చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన చండూరులో మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన బడ్జెట్ తన జీవిత కాలంలో ఎప్పుడూ చూడలేదని, పేద ప్రజల పక్షాన నిలవడం ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని, అందుకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా అవసరాలను గుర్తించి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ప్రజల మన్ననలు అందుకుంటుందని, అదేవిధంగా ఇంటింటికి ఇంది మ్మ ఐదు లక్షల బీమా సౌకర్యం ప్రతి ఒక్క కుటుంబానికి వర్తింపజే యడం తెలంగాణ రాష్ట్రం మినహా మరే రాష్ట్రంలో సాధ్యమయ్యే పని కాదని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. జూన్ 2 నుండి ఇంటింటికి ఇందిరమ్మ ఐదు లక్షల బీమా సౌకర్యం ప్రారంభం అవుతుండడంతో కుటుంబంలో ఏ ఒక్కరు సహజ మరణం పొందిన ఆ కుటుంబానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఇందిరమ్మ బీమా పథకం అసరాగా నిలిచి భీమా మొత్తాన్ని అందజేస్తుందని చెప్పారు. అదేవిధంగా ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం అందించడానికి బడ్జెట్లో నిధుల కేటా యింపు జరిగిందని, మూడు రోజులపాటు పాలు, మరో మూడు రోజుల పాటు రాగిజావను విద్యార్థులకు అందించి రక్తహీనత నుండి విద్యార్థులను ఆదుకుంటుందన్నారు. ఇప్పు టివరకు ప్రభుత్వ పాఠశా లలో చదువుకునే విద్యార్థు ఇకపై లకు మధ్యాహ్న భోజనం అందజేస్తుండగా ఇంటర్మీడియట్ విద్యార్థు లకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని వర్తింప చేయడానికి బడ్జెట్లో నిధుల కేటాయింపు జరిగిందని, రాష్ట్రంలోని మరో రెండు లక్షల మందికి కొత్తగా ఆసరా పెన్షన్లు అందించడానికి బడ్జెట్లో కేటాయింపులు జరపడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి అనంత చంద్రశేఖర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి బడ్జెట్లో 50 వేల 717 కోట్లు కేటాయింపులు జరిపి ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం పెంచుకున్న నమ్మకాన్ని స్పష్టం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే పేద ప్రజలకు మేలు చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. ద్వాక్రా మహిళా సంఘాలకు 2000 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందజేసి వారి జీవితాలలో వెలుగు నింపడానికి ప్రభుత్వం ముందడుగు వేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం ప్రజల కోసం ఏర్పడిన ప్రభుత్వం ప్రజా పాలన నడుస్తుంది అని తెలిపారు మన మునుగోడు అభివృద్ధి ప్రదాత పేదల పెన్నిధి శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజక వర్గంలో ఏ ఆపద వచ్చిన నేను ఉన్నానంటూ ఆపన్న హస్తం అందిస్తూ ఆరోగ్య పరంగా కంటి వైద్య శిబిరాలు ఆరోగ్య సమస్యలు వస్తె ఆదుకుంటూ పేదలకు దేవుడైతున్నాడు ,అదేవిధంగా మునుగోడు నియోజకవర్గంలో 2 మున్సిపాలిటిలు ఉంటే జనరల్ స్థానాల్లో బిసిలకు ఛైర్మెన్ పదవులు ఇచ్చి బిసి పక్షపాతిగా నిలిచిపోతున్నాడు ఏది ఏమైనప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో మునుగోడు ఒక ప్రత్యేక స్థానం సంపాదించింది అని తెలియజేశారు.

# డా మైపతి అరుణ్ కుమార్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్న!!!

● ఆదివాసీ JAC మణుగూరు మండల అధ్యక్షులు శ్రీ సోడె రవికుమార్ దొర



**ప్రజావాణి ప్రతినిధి పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 23:** మణుగూరు ఆదివారం తుడుం దెబ్బ రాష్ట్ర-జిల్లా కమిటీ నిర్మాణాల లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కమిటీ ఎన్నిక కోసం బయలుదేరిన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డా మైపతి అరుణ్ కుమార్ ను అక్రమంగా అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న నాయకులు వెంటనే అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ మైపతిఅరుణ్ కుమార్ ను వెంటనే విడుదల చేయాలని మణుగూరు ఆదివాసి జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. విడుదల చేయకుంటే ఏజెన్సీ రణరంగంగా మారుతుందని హెచ్చరించారు. ఏజెన్సీలో ఆదివాసులు స్వేచ్ఛగా సమావేశాలు పెట్టుకునే హక్కు కూడా లేదా అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అధికారాన్ని అడ్డం పెట్టుకొని కొంతమంది ఆదివాసీలపై చేస్తున్న దౌర్జన్యాన్ని ఆదివాసి జేఏసీ సంఘం చూస్తూ ఊరుకోదని త్వరలోనే దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నాం.

## బెతెస్త ప్రార్థన మందిరం చర్చి లో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

- ప్రత్యేక ప్రార్థనకు ఆహ్వానించిన చర్చి పాస్టర్ అశోక్







**జమ్మికుంట మార్చి 22( ప్రజావాణి):** జమ్మికుంట పట్టణ పరిధిలోని ఫైర్ స్టేషన్ పరిసర సమీపంలో గల బెతిస్తా ప్రార్థన మందిరంకు ప్రత్యేక ప్రార్థనకు ఆహ్వామించిన చర్చి పాస్టర్ అశోక్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్.ని ఘనంగా సన్మానించిన పాస్టర్ ఆదివారం పురస్కరించు కొని ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ప్రముఖ పాస్టర్ అశోక్ కి నాకు చిన్ననాటి నుండే పరిచయం వారు దేవునికి చేస్తున్న సేవలు మరువలేనివి మా పాలకవర్గం రాజకీయపార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా ముందుండే వ్యక్తిని నేను మున్సిపల్ చైర్మన్ గా మీకు ఏ సమస్య ఉన్న ఒక సోదరుడిగా ముందుంటాను మీకు ఎలాంటి సమస్యలు నాకు తెలుపగలరనీ తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాతకాల మౌనిక అనిల్, కుతటి తిరుపతి,మంద రాధ, మంద రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల విద్యాభివృద్ధికి ముందడుగు డిజిటల్ ట్యూషన్‌కు గ్రామస్తుల సహకారం





**మన ప్రజావాణి అన్నమయ్య జిల్లా మర్చి 22** అన్నమయ్య జిల్లా ఇటుక నెల్లూరు గ్రామంలోని అంబేద్కర్ జ్ఞాన భవనం నందు కమిటీ సభ్యులు, అంబేద్కర్ యువసేన సభ్యులు, గ్రామస్తులు, మహిళలు మరియు పిల్లలు పాల్గొని చిన్నారులకు ట్యూషన్ ఏర్పాటు విషయమై ముఖ్యమైన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నపిల్లలకు డిజిటల్ పద్ధతిలో పాఠాలు బోధించడం మంచిదని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి తోడ్పాటుగా టీ ప్రశాంత్ ఎంతో ఉత్సాహంగా ముందుకు వచ్చి తన మదర్ తెరిసా కాలేజ్ స్నేహితులను సంప్రదించగా, వారు సహృదయంతో స్పందించి మోహన్, బిలీలా రోహిత్, శ్రీను, నాగేంద్ర, యోగేష్, రజిని, ప్రశాంత్ తదితరులు కలిసి రూ. 20,000లను భవన కమిటీ సభ్యులకు ప్రశాంత్ చేతుల మీదుగా అందజేశారు. గ్రామస్తులు, కమిటీ సభ్యులు ప్రశాంత్‌ను అభినందించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన కవితా వేణు రూ. 5,000లు, జి. కృష్ణయ్య, జ్ఞానేంద్ర రూ. 2,000లు విరాళంగా అందజేసి విద్యా సేవకు తమ వంతు సహకారం అందించారు. వీరిని గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమం గ్రామ పరివర్తన సేవా సంస్థ అధ్యక్షులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది. యువతను చైతన్యపరుస్తూ, గ్రామ ప్రజల్లో విద్యా ప్రాముఖ్యతను పెంపొందిస్తూ, చిన్నారులకు విద్యను అందించడంలో కృషి చేస్తున్న శ్రీనివాసులు గారిని గ్రామస్తులు అభినందించారు. అలాగే ఆయన కుమారుడు టీ ప్రశాంత్ సేవలను కొనియాడి, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువసేన సభ్యులు వై. విష్ణు, జి. శ్యామరాజ్, అరవింద్, కార్తీక్, కిరణ్, సుమంత్, మదన్, మహేష్ కుమార్, టి. శృతి తదితరులు పాల్గొన్నారు.

## గువ్వల రమేష్ రెడ్డి చే నూతన అంగన్వాడీ భవన ప్రారంభం





**మన ప్రజావాణి చౌడేపల్లి, మార్చి 22** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం చింతమాకులపల్లి పంచాయతీ పరిధిలోని ఖాన్ సాబ్ మిట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు శ్రీ గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు షావలి, షాజహాన్ బాషా, షాదిక్ బాషా, హాజీజుల్లా, భావజాన్, చిన్ని కిషోర్, చిన్న రెడ్డెప్ప, మొగిలి రెడ్డి, వెంకటస్వామి తదితరులు భారీ భాణా సంచా పేల్చి, గజమాలతో సత్కరించి రమేష్ రెడ్డి గారికి స్వాగతం పలికారు. అనంతరం అంగన్వాడీ సిబ్బందితో మాట్లాడిన రమేష్ రెడ్డి గారు, అంగన్వాడీ ప్రాంగణాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, చిన్నారులకు పోషకాహారం సమృద్ధిగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. కాగా, రంజాన్ పర్వదినం సందర్భంగా ఖాన్ సాబ్ మిట్ట గ్రామ ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన విందులో ఆయన పాల్గొని వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోయకొండ సుబ్బు, హమీద్ ఖాన్, విజయభాస్కర్ రెడ్డి, మునివెంకటప్ప, సుబ్రహ్మణ్యం రెడ్డి, కుమార్ రెడ్డి, అర్జున్, పవన్, ఎస్ఎమ్‌డీ ఘనీ తదితరులు, గ్రామస్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- ఎంఆర్‌పిఎస్ డిమాండ్.




**చెన్నారావుపేట మార్చి 22 (ప్రజావాణి)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మాదిగలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఎంఆర్‌పిఎస్ తెలంగాణ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈనెల 30న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టనున్న నిరాహార దీక్ష ను జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. ఆదివారం చెన్నారావుపేట మండలంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు...మండల అధ్యక్షురాలు పైస రజిత ఆధ్వర్యంలో నిరాహార దీక్షకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆకులపెల్లి ఉప్పలయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం మాట తప్పకుండా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పదకొండవ వార్డు సభ్యుడు ఇసాంపెల్లి అయిలయ్య, నాయకులు బొమ్మకంటి పోషాలు, సాధు రాజు, కేశపాక యాకూబ్, పాంధిల్లా రాజేందర్, పైస రాజు, పైస రాములు, పైస లక్ష్మణ్, మట్టేవాడ ప్రశాంత్, జంగిలి సమ్మక్క, చాతల్ల వసంత తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా నిలిచిన మన ప్రజావాణి తెలుగు దినపత్రిక

- మత్స్యకారుల హక్కుల సాధనలో.. కాంట్రాక్టర్ల వలలో బంది అయిన చెరువుకు విముక్తి
- మత్స్య పారిశ్రామిక సంఘం పాలకవర్గం తీర్మానం
- మురిసిన పందిళ్ళపల్లి బొప్పారం గాంధీ నగర్ అనంతసాగర్ గ్రామాల ప్రజలు మత్స్యకారులు
- గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న కాంట్రాక్టు వ్యవస్థ కు చెక్
- ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి ప్రత్యేక కథనం..!







**ఖమ్మం జిల్లా చింతకాని మండలం** పందిళ్ళపల్లి మత్స్య పారిశ్రామిక సంఘంలో గత కొన్ని సంవత్సరాలుగా ఏలిన నాటి శనిల దాపురించిన కాంట్రాక్టర్ వ్యవస్థకు చెక్ పెడుతూ ఆదివారం స్థానిక పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు షేక్ రహీం అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పందిళ్ళపల్లి బొ ప్పారం గాంధీనగర్ కాలనీ అనంతసాగర్ గ్రామాలకు చెందిన మత్స్యకారులు పాల్గొన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ జూన్ నుండి తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే చేప పిల్లలను పందిళ్ళపల్లి మత్స్య పారిశ్రామిక సంఘం పరిధిలోని పెద్ద చెరువు కుమ్మరి కుంట గోపికుంట ఊరకుంట మాదిగ కుంట లలో సబ్సిడీ చేప పిల్లలను వదిలి సాగు చేసుకోని జీవన ఉపాధి పొందేందుకు మత్స్యకారులు సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు ఈ సొసైటీలో గత 15 సంవత్సరాల నుండి మత్స్యకారుల హక్కులకు భంగం కలిగించే చర్యలపై మన ప్రజావాణి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రతినిధి అనేక సంచలన కథనాలు మన ప్రజావాణి తెలుగు దినపత్రికలో ప్రచురించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ మత్స్యశాఖ రాష్ట్ర స్థాయి అధికారులు ప్రభుత్వం స్పందించి 50 మంది సభ్యులకు నూతన సభ్యత్వాలు కల్పించారు. దీంతో చేపల సొసైటీలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టి గత కొన్ని సంవత్సరాలుగా చెరువులు కుంటలు కాంట్రాక్టు వ్యవస్థలో బందీగా మారిన నేపథ్యంలో పాలకవర్గం ఆధ్వర్యంలో సింగారపు వీరభద్రం తూ టిపల్లి వీరభద్రం సింగారపు వీరమల్లు లింగం నాగేశ్వరరావు లు మత్స్యకారులతో చర్చలు సంప్రదింపులు జరిపి వచ్చే సీజన్ నుండి ఉచిత చేప పిల్లల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మత్స్యకారులకు తెలిపిన నేపథ్యంలో అధ్యక్షుడు షేక్ రహీం సైదా జానీ నేతృత్వంలోని పాలకవర్గం సమావేశం నిర్వహించి ఈమేరకు తీర్మానం ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు సిలార్ సాహెబ్ నాగూర్ మొగలా సాహెబ్ లింగం విశ్వనాథం మాజీ అధ్యక్షుడు లింగం వెంకటేశ్వర్లు లింగాల రాములు తాళ్లూరి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా విజయవంతంగా భారీగా తరలివచ్చిన నిరుద్యోగ యువత ఉద్యోగార్థులకు నియామాక పత్రాలు అందజేత







**ప్రజావాణి మార్చి:22 కామారెడ్డి జిల్లా ప్రతినిధి :**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పార్శి రాముల మండపంలో జీసీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మేగా జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాను టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. జాబ్ మేళాకు కామారెడ్డి, బిక్కనూరు, దోమకొండ, మాచారెడ్డి, బీబీపెట్, పాల్వంచ, రామారెడ్డి మండలాలతో పాటు సమీప ప్రాంతాల నుంచి భారీగా యువత ఇంటర్వ్యూకు హాజరయ్యారు. నిరుద్యోగ యువతకు పెద్ద సంఖ్యలో హాజరు కాగా, జాబ్ మేళాకు అనూహ్య స్పందన వచ్చింది. 50 కంపెనీల నుంచి ప్రతినిధులు హాజరు కాగా, 3500 మంది నిరుద్యోగ యువతి, యువకులు పాల్గొన్నారు. ఇందులో టెక్నికల్, నాన్ టెక్నికల్, ఐటి, ఫార్మ, మెడికల్, బ్యాంకింగ్, వెల్ఫేర్, రియల్ ఎస్టేట్ తదితర రంగాల నుంచి కంపెనీలకు సంబందించిన వాటికీ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలో ఎంపికైనా 325 నిరుద్యోగ యువతకు నియామాక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మామిండ్ల అంజయ్య, డీసీసీ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, సబ్బని కృష్ణహరి, నిమ్మ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు జూలూరి సుధాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డమిది,మహేష్, తాటి ప్రసాద్, రాంశెట్టి హర్షిత, మాజీ కౌన్సిలర్లు శంకర్ రావ్, చాట్ల వంశీ, కాంగ్రెస్ నాయకులు జమిల్, రవీందర్ గౌడ్, రంగా రమేష్ గౌడ్,నర్సొళ్ల మహేష్,బల్ల శ్రీనివాస్, నిరంజన్,మెహర్ బాబా, గంగారాములు, తదితరులు పాల్గొన్నారు.

# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ ముగింపు సమావేశం

- ప్రపంచ దేశాల్లో బిజెపి పార్టీ అతిపెద్ద పార్టీగా ఏర్పడి క్రమశిక్షణ దేశభక్తితో గ్రామస్థాయిలో
- కార్యకర్త విస్తరణ బిజెపి లక్ష్యం
- కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసింది
- బడ్జెట్ సమావేశాల్లో మంత్రులకే అర్థం కాని బడ్జెట్ను ప్రవేశపెట్టిండు రేవంత్ రెడ్డి
- కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు
- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు రాజేంద్రప్రసాద్
- బిజెపి పట్టణ అధ్యక్షులు కొల కానీ రాజు









**జమ్మికుంట మార్చి 22( ప్రజావాణి):** జమ్మికుంట ఇల్లంతకుంట మండల ప్రశిక్షణ శిబిరంలో ముఖ్య కార్యకర్తలు పాల్గొన్న ఈ శిబిరంలో పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో బిజెపి పార్టీ అతిపెద్ద పార్టీగా ఏర్పడి క్రమశిక్షణ దేశభక్తితో గ్రామస్థాయిలో పనిచేస్తున్నటువంటి కార్యకర్తలకు పండిట్ దీన్ దయాల్ ఆశయాల మేరకు నరేంద్ర మోడీ కృషితో పథకాలు చిట్టచివరి ప్రజలకు చేరుతున్నాయని చేరే విధంగా మనందరం ప్రయత్నం చేయాలని అప్పుడే దేశంలో పేదరికం పోతుందని వారు అన్నారుకేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కృషితో ప్రతి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వాటిని కూడా ప్రజలకు తెలియజేసే విధంగా పనిచేయాలని అలాంటప్పుడే బిజెపి కార్యకర్తలుగా మనం ప్రజల్లో నిలుస్తామని వారు అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని నిన్న పెట్టిన బడ్జెట్ సమావేశాల్లో ప్రజలకు అంతుచిక్కని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి మంత్రులకే అర్థం వారి పరిస్థితిలో ఉందని ప్రవీణ్ రావు అన్నారుఈ కార్యక్రమంలో రంగు భాస్కరాచారి, ముదిగంటి విద్యాసాగర్ రెడ్డి, పుప్పాల రఘు, ఆకుల రాజేందర్, కనుమల గణపతి, మండల అధ్యక్షులు కొలకాని రాజు, బైరెడ్డి వెంకటరమణారెడ్డి , సర్పంచులు ఉప్పల రాజారం, కావడి కుమార్ , మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ , మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్ కుమార్ ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు , బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో ఆదుకున్న ఆలయ ఫౌండేషన్ గ్రామంలో ప్రశంసలు నిరుపేద కుటుంబానికి అండగా ఐఏఎస్ నరహరి

**జమ్మికుంట మార్చి 22 ప్రజావాణి:**కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం మరోసారి దుఃఖంలో మునిగిపోయింది. కొత్తగట్టు సదానందం మంగలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న సమయంలో, వారి చిన్నారి అనారోగ్యంతో మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని మిగిల్చింది. ఈ కష్టసమయంలో ఐఏఎస్ అధికారి నరహరి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆలయ ఫౌండేషన్ ముందుకు వచ్చి ఆ కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందించింది. బాధలో ఉన్న కుటుంబానికి ఈ సహాయం కొంత ఊరటనిచ్చింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, వికలాంగులకు జైపూర్ ఫుట్‌లు, వయోవృద్ధులకు వీల్‌చైర్లు అందించడం, నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, తలసేమియా బాధిత చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో గత పది సంవత్సరాలుగా సేవలందిస్తున్నామని వివరించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత ఉద్యోగంలో ఉన్నప్పటికీ, స్వగ్రామానికి సేవ చేయాలనే తపనతో ఐఏఎస్ నరహరి ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ







కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్, నేత శివాలయం గుడి చైర్మన్ పల్లెబోయిన రాజ్‌కుమార్ యాదవ్, అందె కుమార్, జీడి వెంకటస్వామి, మారముల్ల సోను, బూర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద ఉప్పరపల్లిలో ఉచిత నేత్ర చికిత్స శిబిరం

- 100 మందికి పరీక్షలు -- 30 మందికి ఆపరేషన్‌కు ఎంపిక



**మన ప్రజావాణి సోమల మండలం మార్చి 22** సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో ఈరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత నేత్ర చికిత్స శిబిరం నిర్వహించారు. రోటరీ క్లబ్ మరియు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో, తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఈ శిబిరం జరిగింది. ఈ శిబిరంలో పేటూరు,అన్నమ్మగారి పల్లె, ఆవులపల్లి, పెద్ద ఉప్పరపల్లి గ్రామపంచాయతీలకు చెందిన ప్రజలు దాదాపు 100 మంది పాల్గొని నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 30 మందిని కంటి ఆపరేషన్ కోసం ఎంపిక చేసి తిరుపతిలోని అరవింద్ ఆసుపత్రికి తరలించారు. ఎంపికైన వారికి అదే రోజు ఆసుపత్రిలో చికిత్స అందించి, రెండు రోజుల తర్వాత తిరిగి గ్రామానికి తీసుకువచ్చే ఏర్పాట్లు చేశారు. అరవింద్ ఆసుపత్రికి చెందిన 16 మంది సిబ్బంది వివిధ నేత్ర పరీక్షలు నిర్వహించి అర్హులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు నాన బాల గణేష్, కార్యదర్శి రాజారెడ్డి, డాక్టర్ ప్రభాకర్, వేణుగోపాలరాజు, నక్క వేణుగోపాల్ పాల్గొన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నుండి అధ్యక్షులు ఏసి నారాయణ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ పూల ప్రభాకర్, కోశాధికారి నరసింహారెడ్డి, మార్లపల్లి హరినాథ్ రెడ్డి తదితర సభ్యులు హాజరయ్యారు. అరవింద్ ఆసుపత్రి వైద్యులలో డాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ దినేష్ మరియు క్యాంప్ ఆర్గనైజర్ గౌరీ శంకర్ పాల్గొని శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ఒక్కసారిగా పెరుగుతున్న విద్యుత్ వోల్టేజీ... బిక్కుబిక్కుమంటున్న అమీనాబాద్

- అధిక వోల్టేజీ విద్యుత్ తో ఇళ్లల్లో కాలిపోతున్న టీవీలు, ఫ్రిజ్లు
- 11KV లైన్ల నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆందోళన.

**చెన్నారావుపేట మార్చి 22 (ప్రజావాణి)** :మండల కేంద్రములోని అమీనాబాద్ గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. ఇళ్లలోకి సరఫరా అయ్యే లో-టెన్షన్ (లా) లైన్ల పైనా ప్రమాదకరమైన 11ఖ౦ లైన్లు ఉండటంతో నిత్యం షార్ట్ సర్క్యూట్‌లు సంభవిస్తున్నాయి. ఎర్త్ సమస్యతో విద్యుత్ వోల్టేజీ ఒక్కసారిగా పెరిగి, ఇళ్లల్లోని టీవీలు, ఫ్రిజ్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోతుండటంతో గ్రామస్థులు కన్నీరుమున్నీరవుతున్నారు. సాధారణంగా విద్యుత్ సరఫరాలో పాటించాల్సిన కనీస ప్రమాణాలను అధికారులు విస్మరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఎల్ టీ లైన్, 11KV లైన్ మధ్య ఉండాల్సిన దూరం పాటించకపోవడం వల్ల, వర్షాలు పడక పోయినా తరచుగా విద్యుత్ లీకేజీలు జరుగుతున్నాయి. కరెంట్



ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియని స్థితిలో ఉన్నాం. ఇప్పుడు ఇళ్లల్లో వస్తువులు కాలిపోతున్నాయి.. రేపు షార్ట్ సర్క్యూట్ జరిగి ఇళ్లు తగలబడితే, మనుషులు చనిపోతే ఎవరు బాధ్యత వహిస్తారు? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు స్థానిక విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసినా, వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని



ప్రజలు మండిపడుతున్నారు. సమస్యను పరిష్కరించాల్సింది పోయి,మొక్కుబడిగా సమాధానాలు చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను సరిచేయాలని, ముప్పును తప్పించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# మూగ జీవులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి.

- గ్రామ సర్పంచ్ కపిల్







**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 22:**రైతులందరూ మూగజీవులకు గాలికుంటు వ్యాధి నిరోధిక తప్పనిసరి వేయించాలని సార్ గావ్ సర్పంచ్ కపిల్ అన్నారు. పశు వైద్య శాఖ గోపాలమిత్ర కలిసి పలు పశువులకు గాలి కుంటు నిరోధక టీకాలు వేశారు. ఆవులకు, దూడలకు, బర్రెలకు, గేదెలతోపాటు ఆయా రకాల మూగజీవులకు గాలి కుంటు వ్యాధి నుంచి రక్షించవలసిన అవసరం మన అందరిపై ఉందని, పశు వైద్య శాఖ ద్వారా గ్రామాల వారిగా కొనసాగే ఇట్టి టీకాల కార్యక్రమాన్ని పశువుల పెంపకదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కపిల్ అన్నారు. వారితోపాటు కార్యదర్శి రవి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టీజీ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం..

- రైతు భరోసా నిధుల విడుదల..
- రిఫైనరీతో పాటు పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..

**సిద్దిపేట్, మార్చి 22, ప్రజావాణి:**సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో నిర్వహించిన "రైతు ఉత్సవాలు" కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించినందుకు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్రప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా టీజీ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం, రైతు భరోసా నిధుల విడుదల, రిఫైనరీతో పాటు పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం రాష్ట్ర అభివృద్ధికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. ఈ కార్యక్రమాలు రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచేందుకు దోహదపడతాయి.రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి నిబద్ధత మరోసారి స్పష్టమైంది. రైతు భరోసా వంటి పథకాల ద్వారా రైతులకు భరోసా కల్పిస్తూ, జీవితాల్లో స్థిరత్వాన్ని తీసుకురావడం అభినందనీయం.రాష్ట్రాన్ని



సమగ్ర అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే ఈ విధానాలకు మా పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేస్తున్నాను. తెలంగాణ రైతాంగానికి మేలు చేసే ఈ కార్యక్రమాలు మరింత విస్తరించి, ప్రతి రైతు కుటుంబానికి లబ్ధి చేకూరాలనిఆకాంక్షిస్తున్నాను. ఈ సందర్భంగా మరోసారి ముఖ్యమంత్రి కి, సంబంధిత శాఖల అధికారులకు, కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.





# జెట్టబోయిన విజేందర్ కుటుంబానికి అండగా నిలిచిన జనతా ట్రస్ట్

- ఆర్థిక సహాయంగా 20 వేల రూపాయలు అందజేత.



**చెన్నారావుపేట మార్చి 22 (ప్రజావాణి):**చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన జెట్టబోయిన విజేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి ఆ కుటుంబానికి తీరని లోటు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు జనతా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారి నివాసానికి చేరుకొని విజేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ, విజేందర్ కుమార్తెల భవిష్యత్తు కోసం జనతా ట్రస్ట్ తరపున 20,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు తమవంతు మద్దతు తెలియజేస్తూ, ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనతా ట్రస్ట్ సభ్యులు గండు నవీన్, శీలం భానుప్రసాద్, పెంతల శ్రీకాంత్, మరియు ఇతర మిత్రులు దామరప్పుల శేఖర్, వనపర్తి మల్లయ్య, కిసరి సాంభరాజు, తడుక వినయ్, మురహరి విజయ్, కుమారస్వామి, వీరేంద్రనాథ్, రమేష్, విగ్నేష్, శివ, సందీప్, నరేష్, కాటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ఆశయాల సాధనకు కోసం విద్యార్థులు, యువకులు పాటుపడాలి

- DYFI రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్,
- SFIరాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖమ్మం పాటి శంకర్

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం మర్చి 22:**దామరచర్ల. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ ) భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు లో బాగం గా నల్లగొండ జిల్లా కమిటీ ల ఆధ్వర్యంలో ఈ నెల 23 భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సందర్భంగా అన్ని గ్రామాల్లో నిర్వహించాలి. అనంతరం ణ్ఖీ×,ూఖీ×రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గల్లి స్థాయిలో కూడా త్యాగాలు చేయని వారిని డిల్లీ స్థాయి లో ప్రచారం చేస్తున్నాయి .తప్ప భగత్ సింగ్ రాజ్ గురు,సుఖ్ దేవ్ ల త్యాగాలను ప్రచారం చేయడానికి జంకుతున్నాయి. 23 సంవత్సరాల వయస్సు లో దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలు తృణప్రాయంగా పెట్టిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ లకు భారత రత్న అవార్డు ఇవ్వడానికి బిజెపి ప్రభుత్వం జంకుతున్నారు . భగత్ సింగ్ అందించిన స్ఫూర్తి తో నేటి సమాజంలో విద్యార్థులు, యువకులు వారి ఆశయం సాధనాలు ముందుకు తీసుకు పోవడం కోసం పెద్ద ఎత్తున విద్యార్థి, యువజన సంఘాలు బలమైన పోరాటాలు నిర్వహించి




విద్యార్థి, యువకులతో నిజమైన దేశ భక్తి పెంపోందేవిధంగా చూడాలని అన్నారు. భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్ స్ఫూర్తితో విద్యార్థులు, యువకులు గంజాయి , డ్రగ్స్ కు మాదక ద్రవ్యాలకు ఆన్ లైన్ బెట్టింగ్లకు దూరంగా వుంటూ ఉన్నతమైన స్థానాల్లో ముందుకు పోయే విధంగా ఈ పోటి ప్రపంచంలో నిలబడాలంటే చదువు ఒకటే మార్గమని చదువు కునే నేటి, విద్యార్థులు యువకులు ఆవిధంగా కృష్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐమాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ధీరావత్ శ్రీను నాయక్ ూఖీ×జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్,కోరే రమేష్ మారుపాక కిరణ్, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన అమ్మపేట సర్పంచ్



**ముదిగొండ మార్చి 22 ప్రజావాణి :**ముదిగొండ మండల పరిధిలోని అమ్మపేట గ్రామ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఊటుకూరి పుల్లయ్య ఇటీవల కాలంలో మరణించినారు, వారి కుమారుడు ఊటుకూరి బాబు రోడ్డు ప్రమాదంలో గాయ పడటం, ఆర్థికంగా పేదరికంలో ఉన్న కుటుంబం కావడంతో, గమనించిన సర్పంచ్ మేకపోతుల భద్రమ్మ వెంకన్న దంపతులు ,ఊటుకూరి బాబు తండ్రి అయినా ఊటుకూరి పుల్లయ్య కర్మ ఖర్చులు నిమిత్తం 5000 (ఐదువేల రూపాయలు ) కమిటీ సభ్యులకు సర్పంచ్ ఇచ్చినారు. కమిటీ సభ్యులు వారి కుమారుడు ఊటుకూరి బాబుకు సహాయం డబ్బులు ఆదివారం రోజున ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఊటుకూరి రామారావు, యాలాద్రి, వెంకటేశ్వర్లు, రాజేష్ కుమార్, సురేష్ మునగాల వెంకటేశ్వర్లు, గోపి, దేగల లక్ష్మణ్ బొడ్డు రాంబాబు మాజీ ఉపసర్పంచ్ ఊటుకూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు శ్రీ ఆంజనేయ స్వామి సాముహిక మండల పడిపూజ..




**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి మార్చ్ 22:** సోమవారం రోజు జుక్కల్ మండల కేంద్రంలో గల శ్రీ ఆంజనేయ స్వామి సామూహిక మహా పడిపూజ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నమని గురు స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు.. హనుమాన్ చాలీసా పారాయణం, స్వామి వారి అభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమం, మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల గురు స్వాములు, స్వాములు పాటు సంస్థ జుక్కల్ గ్రామ ప్రజలు హాజరై ఈ మహా పడిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని గురు స్వాములు కోరారు....

# కొత్తూరు లో నారి శక్తి పై అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్ ఐ నరసింహామూర్తి




**పలాస ప్రజావాణి ప్రతినిధి :** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లోని పలాస మండలం త ర్లకోటకోట పంచాయతీ లోనీ కొత్తూరు గ్రామము లో నాటిశక్తి పై అవగాహన కార్యక్రమము జరిగింది. కాశీబుగ్గ ఎస్ఐ నరసింహ మూర్తి ఆధ్వర్యము లో ఈ సదస్సు జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్ అలాగే బాల్య వివాహాలను పై అక్కడ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అలాగే మైనర్ బాల, బాలికలకు డ్రైవింగ్ పై అవగాహన కోసము అక్కడ ప్రజలకు అవగాహన కల్పించారూ. ఈ కార్యక్రమంలో మహిళలు , యువకులు పాల్గొన్నారు..

# వరుసగా రెండు నెలల్లో25 మంది మృతి మా గ్రామానికి కీడు సోకిందని

- గ్రామస్థులు ఊరిని విడిచి కీడు వంటలకు వెళ్లిన సంఘటన
- ఊరికి కీడు సోకిందని గ్రామం ఖాళీ అయిన సంఘటన కరీంనగర్ జిల్లాలో వెలుగుచూసింది
- కీడు సోకిందని గ్రామం ఖాళీ అయిన



**జమ్మికుంట మార్చి 22 (ప్రజావాణి) :** సంఘటన కరీంనగర్ జిల్లాలో వెలుగుచూసింది. ఊరికి కీడు సోకిందని గ్రామస్థులు ఊరిని విడిచి కీడు వంటలకు వెళ్లిన సంఘటన జమ్మికుంట మండలంలోని గంగ్రపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గంగ్రపల్లి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒకరు మృతి చెందిన వెంటనే వారి దశ దిన కర్మలు పూర్తి కాకుండానే మరొకరు చనిపోతున్నారని, ఇలా 2 నెలల్లో వరుసగా 25 మంది మృతి చెందారని అన్నారు. ఉదయం 6 నుంచి రాత్రి వరకు కీడు వంటలకు వెళ్లాలని పండితులు సూచించగా కీడు వంటలకు వచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు

# చండూర్ మున్సిపాలిటీలో గొడవలను ప్రోత్సహిస్తే సహించేది లేదు -బిజెపి



**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి) మార్చి 22** ఆదివారం రోజు చండూర్ మున్సిపాలిటీలోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. ఈ సందర్బంగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఒక్క వార్డులో మాత్రమే డిపాజిట్ వచ్చిందని కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐ పార్టీ పొత్తు పెట్టుకొని 7 సీట్లను గెలుచుకుంటే బిజెపి పార్టీ మాత్రం ఎలాంటి పొత్తులు లేకుండా 4 సీట్లలో 2 వ స్థానంలో ఉన్నదని గత పార్లమెంట్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు ఎలాంటి డబ్బులకు , మద్యానికి లొంగకుండా బిజెపికి అత్యధిక ఓట్లు వేశారని గుర్తుచేశారు. ఈ సందర్బంగా భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు గొడవలని ప్రోత్సహిస్తున్నారని కావాలని పథకం ప్రకారమే బిజెపి కార్యకర్తలపై దాడి చేసారని అన్నారు. ఈ గొడవను జాతరలో జరిగినదని మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదన్నారు. చండూర్ ముసిపాలిటీలో భారతీయ జనతా పార్టీ రోజురోజుకు ఎదుగుతున్నదని తట్టుకోలేక బిజెపి కార్యకర్తలపై దాడులకు తెగబడ్డారన్నారు. కాంగ్రెస్ నాయకులు మా బిజెపి నాయకులు డా. గంగిడి మనోహర్ రెడ్డి, డా. నాగం వర్షిత్ రెడ్డి విమర్శించే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలని రోజుకు ఒక పార్టీ మారే మీరూ మా నాయకులను విమర్శిస్తే ఇక్కడ ఎవరు కూడా ఊరుకోరని అన్నారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే కంటి ఆపరేషన్లో మొదటగా కాంగ్రెస్ నాయకులు చికిత్స చేసుకొని చూస్తే సిసి కెమెరాలలో నిజాలు ఏంటో తెలుస్తాయన్నారు. ఈ సందర్బంగా మాజీ పట్టణ అధ్యక్షులు అన్నెపర్తి యాదగిరి మాట్లాడుతూ చండూరులో గత వారం రోజుల క్రితం జరిగిన గొడవను ఎవరు ప్రోత్సహిస్తున్నారో ప్రజలకు తెలుసని, జరిగిన ఈదాడిని బిజెపి పార్టీ ఖండిస్తుందన్నారు. జరిగిన ఈ గొడవలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు 4 గురు మాత్రమే ఉన్నారని చెబుతున్నారని మరి బిఆర్ఎస్ పార్టీ వారు 12 మంది అక్కడ ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. పక్కా పథకం ప్రకారమే మద్యం సేవించి బిజెపి కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారన్నారు. బిజెపి కార్యకర్తలు టీ తాగడానికి వచ్చి కూర్చుంటే కాంగ్రెస్ పార్టీ వారు 20 మందికి పైగా వచ్చి దాడి చేసారని అన్నారు. అసలు చండూర్ పట్టణంలో ఇసుక మాఫియాకు మూల కారణం కాంగ్రెస్ నాయకులని అన్నారు. బిజెపి పార్టీ మునుగోడు ఇంచార్జ్ గంగిడి మనోహర్ రెడ్డిపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అల్లరి మూకలను ప్రోత్సహించి గొడవలు సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నమ్మి ఓట్లేసిన ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, అనవసరపు గొడవలపై కాకుండా అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్బంగా బిజెపి జిల్లా నాయకులు బొడ ఆంజనేయులు మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలపై కాంగ్రెస్ నాయకులు చేసిన అసత్య ఆరోపణలు ఖండిస్తున్నామని, జరిగిన గొడవకు సూత్రధారులు ఎవరో తేల్చాలన్నారు. ఈ సందర్బంగా బిజెపి పట్టణ నాయకులు దొటి కిరణ్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేశారనే కక్షతో నాపై దాడి చేయడం అన్యాయమన్నారు. ఈ సమావేశంలో బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సోమ నర్సింహా, జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి, బూతరాజు శ్రీహరి, జిల్లా నాయకులు వరికుప్పల గిరి , యువ మోర్చా నాయకులు పేర్ల గణేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సోమ శంకర్ , బీజేవైఎం మునుగోడు అసెంబ్లీ కో కన్వీనర్ మాదగోని స్వామి, పట్టణ నాయకులు తడకమల్ల శ్రీధర్, సామ వెంకట్ రెడ్డి, దోటి శివ , బూతరాజు వేణు , వేముల పవన్ , నవీన్ , నరేష్ ,గణేష్ ,సాయి ,శ్రవణ్,రామకృష్ణ , రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొండపాకలో ఎల్లమ్మ తల్లి పెద్దమ్మ తల్లి దేవాలయంలో చోరీ

- రూ. 2.5 లక్షల విలువైన బంగారం, వెండి, నగదు అపహరణ
- గ్రామంలో భయాందోళన భక్తుల్లో ఆగ్రహం





**జమ్మికుంట మార్చి 22( ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం కొండపాక గ్రామంలో దొంగలు రెచ్చిపోయారు. ఒకే రాత్రిలో గ్రామంలోని రెండు దేవాలయాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడటంతో స్థానికుల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. గ్రామానికి చెందిన పెద్దమ్మతల్లి ఆలయంలో నిన్న రాత్రి దొంగలు చొరబడి బంగారం, వెండి కన్ను, అలాగే సుమారు రూ. 18,075 నగదును అపహరించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇదే విధంగా ఎల్లమ్మ తల్లి దేవాలయంలో కూడా చోరీ జరిపి అర్ధతులం బంగారం ముక్కుపుడకను ఎత్తుకెళ్లినట్లు సమాచారం. ఈ రెండు దేవాలయాల్లో జరిగిన చోరీల్లో మొత్తం సుమారు రూ. 2 లక్షల 50 వేల విలువైన బంగారం, వెండి, నగదు దొంగిలించబడినట్లు అంచనా వేస్తున్నారు. ఒకే రాత్రిలో వరుసగా రెండు దేవాలయాల్లో చోరీలు జరగడం గ్రామంలో కలకలం రేపుతోంది. దేవాలయాలపై దాడులు జరగడం పట్ల భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే దొంగలను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులను డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో భద్రతా చర్యలను పెంచాలని కోరుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

# బీసీలను అణగదొక్కుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- తెలంగాణ రాష్ట్ర మాజీ గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్



**నల్లగొండ జిల్లా బ్యూరో (ప్రజావాణి) మునుగోడు నియోజకవర్గం చండూరు మార్చి 22:** తెలంగాణ రాష్ట్రంలో బీసీలను అనుగదొక్కుతూ తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కల్లుగీత కార్మిక ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆదివారం చండూరు పట్టణ కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, పదేపదే రేవంత్ రెడ్డి తొక్కుకుంటూ ముఖ్యమంత్రి స్థాయికి ఎదగానని అంటున్నారని, కానీ ఆయన తొక్కుకుంటూ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను, కార్యకర్తలు అదేవిధంగా ఇప్పుడు తెలంగాణ ప్రజలను ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా బీసీలను అనుగదొక్కుతూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారని అన్నారు. ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన రోజు ఆరు గ్యారెంటీ ల పై సంతకం చేసి ఇప్పుడు తెలంగాణ ప్రజలను మహిళలను రైతులను విద్యార్థులను నయవంచన చేశారని, మోసాలకు, అబద్ధాలకు పెట్టిన పేరు కాంగ్రెస్ పార్టీ అన్నారు. 2024- 25 బడ్జెట్లో బీసీలకు 9000 కోట్లు కేటాయిస్తే ఖర్చుపెట్టిశీది మాత్రం 3000 కోట్లు అని అన్నారు. 2026- 27 బడ్జెట్లో 12000 కోట్లు కేటాయించారని అన్నారు. కానీ కామారెడ్డి డిక్లరేషన్ రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం బీసీలకు బడ్జెట్లో 20000 కోట్లు కేటాయిస్తామని ఇప్పుడు బీసీలను మోసం చేసి దగా చేసి కాంగ్రెస్ పార్టీ రాజమేలుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపారని, తెలంగాణ వచ్చిన కొత్తలో రాష్ట్ర బడ్జెట్ 60 వేల కోట్లు ఉందని,ఆదాయం 40 కోట్ల నుండి రాష్ట్రాన్ని రెండున్నర లక్షల కోట్ల ఆదాయానికి పెంచిన ఘనత కెసిఆర్ ది అన్నారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రాన్ని ఆగమాగం అధోగతి పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుంది. మహిళలకు 2500 ఇస్తారని మోసం చేసి, విద్యార్థులకు స్కూటీలు, వృద్ధులకు, వితంతులకు పింఛన్ పెంపు, రైతు బీమా, తులం బంగారం లాంటి పథకాలను ఇవ్వకుండా ప్రజలను. తొక్కడం, మోసం చేయడం తప్ప ఆయన చేసింది ఏమి లేదు అన్నారు. రేవంత్ రెడ్డి ముందు రాష్ట్రానికి వచ్చి ఆదాయాన్ని తొక్కరాని, సంక్షేమాన్ని పాతాళానికి తొక్కేశారని అన్నారు. అభివృద్ధిని అడ్రస్ లేకుండా తొక్కేశారనిమొత్తంగా ఆరు గ్యారెంటీలను, 420 హామీలను, దిక్కరహితాన్ని బడ్జెట్ సాక్షిగా తొక్కి పాతిపెట్టారని పేర్కొన్నారు. రాష్ట్ర వనరులను దోచుకున్న రాక్షసిని నెగటివ్ గ్రోత్ లోకి తోక్కారు. సీఎం అన్నదమ్ములు, బినామీలు, 30 శాతం కమిషన్ దక్కని ప్రతి ప్రాజెక్ట్ మీదకు తప్ప ఈ బడ్జెట్ ఎవరిని సంతృప్తి పరచలేదు. పల్లెపాలన సంక్షేమ రాజ్యంగా కొలువైన తెలంగాణను సంక్షోభ రాష్ట్రంగా మార్చిన పాపం బడ్జెట్ లో స్పష్టంగా కనిపించింది అని అన్నారు. ఇప్పటికే గురుకుల విద్య వ్యవస్థను కుప్పకూల్చి 170 మంది వరకు పిల్లలను బలితీసుకున్నారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాల గురించి ఏకైక లక్ష్యంతో ఇప్పటికే కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ నిలిపేశారు. ఇప్పుడు రైతుబంధుతోపాటు, రైతుబీమాను కూడా ఎగ్గొట్టే కుట్రకు తెరతీశారు. ఇందిరమ్మ కుటుంబ బీమా పేరిట ఉన్న పథకాలను ఊడగొట్టే కుతంత్రాలు. గతేడాది రైతుబీమాకు 1167 కోట్లు.. ఈ సారి గుండుసున్నా.. రైతుబంధుకు జీరో వాల్యూ.. రైతుబీమాకు జీరో వాల్యూ చేసేలా సర్కారు తీరు. రేవంత్ రెడ్డి ముందు రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని తొక్కారు. సంక్షేమాన్ని పాతాళానికి తొక్కేశారు. అభివృద్ధిని అడ్రస్ లేకుండా తొక్కిపారేశారు. మొత్తంగా ఆరు గ్యారెంటీలను, 420 హామీలను, డిక్లరేషన్లను బడ్జెట్ సాక్షిగా తొక్కి పాతిపెట్టారు. రాకెట్ వేగంతో దూసుకెళ్లిన రాష్ట్రాన్ని నెగిటివ్ గ్రోత్ లోకి తొక్కారు. సీఎం అన్నదమ్ములు, బినామీలు, 30 శాతం కమిషన్లు దక్కే ప్రభుత్వ పెద్దలకు తప్ప ఈ బడ్జెట్ ఎవరినీ సంతృప్తి పేర్చలేదు. పదేళ్లపాటు సంక్షేమ రాజ్యంగా కొనసాగిన తెలంగాణను సంక్షోభ రాష్ట్రంగా మార్చిన పాపం బడ్జెట్లో స్పష్టంగా కనిపించింది. నిరుద్యోగ భృతి కింద నెలకు 4 వేల చొప్పున హామీ ఇచ్చారు. ఇప్పటివరకు 28 నెలల్లో ఒక్కో నిరుద్యోగికి ప్రభుత్వం బాకీ పడిన మొత్తం 1.12 లక్షలు. బీసీలకు ప్రతి ఏడాది 20 వేల కోట్లు చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు ఖర్చుచేస్తామని దారుణంగా వెన్నుపోటు పొడుచారు. మూడో ఏడాది కలిపి 60 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా, అందులో సగం కూడా కేటాయించలేదు. ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి ఏకంగా 70 శాతం వరకు నిధులు తగ్గించి ఉసురు తీసారు. దళితబంధు స్థానంలో 12 లక్షలకు ఇస్తామన్న మాట దేవుడెరుగు ఉన్న సంక్షేమాన్ని సమాధి చేయడానికి ప్రయత్నిస్తున్నాడని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి, ఆ శాఖకు కూడా భారీగా బడ్జెట్లో కోతపెట్టడం క్షమించరాని నేరం. నత్త నడకగా డిండి ఎత్తిపోతల పనులు మునుగోడు దేవరకొండ సాగునీటి కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎత్తిపోతల నుంచి చర్లగూడెం ప్రాజెక్టు నిర్మాణం కోసం 90% పూర్తిచేసిన ఇంకా పనులు నత్త నడకన సాగుతున్నాయి. డిండి ఎత్తిపోతలకు 436 మీటర్ల ఎత్తు వద్ద నుంచి పట్టెం రిజర్వాయర్కు నీటిని సరఫరా చేయాలని నిర్ణయించారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో డిండి కాలువలకు 440 మీటర్ల ఎత్తు నుండి నీరు తీసుకురావాలని నిర్ణయించారని అన్నారు. దీనివల్ల మునుగోడుకు దేవరకొండకు చుక్క నీరు కూడా రాదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు పెద్దగోని వెంకన్న గౌడ్, కౌన్సిలర్లు సామ సుజాత యాదవ రెడ్డి, కొండ్రెడ్డి మధు, బోడ శ్రీకాంత్, ఇరిగి రామన్న, చొప్పరి దశరథ, పాలకూరి రాములు,ఇడికూడా నాగరాజు, రాపోలు జగదీష్, బోయపల్లి రమేష్, గండూరి జనార్దన్, కర్నాటి మల్లేష్, వీరమల్ల స్వామి, బోడ మోహన్ ,కట్కూరి సత్తయ్య, వర్కాల శ్రవణ్ రేవల్లి నరేష్, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ తరలించాలి ప్రజల ఆరోగ్యమైన లక్ష్యం


- పదవులు అనుభవించిన నాయకులు ముఖం చాటేసారు
- డంపింగ్ యార్డ్ తరలించకుంటే రానున్న రోజులలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది
- జెన్వాక్ట్ కంపెనీ వైస్ చైర్మన్.సామాజిక కార్యకర్త సబ్బని వెంకట్






**జమ్మికుంట మార్చి 22 (ప్రజావాణి):** హుజురాబాద్ క్లబ్ లో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని సిర్సపల్లిలో ఏర్పాటు చేసే డంపింగ్ యార్డ్ పై సామాజిక వ్యక్త జెన్వాక్ట్ కంపెనీ వైస్ చైర్మన్ సబ్బని వెంకట్ తీవ్రంగా ధ్వజమెత్తారు డంపింగ్ యార్డ్ తరలించాలి రాజకీయ నాయకులు ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేయాలి తప్ప, పదవులే లక్ష్యంగా పని చేయకూడదని హితవు పలికారు. ఈ ప్రాంతంలో పదవులు అనిపించిన నాయకులు అందరికీ, అనుభవిస్తున్న నాయకులందరికీ ప్రజలకు పర్యావరణంలో ఉప్పు చేపడుతుందని తెలుసు అయినప్పటికీ కూడా నిర్లక్ష్య వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ తరలింపుపై మొట్టమొదటిగా దిక్కర స్వరం వినిపించి, మా ప్రాంతానికి ముప్పు చేకూర్చకుండానే ప్రతి ఒక్క నాయకునికి తెలిపిన మా ప్రాంత బిడ్డ సబ్బని వెంకట్ కు మేమంతా అండగా ఉంటామని మా ప్రాంతం నుంచి డంపింగ్ యార్డ్ తరలించే వరకు మా పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమం లో సిర్సపల్లి సర్పంచ్ పోల్సాని రామ రావు,మాజీ సర్పంచ్ ఎడ్ల విజయ్ కుమార్,రాజపలీ సర్పంచ్ మల్లన, కందుగుల మాజీ ఉప సర్పంచ్ బెల్లి రాజయ్య, మాందాడి పల్లి సర్పంచ్ ఎల్లయ్య, రిటైర్డ్ టీచర్ పలకాల ఈశ్వర్ రెడ్డి తదితరులతో పాటు నియోజవర్గం నుండి వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రకటించిన పథకాలకు బడ్జెట్లో నిధులు శూన్యం




**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,పరిగి,మర్చి22:** పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రకటించిన పథకాలకు అధికారంలో వచ్చిన తర్వాత ఏ బడ్జెట్ లోను నిధులు సమకూర్చలేదని బిసి ఎస్సి సబ్ ప్లాన్స్ కు మరియు మైనారిటీలకు మరియు డిక్లరేషన్ల పేరుతో ప్రజలను మభ్య పెట్టారని దానికి ఇప్పటివరకు ఎటువంటి నిధులు ప్రకటించలేదని ఎన్నికలకు ముందు ప్రకటించిన విధంగా పెన్షన్లలో పెరుగుదల లేదు రైతు భరోసా అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం ఒకేసారి మాత్రమే ఇచ్చారని తెలియజేశారురాకంచెర్ల ఇండస్ట్రియల్ కారిడార్ సగమే పూర్తయిందని మోమిన్ పెట్ ఇండస్ట్రియల్ కారిడార్ కూడా ఖాళీగానే ఉందని అవి విడిచిపెట్టి కాలాపూర్ రాపోల్ పంట భూములను తీసుకొని రైతులను గోసపెడుతున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# ఆ ముగ్గురి బలిదానం -- 'ఇంక్విలాబ్' నినాధం

● కొర్ర శివ నాయక్

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం మర్చి 22** తమ కాలం కంటే ముందుండే వాళ్లను దార్శనికులంటాం. జీవిత కాలంలోనే అందరి అభిమానం చూరగొనగలిగిన వాళ్లను అగ్రనాయకులంటాం. సవాళ్లు,సమరాలలో ముందుండేవాళ్లను సాహసికులంటాం.ధన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించ గలిగిన వాళ్లను త్యాగులంటాం. చేయవలసిందేమిటో, ఎందుకో స్పష్టంగా చెప్పగలవాళ్లను సిద్ధాంతకారులంటాం.ఇందులో ప్రతి నిర్వచనమూ భగత్‌సింగ్‌కు వర్తిస్తుంది. భగత్‌సింగ్ అంటే శాండర్స్ (స్కాట్) హత్య,పార్లమెంటు లో బాంబు ప్రయోగం, ధైర్యంగా ఉరికంబమెక్కడం గుర్తుకురావచ్చు.నిజానికి నెత్తిమీద టోపీతో మన మనసులలో స్థిరపడిన భగత్‌సింగ్ ఇమేజికన్నా ఆయన ఉజ్వల జీవితం ఎన్నో రెట్లు విశిష్టమైనది, విప్లవాత్మకమైనది. ఆయన సమరశీల జీవితం, సమగ్ర అవగాహన, సంయమనం నిండిన ఆచరణ ఆ కాలానికి అనితర సాధ్యమైనవి. భగత్‌సింగ్(1907 సెప్టెంబర్ 27), సుఖదేవ్(1907 మే 15 పుట్టుక), రాజ్‌గురు(1908 ఆగష్టు 24)లను 1931 మార్చి 23నే ఉరితీసింది బ్రిటిష్ ప్రభుత్వం. అప్పటికి వారికి ఇరవై మూడేళ్లు మాత్రమే. ఆ బలిదానం దాదాపు వందేళ్లయినా ఇప్పటికీ ఆ వీరుల పేర్లు ప్రజలను ఉత్తేజపరుస్తూనే వున్నాయి.అవిభక్త పంజాబ్‌లోని పైసలాబాద్ జిల్లాలో పుట్టిన భగత్ సింగ్ తండ్రి కిషన్‌సింగ్,తల్లి విద్యావతి. ఆయన తండ్రి పినతండ్రి కూడా స్వాతంత్రోద్యమంతో సంబంధం వున్నవారే.ఇక సుఖదేవ్ కూడా పంజాబ్‌లోని లూధియానా సమీపంలో రామ్‌లాల్ థాపర్, రాల్లిదేవిలకు జన్మించారు. పూనేలో పుట్టిన రాజ్‌గురు తండ్రి హరినారాయణ అతని బాల్యంలోనే చనిపోగా తల్లి పార్వతీదేవి పెద్దకుమారుడు దినకర్ సాయంతో అతన్ని పెంచి పెద్దచేసింది. స్వాతంత్రోద్యమ ప్రభావంతో వీరంతా చిన్నప్పుడే చైతన్య వంతమైన భావాలు అలవర్చుకున్నారు. వారిని అర్థం చేసుకోవాలంటే స్వాతంత్రోద్యమ క్రమాన్ని పరిశీలించాలి. ఇప్పటికీ వర్తించే పాఠాలు తీసుకోవాలి.దక్షిణాఫ్రికాలో వివక్షతకు వ్యతిరేకంగా సత్యాగ్రహం నడిపి అనుభవం గడించిన గాంధీజీ 1915లో స్వదేశానికి తిరిగొచ్చారు.రైతులు,కార్మికుల కొన్ని సమస్యలపైన సత్యా గ్రహాలు చేసి ఫలితాలు సాధించారు. అవి ప్రజలను చేరువచేశాయి.అలాంటిస్థితిలో నిరంకుశ రౌలట్ చట్టాన్ని వ్యతిరేకించాలని ఆయన పిలుపు నిచ్చారు.ఆ సందర్భంగానే 1919 ఏప్రిల్ 17న పరమ దుర్మార్గమైన జలియన్ వాలాబాగ్ మారణహోమం జరిగింది.దీనిపై తీవ్ర నిరసన రగుల్కొంది.అదే ఏడాది నవంబర్‌లో టర్కీలో ఖలీఫాను కూలదోయడం ముస్లింలకు చాలా ఆగ్రహం కల్గించడంతో గాంధీజీ "ఖిలాఫత్" ఉద్యమానికి పిలుపునిచ్చారు.ఆ ఉద్యమంలో మొదటిసారిగా హిందూ ముస్లింలు భుజంభుజం కలిపి పాల్గొన్నారు.1922 నవంబర్‌లో వేల్సు యువరాజు రాకకు నిరసన కార్యక్రమాలపై జరిగిన కాల్పుల్లో ముగ్గురు మృతి చెందారు.దానిపై పెద్దఎత్తున సత్యాగ్రహోద్యమానికి గాంధీజీ



పిలుపు నిచ్చారు.ఆ పోరాటం సందర్భంలో చౌరీచౌరాలో పోలీసుల దుర్మార్గాలపై ఆగ్రహించిన రైతులు వారిని సజీవ దహనం చేశారనే కారణంగా గాంధీజీ ఉద్యమాన్ని హఠాత్తుగా విరమించడం ప్రజలను నిరుత్సాహానికి గురిచేసింది.నిరుత్సాహాన్ని సాకుగా చూపి మితవాదులు బ్రిటీష్ ప్రభుత్వ రాయితీలు ఉపయోగించుకోవాలంటూ స్వరాజ్యపార్టీగా ఏర్పడ్డారు.దాన్ని ఆమోదించలేని యువకులు అనేకమంది విప్లవమార్గం వైపు ఆకర్షితులయ్యారు. 1924లో అలాంటివారు కాన్పూర్‌లో సమావేశమై హిందూస్థాన్ రిపబ్లికన్ ఆర్మీని స్థాపించారు.1925 ఆగష్టులో కాకోరి దగ్గర రైలును నిలిపివేసి సంపద కొల్లగొట్టారు. అందులో పాల్గొన్న నలుగురిని ఉరితీయగా 17మంది యావజ్జీవ శిక్షకు గురయ్యారు. ఒక్క చంద్రశేఖర్ ఆజాద్ మాత్రం తప్పించు కోగలిగారు.1920–25లోనే దేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి అంకురార్పణ జరిగింది.కాంగ్రెస్ నాయకత్వం ప్రజల సమరశీలతకు తగినట్లు స్పందించని స్థితిలో మత తత్వశక్తులు చెలరేగాయి.ముస్లింలీగ్–హిందూ మహాసభ ప్రజల ఐక్యతకు గండికొట్టాయి.వీటన్నిటి పైనా భగత్‌సింగ్ పరిశీలన జరుపుతూనే వున్నారు 1928నాటికి కాంగ్రెస్ మళ్లీ పన్నుల నిరాకరణోద్యమానికి పిలుపు నిచ్చింది.అదే అక్టోబర్‌లో హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీ భగత్‌సింగ్,చంద్రశేఖర్ ఆజాద్,శివవర్మ, సుఖదేవ్ తదితరుల నాయకత్వాన ఏర్పడింది. పేరు మార్పు కూడా భగత్ సింగ్ సూచనపై జరిగిందే.మత రాజకీయాలతో ఏ మాత్రం ప్రమేయం వుండరాదని తొలి విధానంలోనే స్పష్టం చేశారు. అంతకుముందు కాలంలో దుర్గాదేవి ముందు రక్త ప్రమాణంతో సహా జాతీయ విప్లవకారుల మార్గం ఆవేశ ప్రధానంగా ఉండేది. దాన్ని సంఘటిత పరిచి దానికి ఒక ఏక రూపతను, భావ స్పష్టతను కలిగించారు.భగత్‌సింగ్‌కు దేశ స్వాతంత్ర్యం అధికార మార్పిడితోనే పూర్తికాదని బాగా తెలుసు.దానికోసం పోరాడేందుకు అహింసను మంత్రంగా వల్లించడమూ మార్గం కాదు. అలా అని ఆయన వ్యక్తిగత హింసకే పట్టం కట్టాలని అనుకోలేదు.అతి చిన్న వయసు లోనే అపారమైన అధ్యయనం చేసిన ఆయన భారత ప్రజల విమోచనకు సోషలిజమే మార్గమన్న అవగాహనకు వచ్చాడు. హిందుస్తాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీగా ఏర్పరచారు.

అక్టోబర్ విప్లవానికి స్వాగతం పలికాడు.అక్కడ లెనిన్ అనుసరించిన రాజకీయ వ్యూహాలను లోతుగా అధ్యయనం చేశాడు. అందుకు విప్లవానికే అంకితమైన కార్యకర్తలు ఉండాలని ప్రతిపాదించారు. భారత కమ్యూనిస్టు పార్టీ కూడా బలపడని రోజులలోనే భగత్‌సింగ్ అంతటి పరిపక్వత ప్రదర్శించడం అపూర్వమే. హెచ్ఎస్ఆర్ఏ ఏర్పడిన మరుసటి నెలలోనే అంటే 1928 అక్టోబర్‌లో సైమన్ కమిషన్ పర్యటనకు నిరసనగా దేశమంతటా సైమన్ గోబ్యాక్ ఉద్యమం నడిచింది. లాహోర్‌లో ఆ ప్రదర్శనకు నాయకత్వం వహిస్తున్న లాలా లజపతి రాయ్ పై పోలీసులు క్రూరంగా లాఠీచార్జికి పాల్పడ్డారు.లాలాజీ భగత్‌సింగ్‌కు రాజకీయ గురువుకూడా.ఆ దెబ్బలతో ఆయన కొద్ది రోజులలోనే చనిపోవడం వారిని ఆగ్రహోద్రోగులను చేసింది.లాఠీచార్జికి కారుకుడైన సాండర్స్‌ను భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు చంపేశారు.ఒక వ్యక్తిని చంపాల్సి వచ్చినందుకు బాధపడుతున్నా అమానుషాన్ని ప్రతిఘటించేందుకు చంపాల్సి వచ్చిందని పోస్టర్ కూడా వేశారు.త్యాగం,సాహసం రెండురకాలని అంటూ ఉరికంబమెక్కడం కంటే చివరి వరకూ ప్రజల కోసం పనిచేయడం లోనే అత్యధిక త్యాగం ఉన్నదని చెప్పడం ఆయన నమ్రతకు వాస్తవికతకు నిదర్శనం.తనను ఉరితీస్తారని తెలిసిన తర్వాత కూడా పుస్తకాలు ఆపకుండా చదవడమేకాదు -- ఫలానా గ్రంథాలయంలో ఫలానా పుస్తకం దొరుకుతుంది తెచ్చిపెట్టమని మిత్రులకు ఉత్తరం రాయడం చూస్తే ఆయన వ్యక్తిత్వం ఎంత దృఢమైందో అర్థమవుతుంది.జైలు సూపరింటెండెంట్ ఒకసారి సహచరులకు చివరిసారిగా భగత్‌సింగ్‌ను కలుసుకునే అవకాశం కలిగించాడు. వారిలో ఒకరైన జయదేవ్ కపూర్ 'సర్దార్, నీవు చనిపోవడానికి ఇక సిద్ధంగా వున్నావు. ఇందుకు నీవేమీ విచారించడం లేదా?' అని అడిగితే, దానికాయన బిగ్గరగా నవ్వి 'విప్లవ పథంలో అడిగిడునప్పుడే నా ప్రాణాలర్పించి దేశమంతటా ఇంక్విలాబ్ జిందాబాద్, విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని వ్యాపింపచేయగలిగితే జీవితం ధన్యమైపోతుందనుకున్నాను. ఈనాడు జైలుగదిలో కూర్చున్నప్పటికీ కోట్లాది మన ప్రజల నుండి వెలువడుతున్న ఆనినాదాన్ని వినగలుగు తున్నాను.ఈ నానినాదం స్వాతంత్ర్య సంగ్రామాన్ని ఉద్దీపింప చేసే శక్తిగా, సామ్రాజ్యవాదులను చివరివరకూ దెబ్బతీస్తూనే ఉంటుందనే నమ్మకం నాకుంది. ఇంత చిన్న జీవితానికి ఇంతకన్నా మరేం కావాలి?' అన్నాడు.ఆయనతో పాటు సుఖదేవ్,రాజ్‌గురు ఉరికంబాలెక్కగా వారికి ఎంతో ప్రియమైన చంద్రశేఖర్ ఆజాద్ కొంతకాలం తర్వాత పోరాటంలో మరణించారు.1931 మార్చిలో కుదిరిన గాంధీ–ఇర్విన్ ఒడంబడిక ప్రకారం రాజకీయ ఖైదీలు విడుదల చేయబడ్డారు.కాని భగత్‌సింగ్, సుఖ్‌దేశ్,రాజ్‌గురుల ఉరిశిక్ష రద్దుపై గాంధీజీ పట్టుబట్టక పోవడం ప్రజలకు చాలా ఆగ ఇప్పటికీ భగత్‌సింగ్ బృందాన్ని తల్చుకుంటేనే విప్లవోత్తేజం మదిలో నిండుతుంది. స్వాతంత్రోద్యమ క్రమంలో వచ్చిన నినాదాలన్నిటిలోకి సంపూర్ణమైంది, ఇంకా సాధించ వలసింది అదే– ఇంక్విలాబ్ జిందాబాద్.(మార్చి 23 భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు ఉరితీయబడిన రోజు)

# గెలుపే టార్గెట్: పూండిలో టీడీపీ కీలక వ్యూహ సమావేశం

**వజ్రపుకొత్తూరు, మార్చి 22 (ప్రజా వాణి):** శ్రీకాకుళం జిల్లా, వజ్రపుకొత్తూరు మండలం, పూండిలో, పలాస ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు, రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయి వ్యూహాలకు పదును పెట్టింది.! ఈ రోజు పూండి క్లస్టర్ మరియు యూనిట్, బూత్ లెవెల్ స్థాయి నాయకులతో పదవ క్లస్టర్ ఇంచార్జ్ గోవింద పాపారావు అధ్యక్షతన కీలక సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు మరియు వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ పాల్గొన్నారు..! ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గౌతు శిరీష అమ్మ నిర్దేశం మేరకు, ప్రతి నాయకుడు మరియు కార్యకర్త బూత్‌ల వారీగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మన పార్టీకి దూరంగా ఉన్న వారిని గుర్తించి, గత ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ, వారిని మన వైపు మొగ్గు చూపేలా చేయాలని, ప్రతి ఇంటి తలుపు తట్టి, ప్రజల సమస్యలు తెలుసుకుని, వారికి అండగా నిలవాలని, ఆయన చూచించారు. ఇప్పుడు మనం అభివృద్ధి చెయ్యాల్సిన పనులు త్వరగా కంప్లీట్ చేసి, ఇంకా అందాల్సిన సంక్షేమ అభివృద్ధి పథకాలు, కొన్ని అందని ప్రత్యేక పంచాయతీలు, గ్రామాలు గుర్తించి, వారికి కూడా అన్ని సంక్షేమ పథకాలు చేకూరేలా చెయ్యాలని పిలుపునిచ్చారు.! తర్వాత ముఖ్యముగా పై టీడీపీ యాప్ డౌన్లోడ్ చేసి మనం చేసిన ప్రతి



ప్రోగ్రాం అందులో అప్లోడ్ చెయ్యాలని చెప్పారు.రానున్న ఎన్నికల్లో గెలుపునకు ఈ సమావేశం అత్యంత కీలకమని ఆయన ప్రాధాన్యతనిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న క్లస్టర్ మరియు యూనిట్, మరియు బూత్ కన్వీనర్లు, కో–కన్వీనర్లు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ వ్యూహాన్ని క్షేత్రస్థాయిలో ఎలా అమలు చేయాలనే దానిపై విస్తృతంగా చర్చించారు..!

# ఉపాధి హామీ పనులపై గోవిందపురంలో సోషల్ ఆడిట్



**వజ్రపుకొత్తూరు, మార్చి 22 (ప్రజా వాణి):** శ్రీకాకుళం జిల్లా, వజ్రపుకొత్తూరు మండలం, గోవిందపురం పంచాయతీలో గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి గౌతు శిరీషమ్మ ఆదేశాలు మేరకు నిర్వహించిన ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి శ్రీ కర్ని రమణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అమలు అవుతున్న ఉపాధి హామీ పనులను, వాటి నాణ్యతను, ఖర్చుల వినియోగాన్ని సమీక్షించారు. కార్మికులకు అందుతున్న వేతనాలు, పనుల పారదర్శకత, లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలపై అధికారులు మరియు ప్రజలతో కలిసి చర్చించారు.ఈ సందర్భంగా పుచ్చ ఈశ్వరరావు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న శ్రామికులు ఉపాధి పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని



అన్నారు. ప్రతి రూపాయి సరైన విధంగా వినియోగం కావాలని, పనుల్లో నాణ్యత ఉండాలని అధికారులకు సూచించారు.అలాగే కర్ని రమణ మాట్లాడుతూ, గ్రామ ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సోషల్ ఆడిట్ ద్వారా పారదర్శకత పెరిగి, అవినీతి తగ్గుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నారాయణరావు, సెక్రటరీ శరత్, ఉపాధి శ్రామికులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# అన్న ప్రసాద వితరణ చేసిన నల్లాల ఓదెలు - భాగ్యలక్ష్మి దంపతులు







**(మన ప్రజావాణి), మందమర్రి:** పట్టణంలోని పాలచెట్టు పంచముఖి హనుమాన్ దేవాలయంలో ఆదివారం పట్టణంలోని హనుమన్ మాలధారణ స్వాములకు మాజీ ప్రభుత్వ విప్ చెన్నూరు, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఆయన సతీమణి, మాజీ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ముందుగా పంచముఖ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు నల్లాల ఓదెలు - భాగ్యలక్ష్మి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, పుణ్య ఆశీర్వచనం అందజేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు మాట్లాడుతూ, స్వామివారి కృపాకటాక్షాలతో ఆరోగ్యంగా ఉన్నన్ని రోజులు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని వేడుకున్నారు. అన్న ప్రసాద్ వితరణ సందర్భంగా నల్లాల ఓదెలు - భాగ్యలక్ష్మి దంపతులు స్వయంగా స్వాములకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు కృష్ణ చైతన్య ఆచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ మాలదారులు పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణకు శ్రీకారం -- మంత్రి వివేక్ వెంకటస్వామి



**మందమర్రి, మార్చి 22,(మన ప్రజావాణి)**మందమర్రి పట్టణ అభివృద్ధికి మరో ముఖ్యమైన అడుగు పడింది. పట్టణంలో రూ.2 కోట్ల 31 లక్షల వ్యయంతో చేపట్టనున్న మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులకు రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణాలలో పర్యావరణ సౌందర్యాన్ని పెంపొందించడమే కాకుండా ప్రజలకు విశ్రాంతి, వినోదం కలిగించే ప్రదేశాలను అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధితో స్థానిక ప్రజలకు ఉదయం, సాయంత్రం వేళల్లో సేదతీరే సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

# వేసవిలో శరీరానికి ఐరన్ లభించాలంటే.. ఈ ఆహారాలను తీసుకోవాలి..

ఇనుము మనిషి శరీరానికి అత్యంత అవసరమైన ఖనిజం. ఇది హిమోగ్లోబిన్ తయారీలో కీలక పాత్ర పోషిస్తుంది. హిమోగ్లోబిన్ రక్తం ద్వారా ఆక్సిజన్‌ను శరీరమంతా చేరవేయడానికి సహాయపడుతుంది. శరీరంలో ఇనుము సరిపడినంత ఉండటం వల్ల శక్తి స్థాయిలు, మెదడు పనితీరు మెరుగ్గా ఉంటాయి. ఇనుము లోపం వల్ల అనీమియా అనే సమస్య ఏర్పడుతుంది. ఈ సమస్య భారతీయ మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. దీని వల్ల అలసట, బలహీనత, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. అలాగే శరీరంలోని పలు ముఖ్యమైన ప్రక్రియలకు కూడా ఇనుము అవసరం. ఇనుము స్థాయిని పెంచుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం అత్యంత ప్రభావవంతమైన మార్గం. ఆహారాల్లో హీమ్ ఐరన్ (జంతు ఆహారాల్లో), నాన్–హీమ్ ఐరన్ (మొక్కల ఆహారాల్లో) అనే రెండు రకాల ఐరన్ లభిస్తాయి. ఈ రెండింటినీ సమతుల్యంగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన ఇనుము అందుతుంది. వేసవిలో ఐరన్ ను అందించే అనేక భారతీయ ఆహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి.దానిమ్మ పండ్లు, బీట్ రూట్.. వేసవిలో ఐరన్ ను పెంచుకోడానికి దానిమ్మ పండు మంచి ఎంపిక. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, ఇనుము, ఫైబర్, పొటాషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జీర్ణక్రియను సులభతరం చేయడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. పాలకూర కూడా ఇనుముకు మంచి వనరు. ఇది నాన్–హీమ్ ఐరన్ కలిగి ఉండటంతో శరీరానికి ఉపయోగపడుతుంది. దీనిని సలాడ్లు, పప్పు లేదా స్మూతీల రూపంలో తీసుకోవచ్చు. బీట్‌రూట్ రక్త ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది రెడ్ బ్లడ్ సెల్స్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని సలాడ్ లేదా రైతా రూపంలో తీసుకోవచ్చు. పప్పులు, శనగలు వంటి ఆహారాలు కూడా మంచి ఐరన్ వనరులు. ఇవి శాకాహారులకు ఉత్తమమైన ఎంపికగా నిలుస్తాయి, రోజువారీ ఆహారంలో సులభంగా చేర్చుకోవచ్చు. పుచ్చకాయలో ఇనుము తక్కువగా ఉన్నప్పటికీ, వేసవిలో శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఇది దాహాన్ని తీర్చడంలో కూడా సహాయపడుతుంది. బెల్లం సహజంగా ఇనుము అందించే ఆహారం. చక్కెరకు బదులుగా కొద్దిగా బెల్లం తీసుకోవడం వల్ల శరీరానికి కొంత ఇనుము లభిస్తుంది. అయితే దీనిని మితంగా మాత్రమే తీసుకోవాలి.మునగ ఆకులు, విటమిన్ సి..మునగలో ప్లాంట్–బేస్డ్ ఐరన్ అధికంగా ఉంటుంది. ఇందులో విటమిన్ సి కూడా ఉండటంతో ఐరన్ శోషణను మెరుగుపరుస్తుంది. అందువల్ల ఇది ప్రత్యేకంగా ఉపయోగకరమైన ఆహారమని చెప్పవచ్చు. ఇవే కాకుండా గింజలు, విత్తనాలు, పూర్తి ధాన్యాలు, చేపలు, డ్రై ఫ్రూట్స్ కూడా ఐరన్ మంచి వనరులుగా పరిగణించబడతాయి. ఈ ఆహారాలను తీసుకోవడంతోపాటు ఐరన్ శోషణను మెరుగుపరచడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. హీమ్, నాన్–హీమ్ ఐరన్ రెండింటినీ కలిపి తీసుకోవడం మంచిది. అలాగే విటమిన్ సి ఉన్న ఆహారాలను ఐరన్ ఉన్న భోజనంతో తీసుకుంటే శరీరం ఐరన్‌ను సులభంగా గ్రహిస్తుంది. అదేవిధంగా టీ, కాఫీ, కాల్షియం వంటి పదార్థాలను ఐరన్ ఉన్న భోజనంతో కలిసి తీసుకోవడం నివారించాలి, ఎందుకంటే ఇవి ఐరన్ శోషణను తగ్గిస్తాయి. వేసవిలో ఈవిధంగా సరైన ఆహారం, మంచి అలవాట్ల ద్వారా శరీరంలో ఇనుము స్థాయిని సులభంగా పెంచుకోవచ్చు. ఇది ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# హామీల అమలుకే నిధులు లేవు.. మూసీ ప్రక్షాళనకు డబ్బులు ఎక్కడి



**హైదరాబాద్, మార్చి 22:** మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు స్పష్టం చేశారు. మూసీ నదిని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లు కూల్చి వేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. ఆదివారం హైదరాబాద్ సోమాజిగూడలోని ఓ హోటల్‌లో మూసీ పునరుజ్జీవం - వాస్తవాలు అంశంపై టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు అధ్యక్షతన చర్చా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంచందర్ రావు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల అమలుకే నిధులు లేవంటున్నారని.. మరి మూసీ ప్రక్షాళనకు డబ్బులు ఎక్కడి నుంచి వసాయని ఆయన సందేహం వ్యక్తం చేశారు. మూసీ నది ప్రక్షాళన అంశంపై ఇప్పటికే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అగ్రనేతల వైఖరి తెలియజేశారన్నారు. గతంలో తాము గండిపేట నీళ్లు తాగుతున్నామని గొప్పగా చెప్పుకునే వాళ్లమని పేర్కొన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ జనాభా పెరుగుతోందని తెలిపారు. రాను రాను మం చినీరు కలుషితమవుతున్నాయని చెప్పారు. అన్ని నాలాలు పొంగుతుంటాయని పేర్కొన్నారు. ప్రస్తుతం మూసీ నది నీరు చూస్తే.. ఇవేనా మనం తాగిందని అనుకుంటామన్నారు. వికారాబాద్‌లో మొదలైన మూసీ నది.. గండిపేట, నల్గొండ ద్వారా కృష్ణా నదిలో కలుస్తుందని చెప్పారు. ఈ నది వల్ల నల్గొండ, హైద్రాబాద్‌లలో ప్రవహించే ప్రాంతాల్లో పంటలు కలుషితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే డెవలప్‌మెంట్ లేదని గుర్తు చేశారు. 60 ఏళ్ల పాటు పాలించినప్పుడు మూసి నదిని ఎందుకు ప్రక్షాళన చేయలేదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు నిప్పులు చెరిగారు. మూసీ సుందరీకరణ విధానానికి బీజేపీ వ్యతిరేకం: వెదిరె శ్రీరాం మూసీ నది మన అందరిదని.. దాని వెంట జీవించే ప్రజల జీవ నాధారంతోపాటు వారి భవిష్యత్తుతో ముడిపడి ఉందని మహారాష్ట్ర ప్రభుత్వ నీటి సలహాదారు వెదిరె శ్రీరాం వివరించారు. మూసీ సుం దరీకరణకు బీజేపీ సపోర్ట్ చేస్తుందని తెలిపారు. కానీ మూసీ సుందరీకరణ చేసే విధానాన్ని మా త్రం బీజేపీ వ్యతిరేకి స్తుందన్నారు. మూసీ ప్లాని ంగ్ సరిగా లేదని.. ప్లానింగ్ సరిగా లేకపోతే బాధాకరంగా మిగిలి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం చాలా గొప్పదని.. చాలా జీవనదులున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మూసీలో చేపలు జీవించినపుడు.. మనుషులు ఈత కొట్టినపుడు.. మూసీ నదిని సుందరీకరణ చేయాలని ప్రభుత్వానికి సూచించారు. అన్ని డిపార్ట్‌మెంట్స్ వారితో కలిసి పని చేస్తేనే మూసీ ప్రక్షాళన విజయవంతం అవుతుందని వెదిరె శ్రీరామ్ అభిప్రాయపడ్డారు. అన్ని రాష్ట్రాల్లో నదుల ప్రక్షాళన జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రూ.160 కోట్ల డీపీఆర్‌తో ఏం చేస్తున్నారో తెలియడం లేదని సందేహం వ్యక్తం చేశారు. తాము తయారు చేసిన మూసీ మొదటి డీపీఆర్ ఇవ్వమంటే తమ అధ్యక్షుడు అనుమతితో ఉచితంగానే ఇచ్చేస్తామని పేర్కొన్నారు. మూసీ మిడిల్ పాయింట్ నుండి రెండు వైపులా 100 మీటర్ల మేర బఫర్ జోన్ అంటున్నారని తెలిపారు. మూసీకి రెండు వైపులా గోడ నిర్మించడం సరికాదన్నారు. ప్రొటెక్టెడ్ జోన్‌లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని వెదిరె శ్రీరామ పేర్కొన్నారు. వార్నింగ్, రెగ్యులేటరీ జోన్ నిర్మాణాలు ఉండవచ్చని తెలిపారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) మార్గదర్శకాలను మూసీ డీపీఆర్‌కు ఎట్లా అమలు చేస్తారన్నది మాత్రం డీపీఆర్‌లో లేదన్నారు. మూసీ వద్ద 55 కిలోమీటర్ల పార్క్ అవసరమా? అని ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ వాసులు.. ప్రొటెక్టెడ్ జోన్‌లో లేరన్నారు. వార్నింగ్ జోన్లో వారిని ఖాళీ చేయించాల్సిన అవసరం లేదని చెప్పారు. మూసీ డీపీఆర్‌లో స్పష్టత లేదన్నారు. స్టేక్ హోల్డర్స్ పార్టిసిపేషన్ లేనిదే ఇలాంటి ప్రాజెక్ట్స్ ముందుకు వెళ్లవన్నారని వెదిరె శ్రీరామ్ తెలిపారు. వాటర్ క్వాలిటీతోనే ఏదైనా సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. డీపీఆర్‌లో కీ పెర్ఫార్మెన్స్ ఏమిటనేది లేదని చెప్పారు. దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో 5 కిలోమీటర్లకు 4,200 మీటింగ్స్ పెట్టారని.. మరి మూసీ ప్రక్షాళనకు ఎన్ని మీటింగ్స్ పెట్టారంటూ ప్రభుత్వాన్ని ఆయన సూ టిగా ప్రశ్నించారు. సబర్మతికి రూ.1,100 కో ట్లు ఖర్చు అయితే రూ.1,500 కోట్లు రెవిన్యూ వస్తుందంటూ వెదిరె శ్రీరాము గుర్తు చేశారు.

## బిల్డింగ్ రూల్స్‌లో కీలక మార్పులు చేసిన ప్రభుత్వం



**హైదరాబాద్, మార్చి22 :** బిల్డింగ్ రూల్స్‌లో తెలంగాణ ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. టీడీఆర్ వినియోగంపై రేవంత్‌రెడ్డి సర్కార్ కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. 21 మీటర్లకు పైగా ఉన్న భవనాలను హైరైజ్‌గా గుర్తించింది. 750 నుంచి 2000 చదరపు మీటర్ల ప్లాట్లలో 18 నుంచి 21 మీటర్ల భవనాలకు టీడీఆర్ తప్పనిసరిగా చేసింది. నాన్ హైరైజ్ బిల్డింగ్స్‌కు టీడీఆర్ ద్వారా సెట్‌బ్యాక్ సడలింపులు చేసింది. హైరైజ్ భవనాల్లో 10 శాతం వరకు సెట్‌బ్యాక్ రిలాక్సేషన్‌కు అనుమతి ఇచ్చింది. 2000 చదరపు మీటర్లకు పైగా ప్లాట్లలో అదనపు అంతస్తులకు అవకాశం కల్పించింది. 40 ఫీట్ రోడ్ వద్ద 3 అదనపు అంతస్తులకు తెలంగాణ సర్కార్ అనుమతి ఇచ్చింది. 60 ఫీట్ రోడ్ వద్ద 4 అదనపు అంతస్తులకు అనుమతిచ్చింది. 80 ఫీట్ రోడ్ వద్ద 5 అదనపు అంతస్తులకు అనుమతి ఇచ్చింది. 10 అంతస్తులకు పైగా భవనాల్లో టీడీఆర్ వినియోగాన్ని తప్పనిసరి చేసింది. 20 అంతస్తులకుపైగా ఉన్న భవనాలకు 5 శాతం టీడీఆర్ లోడింగ్ కల్పించింది. బిల్డింగ్ అనుమతి సమయంలో 50 శాతం టీడీఆర్ సమర్పణ తప్పనిసరి చేసింది. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌కు ముందు మిగతా 50 శాతం టీడీఆర్ సమర్పణ తప్ప నిసరి అని తెలంగాణ సర్కార్ స్పష్టం చేసింది.

## బడ్జెట్ కేటాయింపులపై బీఆర్ఎస్ ఆగ్రహం




**హైదరాబాద్:** ఈనెల 20న తెలంగాణ బడ్జెట్-2026ను కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క రూ.3.24లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అయితే, ఈ బడ్జెట్ కేటాయింపులపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నేతలు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉద్యోగులు, నిరుద్యోగులు సహా మహిళలకు మట్టుండిచెయ్యి చూపించారని ఆగ్రహించారు. గొప్పగా చెప్పుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సరైన నిధులు కేటాయించలేదని విమర్శలు గుప్పించారు. తాజాగా బీఆర్ఎస్ పార్టీ సైతం బడ్జెట్ కేటాయింపులపై మరోసారి విమర్శలు గుప్పించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ఈ బడ్జెట్‌లో కూడా ఆరు గ్యారెంటీలకు ఘోరీ కట్టారని, డిక్లరేషన్లకు పాతర వేశారని, సంక్షేమ పథకాలకు సమాధి కట్టారంటూ మండిపడింది. మోసకారి కాంగ్రె స్‌ను నిలదీయాలంటూ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. మహిళలకు రూ.2500, విద్యార్థినులకు స్కూటీలు, తులం బంగారం ఇస్తామని గుండు సున్నా బీఆర్ఎస్ ఆగ్రహించింది.

## పంజాగుట్టలో ఘోర ప్రమాదం: బాల్కనీ కూలి తండ్రీకొడుకుల మృతి




**హైదరాబాద్, మార్చి22 :** హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ విషాదకర ఘటన నగరంలోని పాత అపార్ట్‌మెంట్ల భద్రతపై ఆందోళన కలిగిస్తోంది. ఒకే కుటుంబానికి చెందిన తండ్రీకొడుకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. హైదరాబాద్, కుందన్‌బాగ్‌లోని శ్రీవాత్స అపార్ట్‌మెంట్‌లో జరిగిన ప్రమాదం పెను విషాదాన్ని నింపింది. మూడవ అంతస్తులో బాల్కనీ పొడిగింపు పనులు జరుగుతుండగా ఐరన్ రాడ్ స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ఇద్దరు ఎలక్ట్రీషియన్లు మరణించగా, అపార్ట్‌మెంట్ యజమాని పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలేం జరిగిందంటే..? పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కుందన్‌బాగ్‌లోని శ్రీవాత్స అపార్ట్‌మెంట్‌లో మూడవ అంతస్తులో నివసించే ద్వారక ప్రసాద్ ఇంట్లో ఎలక్ట్రికల్ పనులు చేయడానికి తండ్రీకొడుకులైన దేవిదాస్, వివేక్ వచ్చారు. ఐరన్ రాడ్లతో నిర్మించిన బాల్కనీలో కూర్చుని యజమాని ద్వారక ప్రసాద్‌తో పనుల గురించి మాట్లాడుతుండగా, అకస్మాత్తుగా ఆ ఐరన్ రాడ్ స్లాబ్ కుప్పకూలింది. బాల్కనీతో పాటు ముగ్గురూ మూడవ అంతస్తు నుంచి నేరుగా కింద పడిపోయారు. వర్కర్ వివేక్ ఘటనా స్థలంలోనే మరణించగా, తండ్రి దేవిదాస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. యజమాని ద్వారక ప్రసాద్ ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసుల దర్యాప్తు.. పంజాగుట్ట పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. నిర్మాణ లోపాలు లేదా పాతబడిన ఇనుప రాడ్ల తుప్పు పట్టడం వల్ల ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. బాల్కనీ పొడిగింపు చేసేటప్పుడు పాత నిర్మాణానికి, కొత్తగా వేసే ఐరన్ రాడ్లకు మధ్య పట్టు సరిగా లేకపోవడం ఈ ఘటనకు ప్రధాన కారణం కావచ్చని పంజాగుట్ట పోలీసులు తెలిపారు.

## 'మీకు ఇందిరమ్మ ఇల్లు వచ్చిందిగా - రూ.5 వేలు కట్టండి - లేదంటే మీ పేరు తొలగిస్తాం' : లబ్ధిదారులకు ఫోన్ కాల్స్




**హైదరాబాద్ :** ౦తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండాలని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించింది. కానీ కొన్ని చోట్ల ఇళ్ల పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. మరోవైపు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరికొందరు మాత్రం పేద ప్రజల నుంచి డబ్బు డిమాండ్ చేస్తున్నారు. ఇలాంటి ఘటనే హుజూర్‌నగర్‌లో చోటు చేసుకుంది. రూ.5,000 ఇస్తేనే జాబితాలో మీ పేరు : "హలో మీకు ఇందిరమ్మ ఇల్లు వచ్చింది కదా? దీనికి మీరు రూ.5,000 చెల్లించకపోతే ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో నుంచి మీ పేరు తొలగిస్తారు" అంటూ ఓ మహిళ నుంచి సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన ఓ పేద మహిళకు ఫోన్ చేశారు. దీంతో అవాక్కైన ఆ మహిళ మీరు ఎవరండి అని అడగగా అవతల ఉన్న మహిళ "నేను ఎవరో తరువాత చెబుతాను. మొదట మీ దగ్గరికి ఒకరు వస్తారు. వారికి రూ.5,000 ఇవ్వు" అని మరోసారి చెప్పింది. ఈసారి పేద మహిళ తన వద్ద పైసలు లేవని, అయినా మీరు ఎవరో చెప్పకుండా పైసలు ఎలా ఇస్తామని అడిగింది. "అయితే సరే ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో మీ పేరు తొలగిస్తాం" అంటూ బెదిరించి కాల్ కట్ చేసింది. ఇలాంటి ఫోన్ కాల్స్? హుజూర్‌నగర్‌లో పలువురు మహిళలకు వస్తున్నాయని పలువులు అంటున్నారు. కొందరు రూ.5,000 ఇచ్చుకోలేమంటూ కొద్ది మొత్తంలో ఇచ్చుకున్న వారు కూడా ఉన్నట్లు సమాచారం. పేద ప్రజల ఆందోళన : హుజూర్‌నగర్‌లోని రామస్వామి గుట్ట వద్ద కట్టించిన ఇందిరమ్మ ఇళ్లకు ఇటీవల 805 మంది లబ్ధిదారులను అధికారులు ఎంపిక చేశారు. వీరిలో కొందరిని దళారులు పట్టి పీడిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మరికొందరు ఇలా ఫోన్లు చేసి నగదు అడుగుతుండటంతో వీరు ఎవరో అర్థం కాక పేద మహిళలు ఆందోళన చెందుతున్నారు. "మీ పేర్లు తొలగిస్తున్నాంఅడుగుతుండటంతో వీరు ఎవరో అర్థం కాక " అని చెబుతున్న ఆ మహిళ నిజంగా తమ పేర్లను తొలగిస్తుందా? అని ఆందోళన పడుతున్నారు పేద మహిళలు. దీంతో లబ్ధిదారులు కొందరు తమకు తెలిసిన నేతల చుట్టూ తిరిగి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. వరుస సెలవులు ఉండటంతో బాధితులు అధికారులకు మొరపెట్టుకునే అవకాశం లేకపోవటంతో రాజకీయ నేతల చుట్టూ తిరుగుతున్నారు. అనర్హులకు ఇళ్లు వచ్చాయని, విడుదల అయిన జాబితాలో చేర్పులు మార్పులు చోటు చేసుకుంటాయని చెబుతున్న పరిస్థితుల్లో ఇలాంటి ఫోన్లు వస్తుండటంతో తమ పేరు జాబితాలో ఉంటుందా లేదా అన్న ఆందోళనలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఉన్నారు. వారికే ప్రాధాన్యం : ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో గ్రామాలు, పట్టణాల వారీగా ఎక్కడెక్కడ ఎన్ని కేటాయించాలనే దానిపై అధికారులు దృష్టి సారించారు. మొత్తం 3,500 ఇళ్లలో గ్రామాలు, పట్టణాల వారీగా మంజూరు చేసిన వాటి వివరాలను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి సమర్పిస్తే ఆయన ఆమోదం తెలుపుతారు. అనంతరం ఎన్ని మంజూరు అయ్యాయో మళ్లీ గ్రామసభల్లో ప్రదర్శిస్తారు. ఎంపికలో ఒంటరి మహిళలు, అతి పేదలు, వితంతువులు, దివ్యాంగులకు ప్రాధాన్యం ఇస్తారు. గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఇందిరమ్మ కమిటీలు ప్రధాన పాత్ర పోషిస్తాయి.

## కారణాలు వేరే ఉన్నాయి కొందరి ఇళ్లనే హైడ్రా కూల్చివేయడంపై ఏవీ రంగనాథ్ క్లారిటీ




**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో హైడ్రా కూల్చివేతలపై ఎంత హర్షం వ్యక్తం అవుతోందో అందరికీ తెలిసిందే. నాలాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కులను ఆక్రమించి నిర్మించిన కట్టడాలపై ఉక్కుపాదం మోపుతున్న తెలంగాణ సర్కార్. బుల్డోజర్లతో కూల్చివేస్తోంది. అయితే హైడ్రా కూల్చివేతలపై ఎంత సానుకూలత వ్యక్తం అవుతుందో. అంతకంటే ఎక్కువ వ్యతిరేకత రావడంతో. హైడ్రా కూల్చివేతలు తీవ్ర వివాదాస్పదం అవుతున్నాయి. హైడ్రా అధికారులు. కేవలం సామాన్యుల ఇళ్లను మాత్రమే కూల్చేస్తున్నారని. పెద్ద వాళ్ల ఇళ్లను వదిలేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. పర్మిషన్ ఉన్న బిల్డింగ్‌లను ఎక్కడా హైడ్రా అధికారులు కూల్చలేదని ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. అక్రమంగా పర్మిషన్లు తీసుకుని నిర్మించిన భవనాలను మాత్రమే కూల్చివేశామని.. అలాంటి పర్మిషన్లు ఇచ్చిన వారితోపాటు తీసుకున్న వారిది కూడా తప్పేనని తేల్చి చెప్పారు. ఏడాదిన్నర క్రితం సున్నం చెరువు వద్ద కొన్ని నిర్మాణాలను కూల్చేశామని.. సెలక్టివ్‌గా వెళ్లడానికి వేరే కారణాలు ఉంటాయని వెల్లడించారు. హైడ్రా బస్తీల జోలికి వెళ్లడం లేదని.. ముందు షెడ్లు నిర్మించి.. ఆ తర్వాత కబ్జాలు చేయాలని అనుకునే వారి జోలికే వెళుతున్నామని స్పష్టం చేశారు. హైడ్రాకు నెగిటివ్ ఇమేజ్ వస్తుందన్న వార్తలపై స్పందించిన ఏవీ రంగనాథ్.. కూల్చడాన్ని ఎప్పుడైనా నెగటివ్‌గానే చూస్తారని. రోడ్ల విస్తరణను కూడా ప్రతికూలంగానే చూస్తారని పేర్కొన్నారు. కానీ ఆ తర్వాత వాటిని ఉపయోగించడం మొదలైన తర్వాత సానుకూలత వస్తుందని తెలిపారు. చెరువుల సుందరీకరణ పేరుతో పేదలను నష్టపర్చడం కాదని.. చెరువులను ఆక్రమించడం వల్ల బాగుపడిన పేదలు ఎంత మంది ఉన్నారని హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు. కబ్జాల నుంచి చెరువులను కాపాడటం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.60 వేల కోట్లు ఆదా చేసినట్లు చెప్పారు. చెరువుల కబ్జాలను ఆపేందుకు సంస్కరణలను ఎప్పుడో ఒక చోట మొదలుపెట్టాలని.. హైదరాబాద్ నగరంలో 61 శాతం చెరువులు కనుమరుగు అయ్యాయని నేషనల్ రిమోట్ సెన్సింగ్ నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. హైడ్రా కూల్చివేతలకు సంబంధించిన ఫలాలు భవిష్యత్‌లో ప్రజలకు తెలుస్తాయని పేర్కొన్నారు.

## నిర్మల్ జిల్లాలోని అడవుల్లో కార్చిచ్చు ఎగసిపడుతున్న మంటలు



**నిర్మల్ జిల్లా, మార్చి22 :** నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలంలో (ఆదివారం) అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటన పర్యావరణ ప్రేమికులను, స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. నిర్మల్ అడవుల్లో కార్చిచ్చు.. నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండల పరిధిలోని అడవల్లో భారీగా మంటలు చెలరేగాయి. ముఖ్యంగా దేవునిగూడ గ్రామానికి సమీపంలో ఉన్న హరిత వనంలో కార్చిచ్చు వేగంగా విస్తరిస్తోంది. వేసవి కాలం ప్రారంభం కావడంతో డిన ఆకులు, గడ్డి వల్ల మంటలు అంటుకున్నాంఎయి. దేవునిగూడ సమీపంలోని మొక్కలు, చెట్లకు మంటలు అంటుకోవడంతో పెద్దఎత్తున పొగలు కమ్ముకున్నాయి. అడవిలోని జీవవైవిధ్యానికి ఇది పెద్ద ముప్పుగా మారింది. వన్యప్రాణులకు ముప్పు. అడవిలో మంటలు చెలరేగడం వల్ల చిన్న చిన్న జీవులు, పక్షులు మృత్యువాత పడే అవకాశం ఉంది. అలాగే పెద్ద జంతువులు ప్రాణభయంతో జనవాసాల్లోకి వచ్చే శాఖ అధికారులు ఇప్పటివరకు ఘటనా స్థలా ప్రమాదం పొంచి ఉందని స్థానికులు చెబుతున్నారు. అటవీశాఖ నిర్లక్ష్యం. మంటలు చెలరేగి గంటలు గడుస్తున్నా, అటవీ శాఖ అధికారులు ఇప్పటివరకు ఘటనా స్థలా గంటలు గడుస్తున్నా, అటవీ నికి చేరుకోకపోవడంపై స్థాని కులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో అధికారులు స్పందించి ఉంటే మంటలు ఇంతలా వ్యాపిం చేవి కావని ప్రజలు చెబుతు న్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగక ుండా అడవుల్లో సీసీ కెమెరాలు లేదా వాచ్ టవర్ల ద్వారా నిరంతరం అటవీశాఖ అధికా రులు పర్యవేక్షించాలని స్థానికులు కోరారు.

## అనుకున్నదొక్కటి అయిందొక్కటి రీజినల్ రింగ్ రోడ్డు కాస్త సాధారణ హైవేగా మార్పు



**హైదరాబాద్:** చుట్టూ రావాల్సిన రీజినల్ రింగ్ రోడ్డు కాస్త ఇప్పుడు సాధారణ హైవేగా మారిపోయింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ట్రిపుల్‌ఆర్ డిజైన్‌లో భారీ మార్పులు చేశారు. భారీ వ్యయం వల్ల ట్రిపుల్‌ఆర్ ప్రత్యేకతలను తొలగించి సాధారణ హైవేగా మార్పు చేశారు. తొలుత దేశంలోనే 8 లైన్లతో కూడిన అతి పొడవైన రింగ్ రోడ్డుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసింది. అయితే దేశంలో మరో 20 ఏళ్ల వరకు రోడ్డు ట్రాఫిక్ కి 8 లైన్లు అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ఆరు లైన్లకు కుదించింది. తొలుత అన్నుకున్న దాని ప్రకారం రింగ్ రోడ్డు పొడవునా ఎలక్ట్రిక్ లైట్లు, ఎల్ఈడీ స్ట్రీట్ లైటింగ్ వ్యవస్థను ప్రతిపాదించారు. ఇప్పుడు ఎల్ఈడీ స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు భారీ ఖర్చుతో కూడుకున్నది అని చెబుతూ కేవలం గ్రామాలు తగిలే ప్రాంతాల్లో మాత్రమే లైట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. తొలుత తరహాలో ట్రిపుల్ ఆర్‌కు కూడా సర్వీస్ రోడ్డును ప్రతిపాదించారు. కానీ ఇప్పుడు కనీసం కచ్చా రోడ్డు యాక్సెస్ కూడా లేకుండా కేవలం ఖాళీ స్థలం మాత్రమే ఉండేట్లుగా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తొలుత ట్రిపుల్ ఆర్‌పై గరిష్ట వేగం గంటకు 120-130 కిలోమీటర్లు ఉండగా.. ఇప్పుడు గరిష్ట వేగం తగ్గించి గంటకు 100 కిలోమీటర్లు మాత్రమే చేశారు. తొలుత ట్రిపుల్ ఆర్ ఉత్తర భాగంలోనే మొత్తం 204 వంతెనలు నిర్మించాలని ప్రతిపాదించగా.. ఇందులో మూసీ నది మీద, మంజీరా నది మీద, హరిద్ర నది మీద, పలు వాగులు వంకల మీద వంతెనలు, కల్వర్టులు నిర్మించాలని ప్రతిపాదించారు. ఇప్పుడు వంతెనల వ్యయం భారీగా ఉండటంతో సగానికి సగం కుదించారు. రోడ్డు నిలువు వాలు (వర్టికల్ కర్వ్) 1300 మీటర్లు ఉండేలా డిజైన్ అనుకున్నారు. అంటే 600 మీటర్ల దూరంలో పిల్లి సైజు జంతువు రోడ్డు దాటుతున్నా కనిపిస్తుంది. ముందే అప్రమత్తమై వేగాన్ని నియంత్రించే వీలు ఉండేది. కానీ ఇప్పుడు రోడ్డు నిలువు వాలు 650 మీటర్లకు కుదింపు.. అంటే కేవలం 360 మీటర్లు మాత్రమే విజిబిలిటీ ఉంటుంది. వాహనాలు ఒకవేళ పరిమితికి మించిన వేగంతో దూసుకెళ్తే ప్రమాదాలకు ఆస్కారం ఎక్కువగా ఉంటుంది.

# రాజమండ్రి కల్తీ పాల ఘటనలో పెరిగిన మృతుల సంఖ్య



**రాజమండ్రి, మార్చి 22:** రాజమండ్రి కల్తీ పాల ఘటనలో మరణించిన వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. స్థానిక రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన పిచ్చుక నాగేశ్వరరావు (72) శనివారం అర్ధరాత్రి మరణించారు. దీంతో కల్తీ పాల ఘటనతో మరణించిన వారి సంఖ్య 16కు చేరింది. కల్తీ పాలు తాగి తీవ్ర అస్వస్థతకు గురైన నాగేశ్వరరావు కిడ్నీలు రెండు పాడయ్యాయి. వెంటిలేటర్ మీద చికిత్స పొందుతూ అతడు మరణించారు. ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మరొక వ్యక్తి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 16వ తేదీన రాజమండ్రిలో కల్తీ పాలు ఘటన చోటు చేసుకుంది. పాలలో ఇథిలీన్ గ్లైకాల్ అనే అత్యంత విషపూరిత రసాయనం కలిసినట్లు అధికారులు నిర్ధారించారు. పాలను నిల్వ చేసే ఫ్రిజర్‌లో ఈ ఇథిలీన్ గ్లైకాల్ లీక్ అయ్యి.. పాల క్యాన్లలో కలవడం వల్లే ఈ ఘోరం జరిగిందని పోలీసుల దర్యాప్తులో బహిర్గతమైంది. ఈ పాలు తాగిన వారిలో వృద్ధులు, చిన్నారులు అధికంగా ఉన్నారు. ఈ కల్తీ పాల ఘటనలో 64 ఏళ్ల కొండబాబు మాత్రమే కోలుకున్నారు. ఈ కల్తీ పాలు తాగిన వారిలో అనూరియా, అక్యూట కనిపించాయి. ఈ ఘటనతో తీవ్ర అనారోగ్యం పాలైన వారు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వారికి ప్రభుత్వం ఉచితంగా వైద్యం అందిస్తుంది. ఈ ఘటనలో పాల వ్యాపారిని అరెస్ట్ చేశారు. అతడిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు.

# మా ప్రభుత్వంపై వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోంది.. మంత్రి ఆనం ధ్వజం



**నెల్లూరు, మార్చి22:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ( ఏపీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని వైసీపీ రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ముంచి వెళ్లిపోయిందని ధ్వజమెత్తారు. అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం ఎక్కడా రాజీపడకుండా ముందుకెళ్తోందని చెప్పుకొచ్చారు. (ఆదివారం) నెల్లూరు జిల్లాల్లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో రాజకీయాలు ఇంత ప్రశాంతంగా ఉన్న పరిస్థితి లేదని తెలిపారు. త్వరలో శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమాలు..తమ ప్రభుత్వానికి రెండేళ్ల సమయం కూడా పూర్తి కాకుండానే వైసీపీ నేతలు తమపై మాటల దాడులు చేస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆగ్రహించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో మంచి పరిశ్రమ వస్తే, కావాలనే వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మంత్రి నారా లోకేశ్‌పై కావాలనే జగన్ అండ్ కో ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఏపీవ్యాప్తంగా త్వరలో శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించారు. తన అన్న వివేకా గుర్తుకొస్తున్నారు. దాని కంటే ముందే, నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పనుల జాతర జరుగుతోందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. అభివృద్ధికి కావాల్సిన నిధుల కోసం నిరుత్సాహపడకుండా.. అవి వచ్చే వరకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రయత్నాలు చేస్తారని తెలిపారు. తన అన్న వివేకానందరెడ్డి రాజకీయాల్లో తనను ప్రోత్సహించారని గుర్తుచేసుకున్నారు. అలాగే కోటంరెడ్డి సోదరులను చూస్తుంటే తనకు తన అన్న వివేకా గుర్తుకువస్తున్నారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# నెల్లూరుకి మరో భారీ పరిశ్రమ: ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు, మార్చి22 :** త్వరలోనే నెల్లూరుకి భారీ పరిశ్రమ రాబోతోందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ పరిశ్రమ ద్వారా నెల్లూరు రూరల్‌లో ఉద్యోగ అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. (ఆదివారం) నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల్లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. నెల్లూరులో చాలా అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్టైలే వేరని ప్రశంసించారు. పడారుపల్లిలో అభివృద్ధి పనుల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. పడారుపల్లిలో జరిగిన ఈ అభివృద్ధి కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు హాజరయ్యారు. ఈ ప్రాంతంలో తిరునాళ్ల వాతావరణాన్ని తలపించేలా టీడీపీ నేత గిరిధర్ రెడ్డి ఏర్పాట్లు చేశారు. అభివృద్ధి పనుల జాతర ప్రారంభం: కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కూటమి ప్రభుత్వంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డివ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనుల జాతర ప్రారంభమైందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.613 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేశామని వెల్లడించారు. చాలావరకు ఈ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రూ.27కోట్లతో 240 అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల జాతర ఇంకా కొనసాగుతోందని, ఈ పనులను టీడీపీ నేత గిరిధర్ రెడ్డి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని చెప్పుకొచ్చారు. అభివృద్ధి పనుల విషయంలో గిరిధర్ రెడ్డి కృషి చాలా ఉందని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అన్ని ప్రాంతాల్లోనూ ఒకేసారి ప్రజలతో ప్రారంభోత్సవాలు చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల ప్రాధాన్యం పెరిగిందని వివరించారు. ఈ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఏపీ డ్రైవర్‌పై కర్ణాటక బస్సు కండక్టర్ దాడి




**నంద్యాల:** శ్రీశైలం శిఖర చెక్ పోస్ట్ వద్ద కర్ణాటక బస్సు కండక్టర్, ప్రయాణికులు రెచ్చిపోయారు. పీలేరు ఆర్టీసీ బస్సు డ్రైవర్ చాంద్ బాషాపై విచక్షణారహితంగా దాడి చేశారు. బాధిత డ్రైవర్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన ఏపీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. అసలేం జరిగిందంటే. .ఏపీకి చెందిన పీలేరు ఆర్టీసు బస్సు, కర్ణా టకకు చెందిన ఓ బస్సు శ్రీశైలం శిఖరం చెక్ పోస్ట్ రోడ్డులో వెళ్తున్నాయి. అయితే, కర్ణాటక బస్సు వరుస క్రమంలో రాకపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో బస్సును ఎందుకు అడ్డదిడ్డంగా నడుపుతున్నారంటూ కర్ణాటక డ్రైవర్‌ని ఏపీ డ్రైవర్ చాంద్ బాషా ప్రశ్నించారు. ఈ విషయం కాస్తా వివాదానికి దారి తీసింది. ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. మధ్యలో కర్ణాటక బస్సు కండక్టర్, ఆ బస్సులోని కొంతమంది ప్రయాణికులు రెచ్చిపోయారు. బాషాని తమ బస్సులోకి బలవంతంగా ఎక్కించి దోర్నాల వరకూ దాడి చేస్తూ తీసుకెళ్లారు. విపరీతంగా కొట్టి అక్కడ వదిలిపెట్టారు. ఈ ఘటనతో నిర్ఘాంతపోయిన బాషా వెంటనే దోర్నాల పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే అలర్ట్ అయిన పోలీసులు బస్సును వెంబడించి మరీ వారిని పట్టుకున్నారు. కండక్టర్‌తోపాటు మరో ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంది: ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**తిరుపతి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చిత్తూరు పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు తెలిపారు. జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. పాకాల--కాట్పాడి రైల్వే లైన్ పనులను ప్రారంభిస్తున్నామని, ఇది రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తుందని చెప్పారు. అలాగే కేంద్రీయ విద్యాలయా ను జిల్లాలోకి తీసుకురావడంలో కీలక ముందడుగు వేసినట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా మంజూరైన 14 కేంద్రీయ విద్యాలయాల్లో రెండు చిత్తూరు జిల్లాలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గ్రామీణాభివృద్ధి విషయంలో కూడా పలు చర్యలు చేపట్టినట్లు ఎంపీ పేర్కొన్నారు. 149 గ్రామాల్లో గ్రామ సడక్ యోజన కింద రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు చెప్పారు. వ్యవసాయానికి అవసరమైన నీటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, హంద్రీ-నీవా ప్రాజెక్ట్ పనులను వేగంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలో గురుకుల విద్యాలయాల్లో కనీస వసతులను మెరుగుపరిచామని చెప్పారు. తిరుపతిలో జరిగిన మీడియా సమావేశంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రహదారులు, విద్య, పరిశ్రమలు, నీటి సదుపాయాల వంటి పలు రంగాల్లో కీలక ప్రగతి సాధించామని ఆయన తెలిపారు అలాగే పారి శ్రామిక అభివృద్ధి దిశగా ఎంఎస్‌ఎంఈల ద్వా రా సుమారు 2 వేల కొత్త పరిశ్రమలు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. దీని వల్ల నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా పీఎం సూర్యఘర్ పథకం కింద సబ్సిడీతో సౌరఫల కాలను అందిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకు ంటున్నారని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు పేర్కొన్నారు. మొత్తంగా కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తూ, చిత్తూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముం దుకు తీసుకెళ్తోందని ఆయన స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు షాక్.. భారీగా నగదు మాయం




**ఏలూరు జిల్లా, మార్చి22 :** సైబర్ నేరగాళ్లు ఎంతటి వారినైనా వదలడం లేదు. సామాన్యుల నుంచి ప్రజాప్రతినిధుల వరకు అందరూ వీరి వలలో చిక్కుకుంటున్నారు. తాజాగా ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సైబర్ మాయగాళ్ల వలలో చిక్కుకుని భారీగా నష్టపోయారు. కేవలం ఒకే ఒక్క క్లిక్‌తో ఆయన బ్యాంక్ ఖాతా ఖాళీ అయిపోయింది. అసలేం జరిగిందంటే..?ఆర్టీఏ చలానా పేరుతో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మొబైల్‌కు ఓ మెసేజ్ వచ్చింది. అందులో ఆయన వాహనానికి సంబంధించి ట్రాఫిక్ చలానా పెండింగ్‌లో ఉందని, దాన్ని చెల్లించాలని కోరుతూ లింక్ పంపారు. అది నిజమైన చలానా అని నమ్మిన ఎమ్మెల్యే, ఆ మెసేజ్‌లో ఉన్న లింక్‌ను క్లిక్ చేశారు. అది ఓ మాల్వేర్ ఉన్న యాప్ డౌన్‌లోడ్‌కు దారితీసింది. లింక్ ఓపెన్ చేసిన కాసేపటికే జంగారెడ్డిగూడెంలోని ఇండస్ ఇండ్ బ్యాంక్ బ్రాంచ్‌లో ఉన్న ఆయన ఖాతా నుంచి ఏకంగా రూ. 12 లక్షలు మాయమయ్యాయి. పోలీసుల చర్యలు.తన ఫోన్ హ్యాక్, నగదు విత్‌డ్రా అయినట్లు మెసేజ్ రావడంతో షాక్‌కు గురైన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వెంటనే అప్రమత్తమయ్యారు. ఈ విషయంపై జీలుగుమిల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సైబర్ నేరగాళ్లను పట్టుకునేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. సైబర్ క్రిమినల్స్ ఐపీ అడ్రస్ ట్రాకింగ్, యాప్ డేటా విశ్లేషణ వంటి సాంకేతిక పద్ధతులను ఉపయోగించి నిందితులను అదుపులోకి తీసుకోవడం కోసం అన్ని విధాలుగా పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అపరిచిత లింక్స్‌ను క్లిక్ చేయకండి..ఈ సందర్భంగా పోలీసులు పలు సూచనలు చేశారు. చలానాలు, గిఫ్ట్ వోచర్లు, కేవైసీ (ఖ్‌జ) అప్‌డేట్ పేరుతో వచ్చే లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. అధికారిక వెబ్‌సైట్లు మాత్రమే చూడాలని తెలిపారు. ట్రాఫిక్ చలానాల కోసం ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ లేదా అధికారిక యాప్స్ మాత్రమే వాడాలని సూచించారు. ఏదైనా యాప్ ఇన్‌స్టాల్ చేసేటప్పుడు అది మీ కాంటాక్ట్స్, ఎస్ఎంఎస్ రీడ్ చేయడానికి పర్మిషన్ అడిగితే ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని అన్నారు.

# దేవుడికి, కన్నతల్లికి జగన్ గౌరవం ఇవ్వరు..



**అమరావతి, మార్చి22 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లల్లో ఉత్తరాంధ్రను నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. ఉత్తరాంధ్రను ఉత్తుత్తి ఆంధ్రగా మార్చి అభివృద్ధిని అడ్డుకున్నారని ఆగ్రహించారు.(ఆదివారం) అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో ఎంపీ కలిశెట్టి మీడియాతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర ద్రోహిగా జగన్ నిలిచిపోయారని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో ఉత్తరాంధ్ర వనరులను వైసీపీ దొంగలు దోచుకున్నారని ఫైర్ అయ్యారు. జగన్ రెడ్డి కన్న తల్లిని కూడా మోసం చేశారని ఆరోపించారు. కన్నతల్లిపైనే సొంత పత్రికలో తప్పుగా మాట్లాడించి వార్తలు రాయిస్తున్నారని దుయ్యబట్టారు. విజయమ్మపై అవమానకరంగా వైసీపీ సైకోలతో జగన్ మాట్లాడిస్తున్నారని మండిపడ్డారు. సమాజం, తల్లి, చెల్లి పట్ల కనికరం లేని జగన్ నాయకుడిగా ఎలా రాణిస్తారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. అభివృద్ధిని అడ్డుకునేలా కేసులు..రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేలా కేసులు వేయిస్తూ.. రాక్షసుడిలా జగన్ అడ్డుకుంటున్నారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ధ్వజమెత్తారు. జగన్ బాబాయ్, మాజీ మంత్రి వివేకానందరెడ్డిని హత్య చేసి గుండెపోటని, ఆ తర్వాత నారాసుర రక్త చరిత్ర అంటూ విష ప్రచారం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆడబిడ్డగా ఎవరికైనా అన్యాయం జరిగితే అండగా నిలిచే బాధ్యత తమ ప్రభుత్వానిదని చెప్పుకొచ్చారు. అది విజయమ్మ అయినా మరే ఇతర మహిళ అయినా న్యాయం కావాలంటే అండగా నిలబడతామని స్పష్టం చేశారు. పాదయాత్రలో జగన్ ఇచ్చిన ప్రతి మాట మోసమని ఐదేళ్ల పాలనలో చూశామని అన్నారు. ఐదేళ్ల పాలనలో జగన్ చెప్పిందంతా అబద్ధం, చేసిందంతా మోసమని ఎద్దేవా చేశారు. తల్లిని, చెల్లిని ఎరగా చూపి ఎన్నికల్లో లబ్ధిఅండగా నిలిచే బాధ్యత తమ ప్రభుత్వానిదని పొంది నేడు రోడ్డున పడేశారని ధ్వజమెత్తారు. జగన్ తల్లి విజయలక్ష్మిని, చెల్లెళ్లు షర్మిళ, సునీతాలకు వెన్నుపోటు పొడిచారని ఆగ్రహించారు. హిందూ సంప్రదాయాలను జగన్ చులకనగా చూశారు. హిందూ ధర్మాన్ని హిందూ సంప్రదాయాలను జగన్ చులకనగా చూశారని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మండిపడ్డారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి లడ్డూను అపవిత్రం చేసి మహాపాపం చేశారని ఫైర్ అయ్యారు. దేవుడు, కన్నతల్లి, వ్యవస్థ, చట్టం అంటే జగన్‌కు గౌరవం లేదని దుయ్యబట్టారు. ఆయన లాంటి వ్యక్తి సమాజానికి ప్రమాదమని హెచ్చరించారు. జగన్‌ను సంఘ బహిష్కరణ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉపాధి కల్పించేలా ఆర్సెలార్ మిట్టల్‌దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ ఆర్సెలార్ మిట్టల్ ఉత్తరాంధ్రకు వచ్చిందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించేలా ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయబోతున్నారని ప్రస్తావించారు. రూ.1.05 లక్షల కోట్లతో నిర్మించే ఈ ప్రాజెక్టు 2029లోగా పూర్తి అవుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ఉత్తరాంధ్రకు మరో మణిహారంగా నిలవబోతోందని చెప్పుకొచ్చారు. జూన్‌లో భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి సర్వీసులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని 20 నెలల్లో సీఎం చంద్రబాబు చేసి చూపించారని వ్యాఖ్యానించారు. 20 నెలల్లోనే ఏపీలో మంచి పాలన చూశామని ప్రజలు సంతోషిస్తున్నారన్నారు. చెప్పినవే కాకుండా చెప్పనివి కూడా అమలు చేస్తున్నామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు.

# ఇంటర్మీడియట్ జవాబు పత్రాల మూల్యాంకనం షురూ



**అమరావతి, మార్చి 22:** ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసాగుతున్నాయి. మార్చి 25వ తేదీతో ఇవి ముగియనున్నాయి. ఈ ఇంటర్మీడియట్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం మార్చి 23వ తేదీ సోమవారం నుంచి ప్రారంభించనున్నారు. అందుకోసం ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ రెండో వారంలో వెలువరించేందుకు కసరత్తు చేస్తున్నట్లు ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి రంజిత్ బాషా వెల్లడించారుఇప్పటికే ఇంటర్మీడియట్ ప్రధాన పరీక్షలన్నీ మార్చి 18వ తేదీతోనే ముగిశాయని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో మార్చి 23 నుంచి జవాబు పత్రాల మూల్యాంకనం చేపట్టనున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 25 జిల్లా కేంద్రాల్లో ఈ మూల్యాంకనం కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో లెక్చరర్‌కు ఉదయం 15, మధ్యాహ్నం 15 జవాబు పత్రాలను మూల్యాంకనానికి ఇస్తారు. ఈ మూల్యాంకనం చేసే జూనియర్ లెక్చరర్లకు విద్యా శాఖ ఇప్పటికే మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ మూల్యాంకనం చేసేటప్పుడు చేతిరాత బాగాలేదనే కారణంతో విద్యార్థుల మార్కులు తగ్గించొద్దని జారీ చేసిన మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. విద్యార్థుల రాసిన సమాధానాల ఆధారంగానే మూల్యాంకనం చేయాలని సూచించింది. జవాబు పత్రంలోని సమాధానాలు పూర్తిగా చదవకుండా మార్కులు ఇవ్వవద్దంది. మూల్యాంకనం పూర్తయిన తిరిగి పరిశీలించి.. మార్కులు స్పష్టంగా వేయాలని సూచించింది. ఈ మూల్యాంకనంలో పొరపాట్లు చేసే భారీగా జరిమానాలు ఉంటాయని హెచ్చరించింది. పేపరు మూల్యాంకనం చేసిన వారు పొరపాట్లు చేస్తే.. రూ. 3 వేలు నుంచి రూ.7,500 వరకూ, ఎవారికి రూ. 2 వేలు నుంచి రూ. 3,750 వరకు జరిమానాలు విధిస్తామని తెలిపింది. మార్కుల్లో భారీ వ్యత్యాసం వస్తే మూల్యాంకనం నుంచి డీబార్ చేస్తామని ఇంటర్మీడియట్ బోర్డు ఉన్నతాధికారులు హెచ్చరించారు.

# ‘కెనడా, భారత్ కలిసి పనిచేయాలి’- ఇండియా మాజీ హైకమిషనర్ పిలుపు



**న్యూఢిల్లీ,** ఒట్టావాలు కలిసి పనిచేయాలని కెనడాలోని భారత మాజీ హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ అభిప్రాయపడ్డారు. గత దౌత్య పరమైన ఘర్షణలను ఇరు దేశాలు అధిగమించాలని పేర్కొన్నారు. కెనడా, భారత్ మధ్య పరస్పర సహకారం అవసరమని వెల్లడించారు. ప్రముఖ వార్తా సంస్థ ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇరు దేశాల సంబంధాల గురించి సంజయ్ కుమార్ కీలక విషయాలు పంచుకున్నారు."పరస్పర సహకారం అనేది ఇప్పుడు రెండు దేశాలకు మంచిది. ఇది దౌత్యపరమైన ఆచరణ. కెనడా-భారత్ కలిసి పనిచేయాలి. ఇరు దేశాలు కలిసి పనిచేసినప్పుడు విభేదించే అంశాలు ఉంటాయి. కెనడా, భారత్ మధ్య ఏకాభిప్రాయం కుదిరే అంశాలు కూడా ఉంటాయి. కాబట్టి ఏ అంశాలపై అయితే రెండు దేశాల మధ్య ఏకాభిప్రాయం ఉంటుందో ఆ అంశాలపై ముందుకు వెళ్లాలి. ఏకాభిప్రాయం కుదరని విషయాలపై ఇరు దేశాలు చర్చించుకోవాలి. మాట్లాడుకోవాలి. కానీ ఒక దేశాన్ని మరొక దేశం దూషించుకూడదు." అని కెనడాలో భారత మాజీ హైకమిషనర్ తెలిపారు. నిజ్జర్ హత్య గురించి ప్రస్తావనఖలిస్థానీ వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య గురించి కూడా భారత మాజీ హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ ప్రస్తావించారు. నిజ్జర్ హత్యకు సంబంధించిన న్యాయపరమైన విచారణకు, ప్రభుత్వ ప్రాయోజిత జోక్యంపై ఉన్న విస్తృత ఆరోపణలకు మధ్య తేడాను రాయల్ కెనేడియన్ మౌంటెడ్ పోలీస్ (ఆర్సీఎంపీ) ఇప్పుడు గుర్తించిందని అన్నారు. అదృష్టవశాత్తూ కెనడా ప్రస్తుత ప్రధానమంత్రి కార్నీ భారత్‌తో సంబంధాల విషయంలో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఇటీవల ఆయన భారత పర్యటన కూడా విజయవంతమైందని పేర్కొన్నారు." వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో నలుగురు భారత జాతీయులపై అభియోగాలు దాఖలయ్యాయి. వారందరూ ఉన్నత చదువుల కోసం కెనడాకు వెళ్లారు. వారిపై వచ్చిన అభియోగాలపై విచారణ కొనసాగుతోంది. నిజ్జర్ హత్యలో భారత ప్రభుత్వ ప్రమేయం ఉందన్న వాదనకు కెనడా వద్ద ఆధారాలు లేవు. నేను కెనడాలో భారత హైకమిషనర్‌గా ఉన్నప్పుడు అక్కడ జరుగుతున్న అంతర్జాతీయ అణచివేత, అంతర్జాతీయ నేరాలలో భారత్ పాత్రపై చాలా దుమారం రేగింది. ఏ ఇతర దేశ అంతర్గత వ్యవహారాల్లో భారత్ జోక్యం చేసుకోదు. దురదృష్టవశాత్తు ఆ సమయంలోని కెనడా ప్రభుత్వం ఈ విషయాన్ని గ్రహించలేదు"-సంజయ్ కుమార్, భారత మాజీ హైకమిషనర్‘జస్టిన్ ట్రూడో తీరు తప్పు’జస్టిన్ ట్రూడ నేతృత్వంలోని గత కెనడా ప్రభుత్వం నిజ్జర్ హత్యపై వ్యవహరించిన తీరును భారత మాజీ హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ తప్పుపట్టారు. నిజ్జర్ హత్యపై అప్పటి ట్రూడో సర్కార్ చేసిన ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమని ఆరోపించారు. అవి ఓటు బ్యాంకు రాజకీయాల కోసమేనని అభిప్రాయపడ్డారు. నిజ్జర్ హత్యతో భారత్‌కు సంబంధం ఉందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవన్నారు. తమ దేశంలో జరిగిన హింసాత్మక నేరాలతో భారత్‌కు ఎలాంటి సంబంధం లేదని నమ్ముతున్నామని కెనడా ఇటీవలే చెప్పిందని గుర్తు చేసుకున్నారు. చివరికి భారత్ గురించి కెనడా నిజాన్ని తెలుసుకుందన్నారు. భారత్ ఏ ఇతర దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోని కెనడా గుర్తించిందని పేర్కొన్నారు. ‘నిజ్జర్ హత్యపై అప్పటి కెనడా సర్కార్ చేసినవి విశ్వసనీయమైన ఆరోపణలే అయితే వాటికి సాక్ష్యాధారాలు ఏవీ. ఏదో కారణంతో అప్పటి కెనడా ప్రధాని ట్రూడో పార్లమెంటులో భారత్‌పై ఆరోపణలు చేశారు. ఆయన బాగా బాగా ఆలోచించి ఈ ఆరోపణలు చేశారని నేను భావించడంలేదు. 2024 అక్టోబర్‌లో ఆర్సీఎంపీ కూడా కెనడాలో జరిగిన హింసాత్మక నేరాలతో భారత్ ఏజెంట్లు, దౌత్యవేత్తలకు సంబంధం ఉందని ఆరోపించింది. అందుకు తమ వద్ద సాక్ష్యాధారాలు ఉన్నాయని చెప్పింది. అంతటి విశ్వసనీయమైన సాక్ష్యాధారాలు ఉన్నప్పుడు, ఇప్పటివరకు భారత దౌత్యవేత్తలపై అభియోగాలను ఎందుకు నమోదు చేయలేదు?. ట్రూడో భారత్‌తో బలమైన ద్వైపాక్షిక సంబంధాన్ని పక్కనపెట్టి తన రాజకీయ ఉద్దేశ్యాలతో ముందుకు సాగారు. ఈ వివాదం వల్ల భారత్-కెనడా మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో ఇరుదేశాల మధ్య ఈపీటీఏ, వాణిజ్య ఒప్పందం నిలిచిపోయింది. కెనడా ఇరు దేశాల ప్రజల మధ్య చాలా భావోద్వేగాలను సృష్టించింది. అందుకే భారత్‌కు చెందిన ఆరుగురు దౌత్యవేత్తలను నేరస్థులుగా చిత్రీకరించింది. ఇప్పుడు మా ప్రతిష్టకు, మా భావోద్వేగాలకు జరిగిన ఈ నష్టాన్ని ఎవరు పూడ్చగలరు?" అని సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.

# ఎటుచూసినా హత్యలేనా



**చెన్నై:** ద్రావిడ మోడల్ డీఎంకే పాలనలో రాష్ట్ర ంలో ఎటు చూసినా హత్యలు జరుగు తున్నాయని, ఈ ఐదేళ్లలో ప్రజలకు రక్షణ పోయిందని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి పళనిస్వామి (ఈపీఎస్) ధ్వజమెత్తారు. కృష్ణగిరి జిల్లా ఊత్తంగరై సమీపంలో ఓ వృద్ధుడి దారుణ హత్య, ఆయన భార్యపై అత్యాచారానికి పాల్పడిన ఘటన, చెన్నై త్రిశూలం ప్రాంతంలో ఓ గుడిసెలో చొరపడిన దుండగులు ఓ వ్యక్తిని హత్య చేసి పరారైయ్యారు. ఈ విధంగా వరుస హత్యలు జరిగినట్లు సమాజిక మాధ్యమాలు కోడైకూస్తున్న నేపథ్యంలో, ఈపీఎస్ డీఎంకే ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. ‘మక్కలై కాప్పోం-తమిళగత్తై మీడ్పోం’ అనే నినాదంతో ఈపీఎస్ ప్రారంభించిన ప్రచారయాత్ర ఆదివారం రాత్రి భవానీ నియోజకవర్గం చేరుకుంది. ఈ సందర్భంగా ఈపీఎస్ మాట్లాడుతూ, స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వంలో శాంతి భద్రతలు అదోపాతాళానికి చేరుకున్నాయని, ఎప్పుడేం జరుగుతుందోనన్న భయంతో ప్రజలు బ్రతుకుతున్నారని ఆరోపించారు. ఈఐదేళ్లలో ఒక్కసారైనా శాంతిభద్రతలగురించి స్టాలిన్ పెదవి విప్పలేదన్నారు. తెన్‌కాశిరైతు హత్యలో ఏకపక్షంగా పోలీసులు వ్యవహరించినట్లు బాధిత కుటుం బం రోడ్డెక్కి నిరసన తెలిపిందని, అయినా ఆ కుటుంబానికి న్యాయం జరగలేదన్నారు. నేరాలకు,ఘోరాలకు అడ్డాగా రాష్ట్రం మారిందని, ప్రజా వ్యతిరేక డీఎంకేకు కౌండౌన్ ప్రారంభమైందని ఈపీఎస్ పేర్కొన్నారు

# అర్హులైన ఏ ఒక్క ఓటరునూ తొలగించం: సీఈసీ జ్ఞానేశ్ కుమార్



**కోల్‌కతా:** ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఏ ఒక్క ఓటరును తొలగించేది లేదని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరపడానికే ఎన్నికల సంఘం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈసీ ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని, ఎలాంటి లోటుపాట్లను సహించేది లేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు, అధికారులతో వరుస సమావేశాల అనంతరం మీడియాతో సీఈసీ మంగళవారంనాడు మాట్లాడారు. పశ్చిమబెంగాల్‌లో 80,000 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వీటిలో 61,000 బూత్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని సీఈసీ చెప్పారు. ఓటింగ్ ప్రక్రియలో పారదర్శకత, అవకతవకల నిరోధానికి అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్‌కాస్టింగ్ ప్రక్రియ అమలు చేస్తామని తెలిపారు.

# పంజాబ్‌లో సీనియర్ అధికారి ఆత్మహత్య.



**పంజాబ్ :** రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్యాలయంలో పనిచేసే సీనియర్ అధికారి గగన్‌దీప్ సింగ్ రంధావా ఆత్మహత్య కేసు ఆ రాష్ట్ర మంత్రి లల్జీత్ సింగ్ భుల్లర్ మంత్రి పదవిని ఊడగొట్టింది. మంత్రి లల్జీత్ సింగ్ వేధింపుల కారణంగానే ఒత్తిడి తట్టుకోలేక తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని సదరు అధికారి తన సూసైడ్ నోట్ లో పేర్కొన్నాడు. దాంతో ఆయన భార్య ఉపిందర్ కౌర్ రంజిత్ అవెన్యూ పోలీస్‌స్టేషన్‌లో మంత్రిపై ఫిర్యాదు చేసింది. మంత్రి లల్జీత్ సింగ్ భుల్లర్, ఆయన తండ్రి సుఖ్‌దేవ్ సింగ్ భుల్లర్, మంత్రి పీఏ తన భర్తను శారీరకంగా, మానసికంగా వేధించారని కౌర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ ముగ్గురు కలిసి వేధింపులతో తన భర్తను ఆత్మహత్య చేసుకునే స్థితికి తీసుకెళ్లారని ఆరోపించారు. ఉపిందర్ కౌర్ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఆ ముగ్గురిపై కేసు నమోదు చేశారు. దాంతో పం జాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్.. నిష్పాక్షిక విచారణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేయాలని మంత్రి లల్జీత్‌సింగ్‌ను ఆదేశించారు. దాంతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఆత్మహత్య పం జాబ్ రాజకీయాల్లో ఒక్కసారిగా కలకలం రేపింది.

# పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు- భారత్‌కు చేరుకున్న మరో భారీ ఎల్‌పీజీ నౌక



**కర్ణాటక :** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ మరో ఎల్‌పీజీ నౌక భారత్‌కు చేరుకుంది. అమెరికాలోని టెక్సా స్ రాష్ట్రం, నెదర్లాండ్? పోర్ట్ నుంచి పైక్సిస్ పయనీర్ అనే భారీ ఎల్?పీజీ నౌక కర్ణాటకలోని న్యూ మంగళూరు పోర్ట్‌కు చేరుకుంది. ఈ నౌక సుమారు 16,714 టన్నుల ద్రవీకృత పెట్రోలియం గ్యాసను మోసుకొచ్చింది. ‘ఏజిస్ లాజిస్టిక్స్ లిమిటెడ్’ కోసం దీన్ని దిగుమతి చేసుకున్నారు. ఫిబ్రవరి 14న అమెరికా నుంచి బయలుదేరిన ఈ నౌక, సుదీర్ఘ ప్రయాణం తర్వాత ఈ తెల్లవారుజామున మంగళూరు తీరానికి చేరుకుంది. గల్ఫ్ దేశాల నుంచి ఇంధన సరఫరాకు ఆటంకాలు ఏర్పడుతున్న నేపథ్యంలో, అమెరికా వంటి దేశాల నుంచి అందుతున్న ఈ సరఫరా భారత్‌కు ఎంతో కీలకం కానుంది. రాబోయే వారంలో మరిన్ని నౌకల ద్వారా న్యూ మంగళూరు పోర్ట్ మొత్తం 72,700 టన్నుల ఎల్?పీజీని అందుకోనుంది. ఇక్కడి నుంచి పైప్‌లైన్ల ద్వారా బెంగళూరుతో పాటు ఇతర ప్రాంతాలకు వంటగ్యాస్ సరఫరా చేయనున్నారు. కేంద్ర నౌకాయాన మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన మరోవైపు, కేంద్ర నౌకాయాన మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. మార్చి 14 నుంచి 31 వరకు క్రూడ్ ఆయిల్, ఎల్?పీజీ సరుకు రవాణాకు సంబంధించిన ఛార్జీలను న్యూ మంగళూరు పోర్టు మాఫీ చేసినట్లు పేర్కొంది. ఈ సందర్భంగా షిప్పింగ్? మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్? కుమార్ సిన్హా? మాట్లాడారు. దేశంలోని ఏ పోర్టులోనూ రద్దీ లేదని స్పష్టం చేశారు. సరుకు రవాణా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని తెలిపారు. మరోవైపు, పశ్చిమాసియా ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో ఉన్న భారత నౌకల భద్రతపై ప్రభుత్వం నిశితంగా పర్యవేక్షణ కొనసాగిస్తోందని అధికారులు తెలిపారు. మొత్తం 22 భారతీయ నౌకల్లో ఉన్న 611 మంది నావికులు సురక్షితంగా ఉన్నారని వెల్లడించారు. గడిచిన 24 గంటల్లో ఎటువంటి సముద్ర ప్రమాదాలు జరిగినట్లు నివేదికలు లేవని తెలిపారు. ఎల్?పీజీ వినియోగదారుల ఆందోళన చెందాల్సిన అవసరంలేదు!ఇదిలా ఉండగా, ఇంధన సరఫరాల విషయంలో కూడా కేంద్రం ప్రజలకు భరోసా కల్పించింది. ఎల్?పీజీ సంక్షోభంలో మెరుగుదల కనిపించిందని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రజలు భయాందోళనలతో చేసే బుకింగ్స్? చాలా వరకు తగ్గాయని తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ మాట్లాడారు. గురువారం రోజున కేవలం 55 లక్షల ఎల్?పీజీ బుకింగ్స్ మాత్రమే నమోదయ్యాయని వెల్లడించారు. దేశవ్యాప్తంగా సరఫరాకు ఎటువంటి కొరత లేదని, అన్ని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు. ఎల్?పీజీ వినియోగదారులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

# బంగాల్‌లో అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరునూ తొలగించం: సీఈసీ జ్ఞానేశ్ కుమార్




**బంగాల్ :** బంగాల్‌లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలను హింస, బెదిరింపులకు తావు లేకుండా జరపడమే ఎన్నికల సంఘం బాధ్య త అని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అన్నారు. బంగాల్‌లో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చీఫ్? ఎలక్షన్? కమిషనర్ బృందం బంగాల్‌లో పర్యటించింది. రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికలపై రెండు రోజుల సమీక్షల అనంతరం విలేకరుల సమావేశంలో జ్ఞానేశ్ కుమార్ మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం బంగాల్‌లో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు పేరును ఓటరు జాబితా నుంచి తొలగించబోమని జ్ఞానేశ్ కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా, బెదిరింపులకు తావు లేకుండా జరపడమే ఎన్నికల సంఘం ఉద్దేశ మని ప్రధాన ఎన్నికల కమిషనర్ తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంద న్నారు. రాజ్యాంగంలో ఉన్న నిబంధనల ప్రకారమే అన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం, ఓటర్ల జాబితాలో తప్పు లేకుండా చూడటమే ప్రత్యేక సమగ్ర సవరణ లక్ష్యమని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ప్రభుత్వ అధికారులు ఎన్నికల సంఘం నియమాలకు అనుగుణంగా పని చేయాలని చెప్పారు. బంగాల్?లో ఓటింగ్? శాతం ఎక్కువగా ఉందని, బంగాల్ ప్రజలు రాజ్యాంగాన్ని చాలా గౌరవిస్తారని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు బంగాల్ ప్రజలకు గర్వకారణమన్నారు. అధికా రులు భయానికి, పక్షపాతానికి తావు లేకుండా పని చేయాలని సూచించారు. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా:టీఎంసీ, బీజేపీ మధ్య రాజకీయ వేడి రాజేసిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) గురించి మాట్లాడుతూ రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారతదేశమంతటా రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నారన్నారు. న్యాయపరమైన ఆదేశాల ప్రకారం కచ్చితంగా ప్రాసెస్ చేస్తున్నామని ఆయన తెలిపారు.

# హర్మూజ్ సంక్షోభం నుంచి భారత్ గట్టెక్కగలదా యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే పరిస్థితేంటి నిపుణులు ఏం అంటున్నారు



**: అమెరికా - ఇజ్రాయెల్:** అమెరికా - ఇజ్రాయెల్ లతో యుద్ధంలో ఉన్న ఇరాన్ హర్మూజ్ జలసంధిని మూసివేసిన ప్రభావం భారత్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఎల్‌పీజీ వంటగ్యాస్ డెలివరీల వ్యవధిని పెంచేశారు. మార్చి 7 నుంచి ఇప్పటివరకు గృహ వినియోగ సిలిండర్ ధర సగటున రూ. 60 పెరిగింది. వాణిజ్య సిలిండర్ ధరను రూ. 115 వరకు పెంచారు. యుద్ధం కనుక దీర్ఘకాలంపాటు కొనసాగితే, ఎల్?పీజీ కొరత ఏర్పడే అవకాశం ఉంది. అందుకే కేంద్ర ప్రభుత్వం దేశీయ ఇంధన మార్కెట్?ను కాపాడడానికి మంగళవారం నిత్యావసర వస్తువుల చట్టం (ఈసీ యాక్ట్)ను అమల్లోకి తెచ్చింది. దేశీయ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాదు అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ లాంటివి జరగకుండా గృహ వినియోగదారులకు 100 శాతం వంట గ్యాస్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. వాహనదారులకు సీఎన్‌జీ కూడా నిరంతరం సరఫరా అయ్యేలా చూడాలని స్పష్టం చేసింది. ఇక కమర్షియల్ ఎల్?పీజీ గ్యాస్ సరఫరా విషయంలో ఇప్పటికే ఇబ్బందులు మొదలయ్యాయి. అందుకే హోటల్? అసోషియేషన్లు, రెస్టరాంట్లు తమ వ్యాపారానికి ఎలాంటి ఆటంకం కలగకుండా, గ్యాస్ సరఫరా జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. మరి దీనిపై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు రేట్లు భారీగా పెరిగాయి. త్వరలోనే పెట్రోలు, డీజిల్ ధరలనూ పెంచుతారని అంటున్నారు. మన దేశం వినియోగించే ముడి చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్‌పీజీలలో దాదాపు 85 నుంచి 89 శాతం విదేశాల నుంచే వస్తోంది. భారత్ ఎక్కువగా మిడిల్ ఈస్ట్ దేశాల నుంచే వీటిని కొనుగోలు చేస్తుంటుంది. ఆ దేశాల నుంచి హోర్ముజ్ జలసంధి మీదుగా భారత్‌లోని ఓడరేవులకు ఇంధన వనరులు చేరుతాయి. ఇప్పుడు ఏర్పడిన హోర్ముజ్ సంక్షోభం నుంచి భారత్ గట్టెక్కగలదా ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ వార్ నెలల తరబడి కొనసాగితే భారత్ పరిస్థితేంటి? ఎన్ని నెలలకు సరిపడా ముడి చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్‌పీజీ నిల్వలు భారత్ దగ్గరున్నాయి పశ్చిమాసియా ఉద్రిక్తతల ఎఫెక్ట్ ఇంధన ధరలపై పడుతుందా? అనే అంశాలపై ఇంధన రంగ నిపుణుల విశ్లేషణను ఈ కథనంలో తెలుసుకుందాం. హర్మూజ్ ఎఫెక్ట్ - ఇరాన్ ప్లాన్‌హర్మూజ్ జలసంధి ఇరాన్ పరిధిలో ఉంది. ఇది పర్షియన్ గల్ఫ్ ప్రాంతాన్ని అరేబియా సముద్రంతో కనెక్ట్ చేస్తుంది. అందుకే ఇది అత్యంత వ్యూహాత్మక సముద్ర మార్గం. సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ), కువైట్ వంటి దేశాలకు చెందిన ముడి చమురు, సహజ వాయువు హర్మూజ్ జలసంధి మీదుగానే ప్రపంచ దేశాలకు సప్లై అవుతుంది. ఇప్పుడు ఈ మార్గం మీదుగా ఆయిల్ ట్యాంకర్లు, నౌకలను ఇరాన్ ఆర్మీ వెళ్లనివ్వడం లేదు. తద్వారా అరబ్ దేశాలకు ఆరో ప్రాణమైన చమురు వ్యాపారాన్ని దెబ్బతీసి, తనపై దాడులు చేస్తున్న అమెరికాపై ఒత్తిడిని పెంచాలని ఇరాన్ భావిస్తోంది. కానీ ఈ పరిణామం ప్రభావం ఇంధన వనరుల కోసం అరబ్ దేశాలపైనే ఆధారపడిన భారత్ లాంటి దేశాలపైనా పడుతోంది. ఈ యుద్ధం ఎక్కువ కాలం కొనసాగదు: ఎంకే సురానా"ప్రస్తుతానికి మిడిల్ ఈస్ట్‌లో పరిస్థితి అస్థిరంగానే ఉంది. కానీ ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ సైనిక ఉద్రిక్తతలు ఎక్కువ కాలం పాటు కొనసాగే అవకాశాలు లేవు. ఎందుకంటే ప్రపంచం అంతపెద్ద అంతరాయాన్ని ఎక్కువ కాలం పాటు భరించలేదు. చమురు వాణిజ్యం కుదేలు అవుతున్నందున అరబ్ దేశాలు దౌత్యపరమైన మార్గాల్లో ఈ యుద్ధాన్ని ఆపే దిశగా అడుగులు వేయొచ్చు. అయితే ఈ యుద్ధం ఆగ్త వరకు చమురు సంక్షోభాన్ని ప్రపంచ దేశాలు ఎంత సమర్థంగా ఎదుర్కొంటాయి అనేది కీలకమైన అంశం. పశ్చిమాసియా నుంచి ముడి చమురు సప్లైలో ఏర్పడిన అంతరాయాలు ఇప్పటికే మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. దీని ఫలితంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. హర్మూజ్ జలసంధి మీదుగా ప్రతిరోజు 20 మిలియన్ టన్నుల చమురు సప్లై జరిగేది. ఇప్పుడది ఆగిపోయింది" అని హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) మాజీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంకే సురానా విశ్లేషించారు.

# అదే జరిగితే ముంబై, ఢిల్లీపై దాడులు చేస్తాం



**పాక్ :** మాజీ హైకమిషనర్ అబ్దుల్ బాసిత్ తాజాగా షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. పాశ్చాత్య దేశాలు తమను టార్గెట్ చేస్తే తాము భారత్‌పై దాడులకు దిగకతప్పదని అన్నారు. ముంబై, న్యూఢిల్లీ లాంటి నగరాలపై మరో ఆలోచన లేకుండా దాడి చేస్తామని చెప్పారు. ఆ తరువాత ఏం జరుగుతుందనేది అప్పుడు తేల్చుకుంటామని వ్యాఖ్యానించారు. పాక్‌కు మరో దారిలేకపోతే జరిగేది ఇదేనని అబ్దుల్ బాసిత్ వ్యాఖ్యానించారు. అయితే, ఇలాంటివి జరిగే అవకాశాలు చాలా తక్కువని, దాదాపు అసాధ్యమని కూడా వివరణ ఇచ్చారు. ‘మాకు హాని తలపెట్టేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే భారత్‌పై దాడి మినహా మరో ప్రత్యామ్నాయం ఉండదు’ అని వ్యాఖ్యానించారు. ఇలాంటివి జరగాలని భారత్‌తో పాటు తామూ కోరుకోవట్లేదని చెప్పారు. బాసిత్ నేరుగా న్యూఢిల్లీ, ముంబై నగరాలను పేర్కొనడంతో ఈ ఉదంతం ప్రస్తుతం కలకలం రేపుతోంది. పాశ్చాత్య దేశాల దాడిని నేరుగా ఎదుర్కొనే వ్యూహం పాక్ వద్ద లేదనే అంశాన్ని బాసిత్ వ్యాఖ్యలు సూచిస్తున్నాయని రక్షణ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పాశ్చాత్య దేశాలపై పాక్ ప్రతీకార దాడులు చేయలేనప్పుడు చివరిగా భారత్‌ను టార్గెట్ చేయాలన్న వ్యూహం కనిపిస్తోందని అంటున్నారు. పాక్ అణ్వాయుధాలతో తమకు ముప్పు పొంచి ఉందని అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బార్డ్ ఇటీవల పేర్కొన్నారు. 2014-17 మధ్య కాలంలో అబ్దుల్ బాసిత్ భారత్‌లో పాక్ హైకమిషనర్‌గా పని చేశారు. దౌత్యవేత్తగా కీలక బ్యాధతలను నిర్వహించిన వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రస్తుతం కలకలం దారితీసింది. పాక్ ఇటీవల అఫ్గానిస్థాన్‌పై పలు వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో ఎందరో అమాయకులు, సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారని తాలిబాన్లు ఆరోపిస్తున్నారు.

# ప్రమాదంలో కోహ్లీ భారీ రికార్డ్ తొక్కి పడేసేందుకు సిద్ధమైన ఐదుగురు




2016లో విరాట్ కోహ్లీ ఒకే సీజన్‌లో 973 పరుగులు సాధించి అరుదైన చరిత్ర సృష్టించాడు. ఆ సీజన్‌లో అతని సగటు 81.08 కాగా నాలుగు శతకాలు, ఏడు అర్ధశతకాలు సాధించాడు. ఇప్పటి వరకు ఎవరూ ఈ రికార్డును అధిగమించలేకపోయారు.అద్భుతమైన ఫామ్‌లో సంజు శాంసన్..భారత ఓపెనర్ సంజు శాంసన్ ప్రస్తుతం అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల జరిగిన అంతర్జాతీయ పోటీలో అతని ప్రదర్శన విశేషంగా నిలిచింది. తక్కువ మ్యాచ్‌లలోనే భారీ పరుగులు సాధించి జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ ఫామ్ కొనసాగితే అతను రికార్డును బద్దలు కొట్టే అవకాశం ఉంది.విరాట్ కోహ్లీ మళ్లీ చరిత్ర సృష్టిస్తాడా.విరాట్ కోహ్లీ గత సీజన్‌లో కూడా అద్భుతంగా రాణించాడు. నిరంతర స్థిరత్వం అతని బలం. అతను మళ్లీ తన రికార్డును తానే చెరిపేసే సామర్థ్యం కలిగి ఉన్నాడు. అనుభవం, పరుగుల ఆకలి కలిస్తే మరో చరిత్ర సాధ్యమే.ఐడెన్ మార్క్రమ్ స్థిరమైన ప్రదర్శన..దక్షిణాఫ్రికా బ్యాటర్ ఐడెన్ మార్క్రమ్ కూడా మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల జరిగిన పోటీల్లో అతని ప్రదర్శన స్థిరంగా ఉంది. ఓపెనర్‌గా ఎక్కువ బంతులు ఆడే అవకాశం ఉండటం అతనికి భారీ స్కోర్లు సాధించడంలో సహాయపడుతుంది.ఫిన్ అలెన్ దూకుడు ఆట..న్యూజిలాండ్ ఓపెనర్ ఫిన్ అలెన్ దూకుడు బ్యాటింగ్‌కు ప్రసిద్ధి. ప్రారంభ ఓవర్లలోనే భారీ షాట్లతో మ్యాచ్‌ను మార్చగలడు. అతని వేగం కొనసాగితే ఈ సీజన్‌లో భారీ పరుగులు నమోదు చేసే అవకాశం ఉంది.వైభవ్ సూర్యవంశీ సెన్సేషన్..యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ ఇప్పటికే తన ప్రతిభను నిరూపించాడు. అరంగేట్రంలోనే శతకం సాధించడం అతని ధైర్యాన్ని చూపించింది. దూకుడు ఆటతో అతను ఆశ్చర్యకర ఫలితాలు ఇవ్వగలడు.ఈ సీజన్‌లో ఒకే సీజన్ అత్యధిక పరుగుల రికార్డు భంగపడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ ఐదుగురు ఆటగాళ్లు తమ ఫామ్ కొనసాగిస్తే కొత్త చరిత్రకు సాక్ష్యం కావచ్చు.

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి బ్యాడ్‌న్యూస్ బిగ్ షాక్ ఇవ్వబోతున్న కేంద్రం




ప్రైవేట్ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం బిగ్ షాక్ ఇవ్వనుందని తెలుస్తోంది. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్‌వో) ఖాతాదారులకు బ్యాడ్ న్యూస్ అందించనుంది. పీఎఫ్ బ్యాలెన్స్ మొత్తంపై కేంద్ర ప్రభుత్వం వార్షిక వడ్డీ రేటును అందిస్తూ ఉంటుంది. కానీ ఈ సారి వడ్డీ రేటులో కేంద్రం కొత్త పెట్టనుందని తెలుస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం వడ్డీని ప్రకటించింది. కానీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇంకా ఎంత వడ్డీ ఇస్తామనేది ప్రకటించలేదు. త్వరలోనే ఈ వడ్డీ రేట్లను ప్రకటించనుండగా.. ఈ సారి తగ్గించనుందని సమాచారం. త్వరలో జరగనున్న ట్రస్టీల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే పీఎఫ్ అకౌంట్లు ఉన్నవారికి షాక్ అని చెప్పవచ్చు.ఎంత తగ్గించే అవకాశం ఉందంటే..?2025-26 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటు 8 నుంచి 8.20 శాతంగా ఉండనుందని తెలుస్తోంది. ప్రస్తుతం వడ్డీ రేటు 8.25 శాతంగా ఉండగా.. ఇందులో కొత్త విధించనున్నారని సమాచారం. ఈపీఎఫ్‌వోకు సంబంధించిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు వడ్డీ రేటును నిర్ణయిస్తూ ఉంటాయి. మార్చిలో ఈ ట్రస్టీల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో వడ్డీ రేట్లను నిర్ణయించి కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదానికి పంపుతారు. ఆర్థికశాఖ అనుమతి ఇచ్చిన అనంతరం ఈపీఎఫ్‌వో అధికారికంగా వడ్డీ రేట్ల గురించి ప్రకటన విడుదల చేస్తుంది.పీఎఫ్ వడ్డీ లెక్కింపు ఎలా..?నెలవారీ ప్రాతిపదికన ఈపీఎఫ్ వడ్డీను లెక్కిస్తారు. ప్రతీ ఆర్థిక సంవత్సరం చివరిలో వీటిని జమ చేస్తారు. ఉదాహరణకు వార్షిక వడ్డీ రేటు 8.25 శాతంగా జమ చేస్తారు. యజమాని వాటా 12 శాతం ఉంటే.. నెలవారీ రేటు సుమారు 0.688 శాతంగా ఉంటుంది. ఉద్యోగి బేసిక్ శాలరీ, డీఏలో 12 శాతం ఈపీఎఫ్‌కు జమ చేస్తారు. యజమాని వాటా 12 శాతం విభజించబడింది. ఇందులో 8.33 శాతం ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ (ఖుూ)లో జమ చేస్తారు. ఇది నెలకు గరిష్టంగా రూ. 1,250 వరకు ఉంటుంది. ఇక మిగిలిన 3.67 శాతం ఈపీఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. ఇప్పుడు వడ్డీ తగ్గించడం వల్ల పీఎఫ్ సేవింగ్స్‌పై వచ్చే వడ్డీ గత ఏడాది కంటే తక్కువగా వస్తుంది.త్వరలో కొత్త యాప్అటు ఏప్రిల్‌లో ఈపీఎఫ్‌వో కొత్త యాప్ రానుంది. ఈ యాప్‌లో యూపీఐ ద్వారా మనీ విత్ డ్రా చేసుకునే సౌకర్యంతో పాటు పాస్ బుక్ డీటైల్స్ చేసుకోవచ్చు. ఇక క్లెయిమ్స్ చాలా వేగంగా పరిష్కారం అవుతాయి. అలాగే ఉద్యోగులు ఫిర్యాదు చేయడానికి ఆప్షన్ ఉంటుంది. వేగంగా ఫిర్యాదులు పరిష్కరించేలా చర్యలు చేపడతారు. ఈ యాప్‌లో పీఎఫ్ సేవలు అన్నీ ఒకేచోట అందుబాటులో ఉండనున్నియ.

# గ్యాస్ సిలిండర్ల ధరలు మరింత పెరుగుతాయా?



ఖతార్ పారిశ్రామిక నగరం, ప్రపంచంలోనే అతిపెద్ద ూచీ+ కేంద్రమైన రాస్ లఫాన్‌పై ఇరాన్ చేసిన దాడి ప్రపంచానికి వినాశకరంగా పరిణమించవచ్చు. ఖతార్ గ్యాస్ కేంద్రాలపై ఇరాన్ వేగంగా జరిపిన దాడుల వల్ల మధ్యప్రాచ్యం సహజ వాయువు (ూచీ+) ఎగుమతి సామర్థ్యానికి గణనీయమైన నష్టం వాటిల్లుతుందని, దీనివల్ల బిలియన్ల డాలర్ల నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఖతార్ ఇంధన శాఖ మంత్రి సాద్ అల్-కాబీ అన్నారు.

ఇరాన్ ఎప్పుడు దాడి చేసింది?

ఇరాన్ మార్చి 18వ తేదీ రాత్రి తన మొదటి దాడిని ప్రారంభించింది. సహజ వాయువును క్లీన్ డీజిల్, కిరోసిన్ వంటి ద్రవ ఇంధనాలుగా మార్చే పెర్ల్ +ూ ప్లాంట్‌పై ఐదు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించడం వల్ల దానికి గణనీయమైన నష్టం వాటిల్లింది. ఇరాన్ తాజా క్షిపణి దాడి దాని పైప్‌లైన్ నెట్‌వర్క్, నిల్వ ట్యాంకులను లక్ష్యంగా చేసుకుని ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేసింది.ఇరాన్ మార్చి 19న ఖతార్‌లోని అనేక ూచీ+ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని రెండవ దాడి చేసింది. రాస్ లఫాన్‌లోని రెండు ఉత్పత్తి యూనిట్లు, మొత్తం 14 ూచీ+ ట్రాన్స్-గ్యాస్ యూనిట్లు లక్ష్యంగా చేసుకున్నాయి. ఖతార్ ఎనర్జీ సీఈఓ కాబీ మాట్లాడుతూ.. “ఒక ‘సోదర’ ముస్లిం దేశం చేత, ముఖ్యంగా పవిత్ర రంజాన్ మాసంలో ఖతార్, మొత్తం ప్రాంతం ఇటువంటి దాడికి గురవుతుందని నేను కలలో కూడా ఖతార్ ూచీభారతదేశం తన ూచీ+ అవసరాలలో గణనీయమైన భాగాన్ని సుమారు 40-50 శాతాన్ని ఖతార్ నుండి దిగుమతి చేసుకుంటుంది. సరఫరా తగ్గితే, దేశంలో సీఎన్‌జీ, పీఎన్‌జీ ధరలు నిస్సందేహంగా పెరుగుతాయి.+ ఎగుమతి సామర్థ్యంలో 17% పూర్తిగా దెబ్బతిన్నదని, దీనివల్ల ఏటా సుమారు ౨20 బిలియన్ల ఆదాయ నష్టం వాటిల్లే అవకాశం ఉందని కాబీ తెలిపారు. మరమ్మతులు అవసరమని, దీనివల్ల రాబోయే మూడు నుండి ఐదు సంవత్సరాల పాటు 12.8 అంతరాయం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు.భారతదేశం తన ూచీ+ అవసరాలలో గణనీయమైన భాగాన్ని సుమారు 40-50 శాతాన్ని ఖతార్ నుండి దిగుమతి చేసుకుంటుంది. సరఫరా తగ్గితే, దేశంలో సీఎన్‌జీ, పీఎన్‌జీ ధరలు నిస్సందేహంగా పెరుగుతాయి.

# ఫ్యాన్స్‌కు బిగ్ షాక్ సీజన్‌కు ముందే ఇబ్బందుల్లో 9 జట్లు

ఈసారి ఐపీఎల్ సీజన్ మొదలయ్యేలోపే కనీసం ఐదుగురు ఆటగాళ్లు పూర్తిగా బయటపడ్డారు. సాధారణంగా రెండు మూడు గాయాలే కనిపిస్తాయి. కానీ, ఈసారి సంఖ్య పెరగడం ప్రత్యేకంగా నిలిచింది. మరికొంత మంది ఆటగాళ్లు ఆలస్యంగా జట్టులో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది. పది జట్లలో ఒకటే జట్టు పూర్తిగా సిద్ధంగా ఉండగా మిగతా జట్లు గాయాల సమస్యతో తంటాలు పడుతున్నాయి.కోల్‌కతా, చెన్నై జట్లకు భారీ దెబ్బ.కోల్‌కతా జట్టుకు భారీ షాక్ తగిలింది. ఇద్దరు ఫాస్ట్ బౌలర్లు పూర్తిగా బయటపడ్డారు. మరో బౌలర్ ఇంకా ఫిట్ కాలేదు. దీంతో వారి బౌలింగ్ విభాగం బలహీన పడింది.చెన్నై జట్టుకూ ఇబ్బందులు తప్పలేదు. ఒక ప్రముఖ ఫాస్ట్ బౌలర్ గాయంతో తప్పుకున్నాడు. మరో ఆల్ రౌండర్ మొదటి మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడం అనుమానంగా ఉంది. హైదరాబాద్, బెంగళూరు పరిస్థితి కూడా కష్టమే. హైదరాబాద్ జట్టులో కీలక బౌలర్ గాయంతో పోటీకి ముందే దూరమయ్యాడు. జట్టు నాయకుడి ఫిట్ నెస్‌పై ఇంకా స్పష్టత లేదు. మరో బౌలర్ కూడా ఇంకా పూర్తిగా సిద్ధం కాలేదు. బెంగళూరు జట్టులో కీలక బౌలర్ మొదటి కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యే అవకాశముంది. మరో విదేశీ బౌలర్ కూడా ఫిట్ నెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేదు.లక్నో రాజస్థాన్‌కు ఎదురుదెబ్బ. లక్నో జట్టు ఒక ప్రధాన స్పిన్ బౌలర్ కోసం ఎదురు చూస్తోంది. అతను ఫిట్ అయితేనే జట్టులో చేరే అవకాశం ఉంది.రాజస్థాన్ జట్టు ఒక ఆల్ రౌండర్‌ను కోల్పోయింది. గాయం కారణంగా అతను పూర్తిగా పోటీకి దూరమయ్యాడు.మరో జట్టులోని యువ ఆటగాడు కూడా శస్త్రచికిత్స కారణంగా బయటపడ్డాడు.ఢిల్లీ, పంజాబ్ జట్లకు భిన్నమైన సమస్యలు.ఢిల్లీ జట్టులో కీలక బౌలర్ ఆలస్యంగా జట్టులో చేరనున్నడు. ఇది గాయం వల్ల కాదు పనిభారం నిర్వహణ కారణంగా తీసుకున్న నిర్ణయం.పంజాబ్ జట్టులో మరో ప్రముఖ బౌలర్ కుటుంబ కారణాల వల్ల ప్రారంభ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడు.




# బంగారం ధరలు మళ్లీ డౌన్



భారతీయ సంస్కృతిలో బంగారం, వెండిలకు ఉన్న ప్రాముఖ్యత అపారం. నిరంతరం పెరుగుతూ సామాన్యులకు దూరమైన ఆభరణాల ధరలు, ఇటీవల భారీగా తగ్గాయి. బంగారం ధర రూ.1,100, వెండి ధర రూ.10,000 తగ్గడం కొనుగోలుదారులకు గొప్ప శుభవార్త. ప్రస్తుతం ఆభరణాలు కొనేందుకు లేదా పెట్టుబడి పెట్టేందుకు ఇది మంచి అవకాశంగా నిపుణులు భావిస్తున్నారు. భారతీయ సంస్కృతిలో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. వివాహాల సమయంలో అయితే బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అందువల్ల ప్రతి సంతోషకరమైన క్షణంలో ప్రతి ఒక్కరూ బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు. భారతీయ సంస్కృతిలో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. వివాహాల సమయంలో అయితే బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అందువల్ల ప్రతి సంతోషకరమైన క్షణంలో ప్రతి ఒక్కరూ బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు.కానీ గత కొన్ని రోజులుగా నిరంతరం పెరుగుతున్న బంగారం ధర అందరికీ అందుబాటులో లేకుండా పోయింది. అయితే తాజాగా బంగారం ధర తగ్గింది. బంగారం కొనాలనుకుంటున్న వారికి ఇది మంచి సమయంగా చెప్పొచ్చు.కానీ గత కొన్ని రోజులుగా నిరంతరం పెరుగుతున్న బంగారం ధర అందరికీ అందుబాటులో లేకుండా పోయింది. అయితే తాజాగా బంగారం ధర తగ్గింది. బంగారం కొనాలనుకుంటున్న వారికి ఇది కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు.కానీ గత కొన్ని రోజులుగా మంచి సమయంగా చెప్పొచ్చు.గత సంవత్సరం నుండి బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గతంలో వేల రూపాయలు ఖరీదు చేసే బంగారం ఇప్పుడు లక్షల రూపాయలకు అమ్ముడవుతోంది. అయితే ఇప్పుడు బంగారం ధరలు ఎంత తగ్గాయో తెలుసుకుందాం.. నుండి బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గతంలో వేల రూపాయలు ఖరీదు చేసే బంగారం ఇప్పుడు లక్షల రూపాయలకు అమ్ముడవుతోంది. అయితే ఇప్పుడు బంగారం ధరలు ఎంత తగ్గాయో తెలుసుకుందాం.ఇా.. వెండి ధర రూ.10,000 వరకు తగ్గింది. మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. బంగారం ధర రూ. 1,100 తగ్గగా.. వెండి ధర రూ.10,000 వరకు తగ్గింది.ఈ తగ్గుదలతో బంగారం, వెండి ధరలు సామాన్యులకు కాస్త అందుబాటులోకి వచ్చినట్లు భావించాలి. బంగారం ధరలు జీఎస్టీతో సహా రూ.1 లక్ష 59 వేల 135కి చేరుకున్నాయి. వెండి ధరలు జీఎస్టీతో సహా రూ.2 లక్షల 52 వేల 350కి చేరుకున్నాయి.ఈ తగ్గుదలతో బంగారం, వెండి ధరలు సామాన్యులకు కాస్త అందుబాటులోకి వచ్చినట్లు భావించాలి. బంగారం ధరలు జీఎస్టీతో సహా రూ.1 లక్ష 59 వేల 135కి చేరుకున్నాయి. వెండి ధరలు జీఎస్టీతో సహా రూ.2 లక్షల 52 వేల 350కి చేరుకున్నాయి.

# లక్నో ఈసారైనా.. మరో6రోజుల్లో



లక్నో సూపర్ జెయింట్స్(ఎల్‌ఎస్‌జీ) త్వరలో మొదలుకానున్న ఐపీఎల్ సీజన్‌కు సర్వశక్తులతో సిద్ధమవుతున్నది. సరిగ్గా నాలుగేండ్ల క్రితం లీగ్‌లో అరంగేట్రం చేసిన లక్నోకు టైటిల్ కలగానే మిగిలిపోయింది.


అంచనాలకు మించి తొలి రెండు సీజన్లు ప్లేఆఫ్స్‌లోకి దూసుకొచ్చిన లక్నో గత రెండు సార్లు మాత్రం లీగ్ దశలోనే తమ పోరాటాన్ని ముగించింది. కేఎల్ రాహుల్ స్థానంలో నాయకత్వ పగ్గాలు అందుకున్న వికెట్‌కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ జట్టును అనుకున్న మేర ముందుకు నడిపించడంలో విఫలమయ్యాడు.ఈసారి గత అనుభవాలను తిరుగరాస్తూ సమష్టి ప్రదర్శనతో సత్తాచాటాలని పంత్ సేన పట్టుదలతో ఉంది. మిగతా జట్లతో పోలిస్తే ప్లేయర్ల గాయాల బాధ లేకపోవడం ఒకింత ఊరటనిచ్చే అంశం కాగా, షమీ, నోకియా, మోహిసిన్ ఖాన్, అవేశ్‌ఖాన్, మయాంక్ యాదవ్ లాంటి పేసర్లతో ప్రత్యర్థి గుండెల్లో దడపుట్టిస్తున్నది. మరో ఆరు రోజుల్లో మొదలుకానున్న లీగ్‌లో లక్నో బలాలు, బలహీనతలపై సమగ్ర విశ్లేషణ.బలంలక్నో జట్టులో హార్డ్‌హిట్టర్లకు కొదువలేదు. పొట్టి ఫార్మాట్‌లో తమ దూకుడైన బ్యాటింగ్‌తో మ్యాచ్ ఫలితాన్ని ఒంటిచేత్తో మార్చే శక్తి ఉన్న ప్లేయర్లు లక్నో సొంతం. ఇప్పటికే అంతర్జాతీయ క్రికెట్‌పై తమదైన ఆటతీరుతో ముద్రవేసిన మార్క్మ,?ర జోష్ ఇంగ్లిస్, నికోలస్ పూరన్, మిచెల్ మార్ష్..లక్నోకు కొండంత బలం. వీరిలో ఏ ఒక్కరు నిలదొక్కుకున్న మ్యాచ్ ఫలితం మారినట్లే. ఇటీవలి టీ20 ప్రపంచకప్‌లో మొదలుపెట్టే అవకాశముంది. మరోవైపు గత రెండు సీజన్లలో 499, కల్గిస్తున్నది.గత సీజన్‌లో ఘోరంగా విఫలమైన పంత్ ఈసారైనా మెరుపులు మెరిపిస్తాడని ఫ్రాంచైజీ భారీ ఆశలు పెట్టుకుంది. ఈసారి ఇంగ్లిస్, నోకియా, హసరంగ లాంటి ప్లేయర్లను వేలంలో తీసుకున్న లక్నో..వెటరన్ పేసర్ మహమ్మద్ షమీ, అర్జున్ టెండూల్కర్ ట్రేడ్ ద్వారా జట్టుకు ఎంపిక చేసుకుంది. అయితే 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత జట్టులో చోటు కోల్పోయిన షమీ దేశవాళీ సీజన్‌లో దుమ్మురేపాడు.తన సూపర్ స్వింగ్‌తో అటు సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీతో పాటు రంజీలో వికెట్ల వేట కొనసాగించాడు. ఎంత నిలకడగా రాణిస్తున్నా..జాతీయ సెలెక్టర్లు షమీ వైపు కనీసం కన్నెత్తి చూడకపోవడం ఒకింత నిరుత్సాహానికి గురిచేస్తున్నది. 2027 వన్డే ప్రపంచకప్ కోసం ఇప్పటి నుంచే ప్లేయర్ల ఎంపికపై దృష్టి పెట్టిన బీసీసీఐ..షమీని ఏ మేరకు పరిగణనలోకి తీసుకుంటుంది అన్నది ఆసక్తికరంగా మారింది. షమీకి తోడు నోకియా, అవేశ్, మోహిసిన్ జత కలిస్తే లక్నో ఎంతటి లక్ష్యాన్ని కాపాడుకోగల్గుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



## ఏంటండీ మీరు మరీ అందంగా ఉన్నారు

బుల్లితెరపై సీరియల్ తారలకు ఏ రేంజ్ క్రేజ్ ఉంటుందో చెప్పక్కర్లేదు. ప్రతి రోజూ టీవీల్లో వచ్చే సీరియల్ నటీనటులకు స్టార్ హీరోహీరోయిన్ల మాదిరిగా విపరీతమైన ఫాలోయింగ్ ఉంటుంది. ఈమధ్య కాలంలో సోషల్ మీడియాలో సీరియల్ తారలు చేసే హడావిడి గురించి తెలిసిందే. సీరియల్లో చీరకట్టులో పద్దతిగా కనిపిస్తూ.. తమ నటనతో ఆకట్టుకుంటారు. కానీ ఇప్పుడు నెట్టింట మాత్రం గ్లామర్ ఫోటోషూట్లతో రచ్చ చేస్తున్నారు. మోడ్రన్ డ్రెస్సులలో గ్లామర్ ఫోటోషూట్లతో ఫాలోయింగ్ పెంచుకుంటున్నారు. పైన ఫోటోను చూశారు కదా.. అందులో కనిపిస్తున్న బ్యూటీని గుర్తుపట్టారా.. ?సీరియల్లో చీరకట్టులో పద్దతిగా కనిపిస్తూ.. తమ నటనతో ఆకట్టుకుంటారు. కానీ ఇప్పుడు నెట్టింట మాత్రం గ్లామర్ ఫోటోషూట్లతో రచ్చ చేస్తున్నారు. మోడ్రన్ డ్రెస్సులలో గ్లామర్ ఫోటోషూట్లతో ఫాలోయింగ్ పెంచుకుంటున్నారు. పైన ఫోటోను చూశారు కదా.. అందులో కనిపిస్తున్న బ్యూటీని గుర్తుపట్టారా.. ?రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ ముద్దుగుమ్మ మంచి ఫ్యాన్ బేస్ ఉంది. చూడచక్కని రూపం.. అమాయకమైన నటనతో కట్టిపడేస్తుంది. సీరియల్ మీనా అలియాస్ అమూల్య గౌడ. ఈ సీరియల్ ద్వారా తెలుగు అడియన్స్ మదిలో మీనా గా చెరగని స్థానం సంపాదించుకుంది.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ ముద్దుగుమ్మ మంచి ఫ్యాన్ బేస్ ఉంది. చూడచక్కని రూపం.. అమాయకమైన నటనతో కట్టిపడేస్తుంది. ఆ బ్యూటీ మరెవరో కాదు. గుండెనిండా గుడిగంటలు సీరియల్ మీనా అలియాస్ అమూల్య గౌడ. ఈ సీరియల్ ద్వారా తెలుగు అడియన్స్ మదిలో మీనా గా చెరగని స్థానం సంపాదించుకుంది.ఈ భామను అందరూ ముద్దుగా పూలగంప అని పిలుచుకుంటారు. సీరియల్లో నిత్యం చీరకట్టులో సింపుల్ బయట మాత్రం చాలా ట్రెండిగా కనిపిస్తుంది. సీరియల్లో చక్కగా చీర, తల్లో మల్లెపూలు పెట్టుకుని కనిపించే అమూల్య..

## ఆ రెండు సీన్లు యాడ్ చేసి ఉంటే సినిమా బ్లాక్ బస్టర్ అయ్యేది



స్టార్ డైరెక్టర్స్ లో సుకుమార్ ఒకరు. తన క్రియేటివిటీతో సినిమాలు తెరకెక్కించి మంచి విజయాలను అనుకున్నాడు సుకుమార్. జగడం సినిమాతో కెరీర్ మొదలు పెట్టి ఆర్యసినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నారు. ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. వరుసగా సినిమాలు చేస్తూ సక్సెస్ లు అందుకుంటున్నారు. పుష్ప , పుష్ప 2 సినిమాలతో సంచలన విజయాలను అందుకున్నారు సుకుమార్.ఇక ఇప్పుడు సుకుమార్ ఎవరోతో సినిమా చేయనున్నారా అని ఆసక్తి అందరిలో నెలకొంది. ఇదిలా ఉంటే సుకుమార్ ఓ సినిమా గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తాను తెరకెక్కించిన ఓ సినిమాను కథ మార్చి తీసి ఉంటే బ్లాక్ బస్టర్ అయ్యేది అని అన్నారు సుకుమార్. ఆ సినిమా ఎదో తెలుసా.?ఇక ఇప్పుడు సుకుమార్ ఎవరోతో సినిమా చేయనున్నారా అని ఆసక్తి అందరిలో నెలకొంది. ఇదిలా ఉంటే సుకుమార్ ఓ సినిమా గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తాను తెరకెక్కించిన ఓ సినిమాను కథ మార్చి తీసి ఉంటే బ్లాక్ బస్టర్ అయ్యేది అని అన్నారు సుకుమార్. ఆ సినిమా ఎదో తెలుసా.?సుకుమార్ చేసిన సినిమాల్లో మహేష్ బాబుతో చేసిన వన్ నేనొక్కడినే సినిమా ఒకటి. ఈ సినిమా కమర్షియల్ గా విజయం సాధించకపోయినా చాలా మందికి ఫేవరెట్ సినిమా ఇది. ఇప్పటికీ ఓటీటీలో, టీవీల్లో ఈ సినిమాను తెగ చూస్తుంటారు ప్రేక్షకులు. అలాగే ఈ సినిమాలో మహేష్ బాబు యాక్టింగ్, దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం సినిమాకే హైలైట్ గా నిలిచాయి. ఈ సినిమా గురించి గతంలో సుకుమార్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..సుకుమార్ చేసిన సినిమాల్లో మహేష్ బాబుతో చేసిన వన్ నేనొక్కడినే సినిమా ఒకటి. ఈ సినిమా కమర్షియల్ గా విజయం సాధించకపోయినా చాలా మందికి ఫేవరెట్ సినిమా ఇది. ఇప్పటికీ ఓటీటీలో, టీవీల్లో ఈ సినిమాను తెగ చూస్తుంటారు ప్రేక్షకులు. అలాగే ఈ సినిమాలో మహేష్ బాబు యాక్టింగ్, దేవీ శ్రీ ప్రసాద్ సంగీతం సినిమాకే హైలైట్ గా నిలిచాయి. ఈ సినిమా గురించి గతంలో సుకుమార్ ఓ హీరో నిజానికి డ్రామా ఆడుతున్నాడని, అతనికి మానసిక సమస్యలు లేవని స్పష్టమవుతుంది.కానీ ఆ వెర్షన్ కాదని మేము కథను మార్చి తీశాం.. ఆ వెర్షన్ ఎంపిక చేసుకోకపోవడానికి కారణం, హీరోకు సమస్య లేకపోతే సుకుమార్ అభిప్రాయపడ్డారు. కనీసం రెండు అదనపు సన్నివేశాలను చిత్రీకరించి, ఎడిటింగ్ టేబుల్‌పై రెండు వెర్షన్‌లను పోల్చి చూసే అవకాశం తనకు లభించి ఉంటే బాగుండేదని అలా చేసి ఉంటే సినిమా సూపర్ హిట్ అయ్యుండేది అని సుకుమార్ అన్నారు.కానీ ఆ వెర్షన్ కాదని మేము కథను మార్చి తీశాం.. ఆ వెర్షన్ ఎంపిక చేసుకోకపోవడానికి కారణం, హీరోకు సమస్య లేకపోతే ఎమోషన్స్ తగ్గుతాయని అనుకున్నాం. అయితే, ఈ మైండ్ గేమ్ వెర్షన్ ఎంపిక చేసుకొని ఉంటే హీరోయిజం చాలా బలంగా పెరిగి ఉండేదని సుకుమార్ అభిప్రాయపడ్డారు. కనీసం రెండు అదనపు సన్నివేశాలను చిత్రీకరించి, ఎడిటింగ్ టేబుల్‌పై రెండు వెర్షన్‌లను పోల్చి చూసే అవకాశం తనకు లభించి ఉంటే బాగుండేదని అలా చేసి ఉంటే సినిమా సూపర్ హిట్ అయ్యుండేది అని సుకుమార్ అన్నారు.



## రెట్రో లుక్‌లో తమన్నా మెరుపులు!

ప్రముఖ బ్రాండ్ 'తోరాణి' రూపొందించిన పోల్కా డాట్స్ చీరలో తమన్నా 70వ దశకపు బాలీవుడ్ శైలిని గుర్తు చేస్తూనే, దానికి ఒక మోడ్రన్ టచ్ ఇచ్చింది. వింటేజ్ లుక్‌లో ఆమె మెరిసిపోయిన తీరు ఫ్యాషన్ ప్రియులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఎలాంటి దుస్తులనైనా తనదైన శైలిలో క్యారీ చేయగల సామర్థ్యం తమన్నా సొంతం. సంప్రదాయ చీరకట్టులో రెట్రో గ్లామర్ పండించినా, ఆధునిక స్పోర్టీ లుక్‌లో మెరిసినా ఆమె స్టైల్ ఎప్పుడూ ట్రెండ్ సెట్టర్‌గానే ఉంటుంది.వింటేజ్ మ్యాజిక్..తమన్నా ధరించిన తోరాణి చీరలో మస్టర్డ్ ఎల్లో, ముదురు గులాబీ రంగుల కలయిక కనిపిస్తుంది. దీనిపై ఉన్న పెద్ద నల్లటి చుక్కలు పాతకాలపు బాలీవుడ్ ప్రింట్లను గుర్తుకు తెస్తున్నాయి. ఈ కలెక్షన్‌లోని చీరలు లగ్జరీ జార్జెట్ ఫ్యాబ్రిక్‌తో తయారవుతాయి. వీటిపై డిజిటల్ ఫ్లోరల్ ప్రింట్లు కూడా ఉంటాయి. దాదాపు రూ. 19,500 ధర కలిగిన ఈ చీరలు వేసవి కాలానికి ఎంతో సౌకర్యవంతంగా, తేలికగా ఉంటాయి. చీర ఒక ఎత్తయితే, ఆమె ధరించిన స్లీవ్‌లెస్, బ్యాక్‌లెస్ బ్లౌజ్ మరో ఎత్తు. వెనుక వైపు సున్నితమైన 'బో' ఆకారంలో ఉండే బ్లౌజ్, వింటేజ్ లుక్‌కు కాస్త బోల్డ్‌నెస్‌ను జోడించింది.దుస్తులు చాలా ఆకర్షణీయంగా ఉండటంతో, తమన్నా అలంకరణను చాలా తక్కువగా ఉంచుకుంది. భారీ ఆభరణాలకు వెళ్లకుండా కేవలం సున్నితమైన గాజులు, స్టేట్‌మెంట్ రింగ్స్ మరియు చిన్నపాటి ఇయర్ రింగ్స్‌తో సరిపెట్టింది. ఆమె జుట్టును ఒక పక్కకు వాల్చి, పెద్ద అలల తరహాలో స్టైల్ చేయడం వల్ల ఓల్డ్ స్కూల్ చార్మ్ స్పష్టంగా కనిపిస్తోంది.కేవలం చీరలోనే కాదు, అంతకుముందు తమన్నా లాంజ్ సెట్ ఇంటర్నెట్‌ను షేక్ చేసింది. సాధారణంగా రెడ్ కార్పెట్‌పై గౌన్లు కనిపిస్తాయి, కానీ తమన్నా స్పోర్టీ లుక్‌లో వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచింది. దీనికి తోడుగా 'సెలిన్' బ్యాగ్, డైమండ్ నెక్లెస్ ధరించి 'లగ్జరీ ప్లస్ స్పోర్టీ' వైబ్‌ను పండించింది.



## హేయ్..! మత్తువదలరా 2 బ్యూటీ.. నువ్వేనా.

సింహ కోడూరి, సత్య ప్రధాన పాత్రల్లో దర్శకుడు రితిష్ రానా తెరకెక్కించిన చిత్రం 'మత్తు వదలరా-2'. ఇందులో ఫరియా అబ్దుల్లా హీరోయిన్. మత్తు వదలరా మూవీకి సీక్వెల్‌గా రూపొందిన ఈ చిత్రం.. మధ్య విడుదలై థియేటర్లలో ప్రేక్షకులకు ఫుల్ మీల్స్ పెట్టింది.
అలాగే ఓటీటీలోకి కూడా ట్రెండింగ్ లో దూసుకుపోతూ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలోని ప్రతీ క్యారెక్టర్ కావల్సినంత హ్యూమర్ అందిస్తుంది. ముఖ్యంగా సత్య కామెడీ సినిమాకే హైలైట్ అని చెప్పాలి. ఇదిలా ఉంచితే.. అప్పట్లో ఇన్‌స్టాలో 'వేర్ ఇజ్ రియా' అని మీమ్స్ ట్రెండ్ అయిన సంగతి తెలిసిందే.అలాగే ఓటీటీలోకి కూడా ట్రెండింగ్ లో దూసుకుపోతూ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. ఈ చిత్రంలోని ప్రతీ క్యారెక్టర్ కావల్సినంత హ్యూమర్ అందిస్తుంది. ముఖ్యంగా సత్య కామెడీ సినిమాకే హైలైట్ అని చెప్పాలి. ఇదిలా ఉంచితే.. అప్పట్లో ఇన్‌స్టాలో 'వేర్ ఇజ్ రియా' అని మీమ్స్ ట్రెండ్ అయిన సంగతి తెలిసిందేఇక ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా తన అందంతో కట్టిపడేసింది. ఇప్పటికీ ఈ సినిమాను ఓటీటీలో చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు అభిమానులు. కాగా ఈ సినిమాలో ప్రతీ పాత్ర ఆకట్టుకోగా ఇప్పుడు ఓ అమ్మడి గురించి నెటిజన్స్ గూగుల్ లో గాలిస్తున్నారు.ఇక ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా తన అందంతో కట్టిపడేసింది. ఇప్పటికీ ఈ సినిమాను ఓటీటీలో చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు అభిమానులు. కాగా ఈ సినిమాలో ప్రతీ పాత్ర ఆకట్టుకోగా ఇప్పుడు ఓ అమ్మడి గురించి నెటిజన్స్ గూగుల్ లో గాలిస్తున్నారు.మత్తువదలరా 2 మూవీలో నటి రోషిణికి కూతురు క్యారెక్టర్‌లో నటించిన అమ్మాయి గుర్తుందా.? శాన్వి పాత్ర స్క్రీన్‌పై కనిపించేది కొంతసేపే.. అయినా ఆమె తన నటన, అందంతో ఆకట్టుకుంది. ఉన్నది కొంతసేపు అయినా ఆమె ప్రేక్షకులను కాట్టిపడేసింది. ఆమె మరెవరో కాదు.. సింధు రెడ్డి.
మత్తువదలరా 2 మూవీలో నటి రోషిణికి కూతురు క్యారెక్టర్‌లో నటించిన అమ్మాయి గుర్తుందా.? శాన్వి పాత్ర స్క్రీన్‌పై కనిపించేది కొంతసేపే.. అయినా ఆమె తన నటన, అందంతో ఆకట్టుకుంది. ఉన్నది కొంతసేపు అయినా ఆమె ప్రేక్షకులను రీల్స్ ద్వారా ఫేమస్ అయిన ఈ బ్యూటీకి.. ఇదే మొదటి తెలుగు చిత్రం. ఇన్‌స్టాలో మాంచి ఫాలోయింగ్ సంపాదించిన ఈ చిన్నది.. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోలు షేర్ చేస్తూ ఫాలోవర్స్‌ను అలరిస్తోంది. ఈ అమ్మడి ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.ఇన్‌స్టాలో రీల్స్ ద్వారా ఫేమస్ అయిన ఈ బ్యూటీకి.. ఇదే మొదటి తెలుగు చిత్రం. ఇన్‌స్టాలో మాంచి ఫాలోయింగ్ సంపాదించిన ఈ చిన్నది.. లేటెస్ట్ ఫోటోలు షేర్ చేస్తూ ఫాలోవర్స్‌ను అలరిస్తోంది. ఈ అమ్మడి ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



## వేదం, మిరపకాయ్ సినిమాల్లో నటించిన దీక్షా సేత్ గుర్తుందా

పుట్టింది ఢిల్లీలో అయినా, పెరిగింది మాత్రం భారతదేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో. ఒకప్పుడు 'వేదం' వంటి సినిమాలతో యూత్ కలల రాజకుమారిగా వెలిగిన ఆ సుందరి ప్రయాణం ఇప్పుడు ఒక కొత్త మలుపు తీసుకుంది. ఆమె ఒకప్పుడు టాలీవుడ్ లో మోస్ట్ ప్రామిసింగ్ హీరోయిన్. 'స్టైలిష్ స్టార్' సరసన ఒక వినూత్నమైన పాత్రలో కనిపించి మెప్పించింది. సముద్ర గర్భంలో దాగి ఉన్న ప్రాచీన ఓడల శకలాలను, చరిత్రను వెలికితీసే 'మెరైన్ ఆర్కియాలజిస్ట్' అవ్వాలని కలలు కనింది. కానీ విధి మరోలా తలచింది. ఒక కాలేజ్ ఈవెంట్ లో ఆమెను చూసిన ఒక స్కౌట్, ఆమె జీవిత గమనాన్నే మార్చేశారు. అలా వెండితెరపై 'పూజ'గా మన ముందుకు వచ్చిన ఆ అందాల నటి మరెవరో కాదు.. దీక్షా సేత్.1990 ఫిబ్రవరి 14న ఢిల్లీలో జన్మించిన దీక్షా సేత్ బాల్యం అంతా ప్రయాణాలతోనే గడిచింది. ఆమె తండ్రి ఐటీసీ లిమిటెడ్ లో పనిచేయడం వల్ల ఆయనకు తరచుగా బదిలీలు అయ్యేవి. ఫలితంగా ముంబై, చెన్నై, కోల్‌కతా, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ ఇలా భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఆమె నివసించింది. కేవలం ఇండియాలోనే కాదు, కొన్నాళ్లు నేపాల్‌లోని ఖాట్మండులో కూడా ఉంది. ఈ భిన్నమైన వాతావరణాల్లో పెరగడం వల్ల ఆమెకు విభిన్న సంస్కృతులపై అవగాహన పెరిగింది.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com